# క్రాంతి

**లోపలి పేజీల్లో......**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) (పీపుల్స్‌వార్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ అధికార పత్రిక

సంపుటి : 21 సంచిక : 4 జూలై - ఆగస్టు 1998 వెల : రెండు రూపాయలు


# నిరుద్యోగం - ఒక అంతర్జాతీయ విపత్తు

'''విధ్వంసం గురించి తలలు బద్దలు కొట్టుకునే ఆర్థికవేత్తలు పారిశ్రామిక దేశాలనూ అంతకుమించి జాతీయ ఉత్పత్తిని, కార్మికశక్తిని కోల్పోతున్న దేశాలనూ దశాబ్దాలుగా మహమ్మారిలా చుట్టుముట్టుతున్న శాశ్వతమైన 'వ్యవస్థాగత' నిరుద్యోగపు అత్యధిక ప్రమాణాల గురించి మధనపడుతున్నారు.....'' ''గతించిన తరాలకు సంబంధించిన అటువంటి దృశ్యాలు రాజకీయ నాయకుల శాఖలయి పోయినాయి.....'' ''చారిత్రక పరిమాణాల dimensions సంక్షోభంలో కూరుకుపోతున్నట్లుగా యూరప్‌ఖండం భావిస్తోంది. సరిగ్గా దాదాపు ఇటువంటి అత్యవసర పరిస్థితి గురించిన స్పృహే కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లను కూడా మధించి వేస్తున్నది....''

ఇవి ఏ వామపక్ష పత్రికనుండో చూపిస్తున్న ఉటంకింపులు కావు. కానీ ఇది అమెరికా సామ్రాజ్యవాదపు ప్రధాన చిహ్నమైన 'ది టైమ్' పత్రికలోనిది. ఇది పరిస్థితి తీవ్రతను మాత్రమే చూపిస్తోంది. ప్రపంచ శ్రామికశక్తిలోని 30శాతం.... లేక 82 కోట్ల మంది ప్రజలు నిరుద్యోగులుగా వున్నారని అంతర్జాతీయ కార్మికసంస్థ (ఐ.ఎల్.ఒ) స్వయంగా పేర్కొంది. ILO ప్రకారం కనీసం నిరుద్యోగులుగా నమోదు అయినవారు 12కోట్లమంది వుండగా మరొక 70కోట్ల మంది కార్మికులు ఉద్యోగాలు లేనివారుంటున్నారు. దీనికితోడుగా అదనంగా నాలుగుకోట్ల 70లక్షలమంది ఉద్యోగాలకై ప్రయత్నిస్తున్నవారు ప్రతి ఏటా ఒక మార్కెట్‌లో ప్రవేశిస్తున్నట్లుగా ఐ.యల్.ఒ అంచనా. వీరిలో మూడుకోట్ల 80 లక్షల మంది మూడోప్రపంచదేశాల నుండే వస్తున్నారు. ఈ విస్తృత నిరుద్యోగ సముద్రం అభివృద్ధి చెందని దేశాల ప్రత్యేక లక్షణంలాగా ఇంకే మాత్రమూ వుండటం లేదు. 1930ల పెనుసంక్షోభం నాటినుండి ఎన్నడూ ఎరగనంత శక్తివంతంగా ఈ విపత్తు అభివృద్ధి చెందిన ప్రపంచంపై విరుచుకుపడింది. 'టైమ్ మేగజైన్ కి చెందిన వాగాడంబర స్వపక్ష దురభిమానులను సైతం భయపెడుతున్నదేమిటంటే ఎలాంటి 'తీవ్రచర్యలు' తీసుకున్నారన్నదానితో నిమిత్తం లేకుండా ఈ విపత్తుస్థాయి పెరుగుతూవుందన్నదే. ఈ విపత్తు ఒక తాత్కాలిక దృగంశంగా మాత్రమే వుంది తొలగిపోతుందని వాళ్లు మొదట్లో భావించారు. ఇపుడుమాత్రం వారుసైతం దానిని ''శాశ్వతమైన వ్యవస్థాగత నిరుద్యోగం''గా అంగీకరించక తప్పని పరిస్థితి ఏర్పడింది.

ఇక భారీ బహుళజాతీయ సంస్థల్లాగే ప్రభుత్వరంగ సంస్థల, బ్యాంకులూ అన్నీ వాటి ఉద్యోగులను తగ్గిస్తున్నాయి. 21వ శతాబ్దంలోకి 'సరైన దోవ'లోనే పోతూ అవి వాటి ఉద్యోగుల సంఖ్యలో మరింత భారీగా కోత విధిస్తూ పథకాలను సమర్పిస్తున్నాయి. ప్రపంచ ప్రజలు మాత్రం భీభత్సకర దృశ్యాన్నే ఎదుర్కొంటున్నారు. చివరకు ద్రవ్యపెట్టుబడికి లండన్ కేంద్రంగా గల వ్యాఖ్యాత అయిన 'ఎకనమిస్ట్' పత్రిక సైతం హార్వార్డ్ బిజినెస్ స్కూల్‌కి చెందిన మైఖెల్ జెన్సెన్‌ని ఉల్లేఖిస్తూ ఇలా పేర్కొంటుంది. ''పాశ్చాత్య కంపెనీలు తమ కార్యకలాపాలను తగ్గించుకోవటంవల్ల లేక మరింత విలువ గలిగిన Higher value added కార్యకలాపాలకు తరలినందువల్ల లక్షలకొలదీ ఉద్యోగాలు హరించుకు పోతాయని జెన్‌సెన్ ఊహిస్తున్నాడు. దీంతో పేదలు, ఉద్యోగాలు కోల్పోయినవారు 19వ శతాబ్ద ప్రథమార్థంలో 'బడ్జెట్'లు చేపట్టిన తరహా తిరుగుబాట్లు జరపగలరు''.

ఖచ్చితంగా ఇది పెట్టుబడిదారీ విధానపు వునికియొక్క చెల్లుబాటుకి సంబంధించిన అత్యంత హేయమైన అంశం. పెట్టుబడిదారీ విధానంలో మానవ మనుగడకు ఉపాధి అతి ప్రధానమైనది. గత సమాజాలలో మనుషులు భూమ్మీద ఆధారపడి బతికేవారు. అయితే పెట్టుబడిదారీ విధానం రాకతో ఏదో ఒక ఉద్యగమో, లేక స్వయంఉపాధో అన్నది మనుగడకు కనీస ఆవశ్యకాంశం అయిపోయింది. రెండో ప్రపంచ యుద్ధానంతరపు అభివృద్ధి చెందిన దేశాలు సంక్షేమ ప్రయోజనాలలో నిర్దాక్షిణ్యంగా కోత విధించటంతో లక్షలాదిమంది తమ ఉద్యోగాలనుండి తొలగింపబడినారు. భవిష్యత్తు ఎండమావిలాగే కన్పిస్తున్నది. సామాజిక వ్యవస్థ తన అశేష ప్రజానీకానికి మానవ మనుగడకి సంబంధించిన పునాదిని అందించలేక పోయినట్లయితే నిస్సందేహంగానే ఆ వ్యవస్థ మనగలిగేందుకు ఎలాంటి నైతికహక్కు వుండదుకదా!

వెనుకబడిన దేశాల్లో ఈ సమస్య ఎప్పటినుంచో వునికిలో వుంటూ, ఇపుడు పెరుగుతున్నందువల్ల నిరుద్యోగపు స్థాయి ఒక నూతన దృగంశంగా వున్న అభివృద్ధి చెందిన దేశాల గురించిన వివరాలకే

ఈ వ్యాసంలో మనం పరిమితమవుదాం. దీనికితోడుగా ఈ రెండు రకాల దేశాలమధ్య పరిమాణాత్మకంగా, గుణాత్మకంగా కూడా వ్యత్యాసముంది. పురోగామిదేశాల్లో నిరుద్యోగపు అత్యధికస్థాయి పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభంతో ముడిపడివుండగా, అభివృద్ధి చెందని దేశాల్లోని నిరుద్యోగపు విస్తృత సముద్రం మొట్టమొదటి నుంచి ఈ దేశాల్లో పెట్టుబడిదారీ అభివృద్ధి లేకపోవడం యొక్క ఉత్పత్తే. ఈ వెనుకబడిన దేశాల్లో అర్థభూస్వామ్య వ్యవస్థ లక్షలాది మంది రైతాంగాన్ని భూములనుండి తొలగించివేసి వారిని జీర్ణింపజేసుకునే గణనీయమైన పారిశ్రామిక పెరుగుదల లేని స్థితిలో ప్రతిఫలించింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగపు, చాలని ఉద్యోగాల (Underemployment)సముద్రాన్ని సృష్టించింది. కనీస ఉపాధి అవకాశాలను కూడా ధ్వంసం చేస్తూండటం నిజమే కావచ్చు. కానీ ఇక్కడ మనం పురోగామిదేశాల మీద, ఈ నూతన విపత్తు తీవ్రత మీదా దృష్టి సారిద్దాం.

## మొదటిభాగం

### చారిత్రక దృక్పథం

రెండో ప్రపంచ యుద్ధానంతర కాలం పెట్టుబడిదారీ ప్రపంచంలో స్పష్టంగా సంపూర్ణ ఉపాధిని చవిచూసింది. పెట్టుబడిదారీ విధానపు 'స్వర్ణదశ'గా పిలవబడిన ఈ దశ దాదాపు నాలుగుకోట్ల మంది ప్రజలను ఊచకోతకోసిన తర్వాతే (వీరిలో చాలామంది కార్మికవర్గానికి, పీడిత ప్రజారాసులకు చెందినవారే) ప్రారంభించ బడింది. అయితే 1960ల చివరినాటికి ఈ అత్యున్నత పెరుగుదల దిగజారటం ప్రారంభించి నిరుద్యోగం ప్రబలింది. (1964-73 కాలంలోని నిరుద్యోగపు సంఖ్యలు తరువాయి పేజీలో పట్టికలో చూపబడినాయి.) తరువాత 1973లో చమురు ప్రకంపన వచ్చి బలహీన ఆర్థిక వ్యవస్థలను సంక్షోభంలోనికి నెట్టివేశాయి. నిరుద్యోగం ఇపుడు మరింత అధికంగా పెరిగింది.

స్టాగ్ ఫ్లేషన్ (స్తబ్దత, ద్రవ్యోల్బణం రెండూ కలిసిన స్థితి) సంక్షోభం 1979 నాటి రెండో ఆయిల్ షాక్‌తో తీవ్రతరమై 1980ల తొలినాళ్లలోనూ కొనసాగింది. ఈ 1980ల తొలినాళ్లలోనే అంతర్జాతీయ బూర్జువాలు మూడోప్రపంచ దేశాలకు వ్యవస్థాగత సర్దుబాటు కార్యక్రమాల SAP విధానాలను, పెట్టుబడిదారీ దేశాలకు రీగనమిక్స్ థాచరిజం (రీగన్, థాచర్‌ల ఆర్థిక విధానాలు) లను పరిచయం చేశారు. ఈ రెండు విధానాలు కూడా తమ సంక్షోభం నుండి బయటపడే మార్గాన్ని వెదికేందుకోసంగానూ కార్మికవర్గంపై, ప్రజలపై చేసిన తీవ్రమైన దాడిలో భాగమే.

ఈ విధానాలు తక్షణ మాంద్యంనుండి ఆర్థిక వ్యవస్థను బయటకులాగి ద్రవ్యోల్బణ రేటును అదుపులో పెట్టినప్పటికీ నిరుద్యోగ దామాషాలో పెద్దముందంజతో ఆర్థిక పెరుగుదల రేట్లు అల్పస్థాయిలోనే కొనసాగినాయి. ఈ కింది పట్టిక 1973నుండి 1980లలో గ్రూప్-7 దేశాలలో ఈ రెండు అంశాల గురించిన స్పష్టమైన చిత్రణను అందిస్తుంది.

### గ్రూప్-7 దేశాలలో నిరుద్యోగం

(కార్మికశక్తి శాతం)

| | 1967-73 | 1983-92 |
|---|---|---|
| పశ్చిమ జర్మనీ | 0.8 | 6.0 |
| ఫ్రాన్స్ | 2.2 | 9.7 |
| ఇటలీ | 5.5 | 10.1 |
| బ్రిటన్ | 2.9 | 9.8 |
| అమెరికా | 4.5 | 6.7 |
| కెనడా | 4.2 | 9.6 |
| జపాన్ | 1.2 | 2.7 |

1980లలో ఉపాధి పెరుగుదల తీవ్రంగా పడిపోయింది. పార్ట్‌టైమ్ కార్మికులసంఖ్య భారీ ఎత్తున పెరిగిపోయింది. కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్యలో బాగా పెరుగుదల వుండింది. మొత్తం వుత్పత్తి విలువలో వేతనాల శాతం భారీగా పడిపోయింద. ఉత్పత్తిలో కార్మికుల సంఖ్య కూడా తీవ్రంగా పడిపోయింది. నిజవేతనాలు పడిపోయాయి. ధనిక, పేదల మధ్య అంతరం పెరిగిపోయింది. కార్మికవర్గంపై అత్యంత విషపూరితమైనదాడి జరిగిన అమెరికా, బ్రిటన్‌లలో పరిస్థితులు హీనస్థాయికి దిగజారిపోయాయి.

కార్మికవర్గానికి వ్యతిరేకంగా పెట్టుబడి యొక్క ఈ దురాక్రమణ విధానాలు కమ్యూనిస్టు ఉద్యమం వెనుకంజలో భాగంగా జరిగింది. 1980ల తొలినాళ్ళకి ప్రపంచ విప్లవ మహాస్థావరమైన చైనా రివిజనిస్ట్‌గా మారిపోయిందని స్పష్టమయిపోయింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్ట్ శక్తులపై వ్యతిరేక ప్రభావం వేసి కమ్యూనిస్టు పార్టీలోపల పలు మితవాద ధోరణులను ప్రేరేపించి రివిజనిస్ట్ స్థానాలలోకి పోవడానికి దోహదపడింది. చైనా పతనం, అంతర్జాతీయ కమ్యూనిస్ట్ వుద్యమం సన్నగిల్లిపోవడం అన్నవి ప్రతీఘాతకులకు, మితవాద శక్తులకు, కార్మికవర్గానికి వ్యతిరేకంగా దూకుడుగానూ పెట్టుబడి ప్రయోజనాలకు అనుకూలంగానూ పనిచేసే అవకాశాన్నిచ్చింది.

1991 నాటికి కేవలం అయిదు దశాబ్దాలలోపల మూడోసారి వచ్చిన తీవ్ర మాంద్యంలో (తొలిరెండూ 1973, 1982 సం॥లలో వచ్చాయి) ప్రపంచ సామ్రాజ్యవాదశక్తులు ప్రపంచ ప్రజలపై సంపూర్ణమైన దాడికి పూనుకున్నాయి. ఇది వలసవాదయుగం నాటి నుంచి ఎన్నడూ ఎరుగని హింసాత్మక చర్యలకు దారితీసింది. ఇది ప్రపంచీకరణ, సరళీకరణ వగైరా బ్యానర్లకింద జరిగింది. ఇది మూడో ప్రపంచ దేశాలనే కాక, అభివృద్ధి చెందిన దేశాల కార్మికవర్గం, మధ్యతరగతిపై కూడా దాడిచేసింది.

## రెండోభాగం

### నిరుద్యోగం / ఉపాధి కొరతల పీడకల

1990ల తొలినాటికి మూడో ప్రపంచ దేశాల్లోని రుణసంక్షోభం, అమెరికాలో భారీ బడ్జెట్, వాణిజ్యలోట్లు, భారీ ఎత్తున ఉద్యోగాల్లో

కోతలు, సరుకుల డిమాండ్ పడిపోవటం ప్రచ్ఛన్న యుద్ధానంతరం సైనిక వ్యయంలో పెద్దఎత్తున కోతలు..... వంటివన్నీ కలిసి 1991-92లో మరో మాంద్యానికి దారితీశాయి. 1980లలో వేళ్ళూనుకున్న ప్రపంచీకరణ, సరళీకరణ వంటి విధానాలు మానవ వివేచనలన్నింటినీ పక్కకు తోసివేసేంత తీవ్రంగా ప్రపంచవ్యాప్తంగా విధింపబడినాయి. ఇక్కడ మనం ప్రపంచీకరణ విధానాల వివరాల్లోకి పోకుండా కార్మికశక్తిపై దాని ప్రభావాన్ని మాత్రమే విశ్లేషిద్దాం.

## (ii). ప్రపంచమంతటా నిరుద్యోగం

అభివృద్ధి చెందని దేశాల ప్రజల్లోని దాదాపు మూడింట ఒకవంతు భాగం లేక 130 కోట్లమంది ప్రజలు రోజుకు ఒక అమెరికన్ డాలర్ కంటే తక్కువ (80సెంట్లు లేక 29రూ॥లు) డబ్బుతో జీవిస్తున్నారని, 80కోట్ల మందికి పైగా తినడానికి తగినంత తిండి లేదనా ఇటీవలి 'మానవ అభివృద్ధి నివేదిక' చెబుతోంది.

24 ఒ.ఇ.సి.డి (ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ) దేశాలలో అధికారికంగానే 3కోట్ల 50లక్షలమంది నిరుద్యోగులున్నారు. ఇది 1970ల తొలినాళ్ళతో పోలిస్తే మూడురెట్లు కంటే ఎక్కువ. నిరుద్యోగులు వాస్తవసంఖ్య ఆరు, ఏడు కోట్లమధ్యలో వుంటుందని అంచనా. కేవలం 1990-94 కాలంలోనే ఈ దేశాల్లో నిరుద్యోగులు కోటిమందికి పెరిగారు. కొన్ని ప్రముఖ ఒ.ఇ.సి.డి దేశాలలోని గత 30సం॥లలో నిరుద్యోగం పెరుగుదల చిత్రణ క్రింది పట్టికనో చూపబడింది. ఈ పట్టిక 1973 సంక్షోభానికి ముందు నిరుద్యోగం తక్కువ రేటులో వుండగా, అప్పటినుండి నిరంతరం వేగంగా పెరుగుతున్నట్లు సూచిస్తుంది. దాంట్లోని సంఖ్యలు మొత్తం శ్రామికశక్తి శాతంలో భాగంగా నిరుద్యోగపు సగటు రేటును సూచిస్తాయి. వీటిలో మొదటి మూడు కాలమ్‌లూ అందులో సూచించిన కాలంలో సగటును చూపిస్తే చివరికాలమ్ ఈనాటి నిరుద్యోగపు రేటుని చూపిస్తాయి.

### సగటు నిరుద్యోగపు రేటు

| | 1960-73 | 1974-79 | 1980-85 | 1996-97 |
|---|---|---|---|---|
| బెల్జియం | 2.6 | 6.3 | 11.3 | 13 |
| డెన్మార్క్ | 1.8 | 5.5 | 9.3 | 11 |
| ఫ్రాన్స్ | 2.0 | 1.9 | 8.3 | 12.5 |
| జర్మనీ | 0.8 | 3.2 | 6.0 | 12.6 |
| ఐర్లండ్ | 5.2 | 7.6 | 12.6 | 17 |
| ఇటలీ | 3.9 | 4.6 | 6.4 | 12 |
| స్పెయిన్ | 2.5 | 5.3 | 16.6 | 23 |
| బ్రిటన్ | 2.9 | 5.1 | 10.5 | 10.7 |
| ఫిన్లాండ్ | 2.0 | 4.4 | 5.1 | 19 |
| స్వీడన్ | 1.5 | 1.5 | 2.4 | 14 |
| ఆస్ట్రేలియా | 2.1 | 5.0 | 7.6 | 11.5 |
| కెనడా | 5.0 | 7.2 | 9.9 | 11.2 |
| అమెరికా | 4.8 | 6.7 | 8.0 | 6.7 |
| జపాన్ | 1.4 | 0.7 | 0.9 | 4.6 |

అమెరికాలో సాపేక్షికంగా తక్కువగావున్న నిరుద్యోగపురేటు తాత్కాలిక, కాంట్రాక్టు కార్మికులను అత్యధిక రేటును దాచిపెడుతోంది. వాస్తవానికి అమెరికాలో దారిద్ర్యపు సంఖ్యలు బహుశా యూరప్‌కంటే ఎక్కువగానే వుంటాయి. దీనికితోడుగా అమెరికా (బ్రిటన్) ప్రభుత్వం సాంఘిక సంక్షేమ చర్యల్లో చాలావాటిని ఎప్పటినుంచో కోత విధించేసింది. కార్మికవర్గపు తీవ్ర ప్రతిఘటన వెలుగులో ఇప్పుడు యూరప్ కూడా ఇటువంటి చర్యలకే ప్రయత్నిస్తోంది. నేడు అమెరికాలో 80లక్షలమంది నిరుద్యోగు లున్నారు కాగా అమెరికన్ కార్ల పరిశ్రమ యూనియన్ (యు.ఎ.డబ్ల్యు) ప్రచురించిన ఒక పుస్తకంలో ఇంతకు రెండింతల సంఖ్యను చూపించింది. దీనికితోడుగా నాలుగు కోట్లమంది అమెరికా పౌరులు దారిద్ర్యరేఖకు దిగువనే వున్నారు. (సం॥కి 15,000 డాలర్లు) కోటి కుటుంబాలకు ప్రాథమికావసరాలే కొరవడినాయి. 75 లక్షల మంది అమెరికన్లు తమ ఆదాయంమీదే బతికేందుగ్గానూ రెండు, లేక మూడు ఉద్యోగాలు చేయాల్సివస్తోంది. జనభాలో 15 శాతానికి ఆరోగ్యభీమా లేదు. దారిద్ర్యస్థాయి వేతనాలతో వారానికి కనీసం 40గంటలు పనిచేసే విభాగం కింపద వుంచబడిన కార్మికులు మొత్తం కార్మికశక్తిలో 18శాతానికి ఇపుడు చేరుకున్నారు. అమెరికా ఆహార బ్యాంకుల్లో అతి పెద్దదైన 'సెకండ్ హార్వెస్ట్' పదిమంది అమెరికన్లలో ఒకరు లేక దాదాపుగా 2కోట్ల 60లక్షలమంది ధార్మిక సంస్థల ఆహారం మీదే ఆధారపడి బతుకుతున్నారని ప్రకటించింది.

బ్రిటన్‌లో 2కోట్ల 80లక్షల మొత్తం కార్మికశక్తిలో 30లక్షల మంది నిరుద్యోగులుగా వున్నారు. బ్రిటన్‌లో పేదరికం యొక్క భీభత్స పరిస్థితులు ఏ స్థాయిలో కన్పిస్తున్నాయంటే 1930ల నాటి స్మృతులను అవి తిరిగి స్ఫురింపజేస్తున్నాయి. అద్దెలు చెల్లించలేకపోవటంవల్ల వారి ఇండ్లు తాకట్టు పెట్టబడినందువల్ల వేలాదిమంది వుండటానికి గూడులేని వారయిపోయారు.

జర్మనీలో నిరుద్యోగం 1998 ఫిబ్రవరి నాటికి ప్రపంచ యుద్ధానంతరం ఎన్నడూలేనంత స్థాయికి అంటే 12.6 శాతానికి చేరుకుంది. ఈరోజు 50లక్షల మందికి ఉద్యోగాలు లేవు. కార్మిక జనాభాలో ఎనిమిదింట ఒకరికి ఉద్యోగాలు లేవు. జర్మనీలో గనులు, లోహపరిశ్రమలు, వాహనాల తయారీ, ఉక్కు తయారీ పరిశ్రమల్లో ఉద్యోగాలు కోల్పోయిన వేలాదిమంది కార్మికులకు ఎలాంటి సహాయపునరావాసం కనుచూపుమేరలో లేదు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థికశక్తి అయినప్పటికీ ప్రస్తుత మాంద్యం ముగిసిపోయినా జర్మనీలో నిరుద్యోగం తగ్గిపోయే సంకేతాలు లేవని ఆర్థికవేత్తలు బహిరంగంగా ప్రకటిస్తున్నారు.

ఫ్రాన్స్‌లో వీధులపాలయిన అసంఖ్యాక యువత వ్యవస్థను భయపెడుతున్నారు. అధికారికంగా నిరుద్యోగుల సంఖ్య 35లక్షలే అంటే కార్మికశక్తిలో 12.5 శాతమే అయినప్పటికీ వాస్తవసంఖ్య అంతకుమించే వుంటుంది. 25సం॥లలోపు ప్రజలు ప్రభుత్వ కనీస సహాయానికి అర్హులు కానందువల్ల వీరు అధికారిక నిరుద్యోగపు రికార్డుల్లో భాగం కాలేరు. ఫ్రాన్స్‌లో నిరుద్యోగం 1990లలోని 9శాతం

నుండి నిరంతరం పెరుగుతోంది.

యూరోపియన్ యూనియన్‌లో మొత్తం నిరుద్యోగిత 11.3 శాతంకాగా యువతలో నిరుద్యోగిత 20%గా నిలిచింది. యువత నిరుద్యోగిత ఫ్రాన్స్‌లో 23%, ఇటలీలో 28%, స్పెయిన్‌లో 38%గా వుంది.

స్వల్ప నిరుద్యోగితతో చలనశీల ఆర్థికవ్యవస్థగా వాసికెక్కిన జపాన్‌లో కూడా కార్పోరేషన్లు చాలామంది కార్మికులను చిన్నవైన సోదర కంపెనీలలో (వాటికి నిజంగా అవసరం లేనప్పటికీ) కుమ్మరిస్తున్నారు. జపాన్‌లో నిరుద్యోగిత కార్మికశక్తిలో 4.6 శాతంకి పెరిగింది. కానీ అవసరం లేని ప్రజలను కూడా వేతన దారుల లిస్ట్‌కింద వుంచే(inhouse unemplayement)మరింత తీవ్రమైన దుర్దశను ఇది మరుగుపరుస్తోంది. ఫలితంగా జపాన్ భవిష్యత్తులో మరింత అత్యధిక నిరుద్యోగిత బారిన పడబోతున్నది.

మాజీ సోవియట్ కూటమి దేశాలవైపు చూపుసారిస్తే పరిస్థితులు భయానకంగా వున్నాయి. తూర్పుయూరప్‌లో, ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో మార్కెట్ ఆర్థికవ్యవస్థకు మారటం అన్నది పాతికభాగం జనాభా లేక 12కోట్లమంది ప్రజల్ని దారిద్ర్య పరిస్థితుల్లో జీవించడంలో నెట్టి స్పష్టమైన విధ్వంసానికి దారితీసింది. 1988లో ఇది 40లక్షలలోపే వుండింది. తూర్పుయూరప్‌లో నిరుద్యోగపు దామాషా 20శాతానికి చేరుకుంది. రష్యాలో కోటీ 20లక్షలమంది లేక కార్మికశక్తిలో 15.4% నిరుద్యోగులుగా వున్నారు. ఇపుడు రష్యాలో 40శాతం జనాభా దారిద్ర్యరేఖకు కిందే వున్నారు.

చైనాలో సైతం పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణ తర్వాత లక్షలాదిమంది ఉద్యోగాల్లోంచి తొలగించబడినాక మానవ జీవితాన్ని ఫణంగా పెట్టి ఆర్థికవ్యవస్థ వేగంగా విస్తరించింది. మావో పాలనలో సోషలిస్ట్ కాలంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం అన్నవి వినిపించేవికావు. వాస్తవ చిత్రణకు సంబంధించిన స్పష్టమైన వివరాలు లభ్యం కానప్పటికీ ఈ ఒక్క సం॥లోనే 40లక్షలమంది ఉద్యోగాలు కోల్పోయారని అంచనా వేయబడింది. 1996 నాటికి ప్రభుత్వసంస్థలకి చెందిన 75లక్షల మంది ఉద్యోగులు తమ ఉద్యోగాల నుండి తొలగించ బడినారు. నగర నిరుద్యోగిత 3 శాతం చెపుతున్నారు.

ఇది ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగులకు సంబంధించిన చిత్రణ. బూర్జువాలను సైతం బాగా భయపెడుతున్నదేమంటే ఈ నిరుద్యోగిత రాబోయే శతాబ్దంలోకి కూడా శరవేగంగా పెరగనున్నదనే.... అయితే ఈ విస్తృత స్థాయి నిరుద్యోగులు అద్భుతంగా శక్తివంతమైన విప్లవశక్తిగా వుంటారు. వీరు రాజకీయంగా చైతన్యవంతులయితే సామ్రాజ్యవాద పునాదులనే వీళ్ళు కదిలించి వేయగలుగుతారు.

## 2.పనిదినం పెరుగుదల

నిర్లక్ష్యం చేయబడినప్పటికీ, స్వల్పవేతన ప్రాంతాలకోసం బూర్జువాల తెంపరితనపు పోటీ అధనపు విలువ గురించిన మార్క్సిస్ట్ సూత్రపు చెల్లుబాటును తిరిగి నిరూపిస్తున్నది. ఈ రోజులు బూర్జువావర్గం శాశ్వత ప్రాతిపదికన పనిచేస్తున్న శ్రామికశక్తిని స్వల్పవేతనాలను అంగీకరించాలని లేదంటే 'నైదొలగాలని' బహిరంగంగా బెదిరిస్తున్నది.

ప్రపంచమంతటా శ్రామికులు అధిక పనిగంటలు పనిచేయాలని తద్వారా సృష్టింపబడిన లాభంలో నిరపేక్ష అదనపు విలువ పరిమాణాన్ని పెంచాలని ఒత్తిడికి గురవుతున్నారు. అమెరికాలో 1970ల నాటి జీవన ప్రమాణాలను పొందాలంటే మరిన్ని గంటలపాటు పనిచేయాలని యజమానులు డిమాండు చేస్తున్నారు. మొత్తం శ్రామికశక్తిలో 80 శాతంగా వున్న ఉత్పత్తిలో పాల్గొనే కార్మికులూ, పర్యవేక్షణేతర ఉద్యోగులకు(Non supervise)ఈ డిమాండ్లు చాలా పెద్దవే. 1973 నాటి జీవన ప్రమాణాలను చేరుకోవాలంటే వాళ్ళు తప్పనిసరిగా 245 గంటలు అధికంగా లేక సం॥కి ఆరువారాలు అధికంగా పనిచేసి తీరాలి. సాధారణంగా అమెరికాలోని వివిధ విభాగాల ప్రజలు 20సం॥ల మునుపటికంటే ఇపుడు సం॥రానికి సగటున 164 గంటలపాటు పనిచేస్తున్నారు. ఇది సం॥కి ఒకనెల ఎక్కువపనిగా లెక్కలోకి వస్తుంది.

బ్రిటన్‌లో పనివారం సగటు పూర్తికాలం యూరప్‌లోకెల్లా ఎక్కువగా 43.4 గంటలుగా వుంది. (యూరోపియన్ యూనియన్ సగటు అయిన 40.3 గంటలతో పోలిస్తే) బ్రిటన్‌లోని శారీరక శ్రమచేసే పురుష కార్మికులలో 25శాతం మంది వారానికి 48గంటల సగటు కంటే ఎక్కువకాలమే పనిచేస్తున్నారు.

జపాన్ అద్భుతంగా చెప్పబడుతున్నది. దేశీయ బడా పెట్టుబడి కోసం పరిశ్రమించే వారి రక్తం చెమట, నరాల రూపంలో వ్యక్తమయింది. జపాన్ కార్మికులలో 17శాతం మంది రోజుకు 12 గంటల కంటే ఎక్కువగా పనిచేస్తున్నారు. 1987లో జపాన్ పారిశ్రామిక కార్మికులు అమెరికా కార్మికుడు పనిచేసే 1949గంటలతో పోలిస్తే సం॥కి 2,168 గంటలసేపు చెమటోడుస్తున్నారు. ఇది దాదాపు ప్రతి ఏటా ఒక నెల అదనపు పనికింది కొస్తుంది.

## 3. వేతనాల్లో కోత

అయితే ప్రధానాంశమేదంటే లాభాలను పెంచటం కార్మికుల వేతనాల దామాషాలపై ప్రత్యక్షంగా దాడిగానే వుంటుంది. అంటే మొత్తం పోగుపడిన విలువలో శ్రామికశక్తి యొక్క ధరను తగ్గించటంగానే వుంటున్నది. ఇది వివిధ పద్ధతులలో జరుగుతున్నది. దాడిమాత్రం అన్నిరంగాలల్లోనూ జరుగుతోంది. మొట్టమొదటగా వాస్తవంగానే వేతనాలను స్తంభింపజేయటం లేక నిజానికి ప్రత్యక్షంగానే వేతనాలను తగ్గించేయటం ద్వారా. రెండు అన్ని సామాజిక సంక్షేమ చర్యలపై కోత విధించటం, ట్రేడ్ యూనియన్ హక్కులను అణచివేయటంద్వారా. మూడు, పరిశ్రమలను స్వల్ప వేతనాల ప్రాంతాలకు మార్చటంద్వారా. నాలుగవది, అన్నిటికన్నా ముఖ్యమైనది ఏమిటంటే నియత (ఫర్మనెంట్) కార్మికశక్తిని విశాలమైన తాత్కాలిక, అనియత శ్రామికులలో తొలగించటంద్వారా. ఇక చివరిది, 6 నుంచి 8 నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించని మాజీ సోవియట్ కూటమి దేశాల్లో భారీ ద్రవ్యోల్బణం, సంపూర్ణ బందిపోటుతనం ద్వారా ఇలా పలురకాలుగా కార్మికులపై దాడిచేయబడుతున్నది. ఇంకా ప్రజారాసులను కొల్లగొట్టడానికి వివిధరకాల విచక్షణారహితమైన పద్ధతులు చేపడుతున్నారు. ప్రజల పొదుపులను కబళించి పైగా దివాళా తీశామని స్వయంగా ప్రకటించుకునే బ్యాంకులూ, ద్రవ్య విభాగాలూ ఇందుకు సంబంధించి ప్రత్యేకించి క్రూరమైన, విస్తృతమయిన

ఉదా॥లుగా నిలుస్తాయి. మొత్తం జాతి పొదుపులన్నీ కొన్ని సంస్థలచే కబళింపబడి దేశవ్యాప్త తిరుగుబాటుకు దారితీసిన ఆల్బేనియా ఇందుకు సంబంధించిన అత్యంత అప్రసిద్ధమైన ఉదా॥లుగా నిలుస్తున్నది. ప్రపంచమంతటా ప్రముఖ బ్యాంకులు, ద్రవ్యసంస్థలూ కుప్పగూలి పోయాయి. వాటిలో అతిపెద్ద సంస్థలు ప్రభుత్వం పూచీకత్తుతో బయటపడినాయి. (అదికూడా తిరిగీ ప్రజలు చెల్లించిన పన్నుల రూపంలోని ధనం ద్వారానే) ఇక మిగిలినది ప్రజలు పొదుపుచేసి దాచిన బిలియన్ల కొద్దీ ధనాన్ని దిగమింగి దివాళా తీశాయి.

70 దేశాలలో సగటు ఆదాయాలు 1980ల నాటి ఆదాయాల కంటే తక్కువగా వున్నాయి. 1970 నాటి ఆదాయాలకంటే ఇవి 43 శాతం తక్కువ. 1990-93 కాలంలో21దేశాలలో వాటిలోనూ, ఎక్కువగా తూర్పుయూరప్, ఉమ్మడి స్వతంత్ర దేశాల్లో (రష్యన్ సమాఖ్య) సగటు ఆదాయాలు 20శాతం మేరా పడి పోయాయి.

అమెరికాలో నిజవేతనాలు పడిపోతున్నాయి. ఉత్పాదక కార్మికుల, పర్యవేక్షణేతర కార్మికులకు ఒకగంటకు లభించే వేతనాలు వాస్తవంగా 1973లోని 11.4 డాలర్లనుండి 1991 నాటికి 10.3 డాలర్లకు పడిపోయాయి. అదే సమయంలో సగటు పనిగంటలు ఏటేటా పెరుగుతూండినాయి. ఈ రెండింటినీ కలిపితే సగటు పనిగంటల్లో 6శాతం పెరుగుదల వుండగా వేతనాలు 9శాతం మేరకు తగ్గిపోయాయి. 1992లో 18-24 సం॥ల వయస్సులోని పూర్తికాలం ఉద్యోగులలో సగం మంది దారిద్ర్యరేఖకు దిగువన వున్నారు. 1979 నుండి 15 సం॥వ కాలంలో కనీస ఆదాయాలు 23 శాతం మేరకు తమ విలువను కోల్పోయినాయి.

జర్మనీలో యజమానుల సంఘం వేతనాల్లో 20శాతం కోతను డిమాండ్ చేసింది. జర్మనీ ప్రభుత్వం 1997లో ఆరోగ్యం, సాంఘిక సంక్షేమంపై ఖర్చులో 13 బిలియన్ డాలర్లదాకా కోత విధించేందుకు ఉన్నతోద్యోగ బృందాన్నిసం॥కి 1.5శాతం చొప్పున తగ్గించేందుకు పథకాలు రచించింది. జపాన్‌లో యజమానులు సాంఘిక భద్రతా పథకాలను తగ్గించాలని పెన్షన్ పొందే వయోపరిమితిని 60 నుంచి 65 సం॥లకు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు.

రష్యాలో రూబుల్ ఎంతగా కుదించుకుపోయిందంటే కనీసం రెండుపూటలా తిండితో బతికేందుకు కూడా ప్రతినెలా (ఒక్కో కుటుంబానికి) 10లక్షల రూబుళ్ళు అవసరమవుతోంది. (అక్కడ ఒక సీసా నీరు కొనాలంటే వేల రూబుళ్ళను చెల్లించాల్సి వస్తోంది) 1995లో ఒక రష్యన్ కార్మికుడి, ఉద్యోగి సగటు వేతనం నెలకు 6లక్షల రూబుళ్ళుగా వుంది. అదికూడా చాలా ఆలస్యంగా చెల్లింపబడేది. అనేక ప్రాంతాలలో లక్షలాది గని కార్మికులకు ఆరు నెలలుగా జీతాలులేక ఆకలిచావుల అంచున వుంటున్నారు. చాలామంది 10,15 కేజీల బరువునుకోల్పోయారు. ఒక ప్రాంతంలో పిల్లలు ఒక వీధి కుక్కను చంపితిన్న తర్వాత విషప్రభావానికి గురైనారు. 1997 మేనెల నాటికి వేతనాల పింఛను బకాయిలు అంతకుముందు సం॥రంతో పోలిస్తే 70 ట్రిలియన్ (ట్రిలియన్=లక్షకోట్లు) రూబుళ్ళకు అనూహ్య వేగంతో చేరుకున్నాయి. అమెరికన్ డాలర్లలో ఇది 12 బిలియన్‌లకు సమానం. అంటే ఒక సం॥రంలోనే దాదాపు మూడురెట్లు పెరిగాయి. రష్యాలో వేతనదారుల నిజాదాయం 1991 స్థాయితో పోలిస్తే 1994 నాటికి 70శాతంగా మాత్రమే వుందని అంచనా వేయబడింది.

తూర్పుయూరప్‌లో అయితే పరిస్థితి మరింత ఘోరంగా వుంది. ఉదా॥కు బల్గేరియాలో వార్షిక ద్రవ్యోల్బణం రేటు 310 శాతానికి చేరుకుంది. ప్రజలకు చెందిన లక్షలాది విలువగల పొదుపులను కబళించాక 12 బ్యాంకులు దివాళాతీసాయి.

ఇప్పుడు బూర్జువావర్గం చేపట్టిన అత్యంత హానికరమైన దశల్లో కొన్నింటిని పరిశీలిద్దాం.

### 4. తాత్కాలిక ఉపాధి :

ప్రపంచమంతటా పార్ట్‌టైమ్ కార్మికుల, అనియత ఉద్యోగాలలో భారీ పెరుగుదలను మనం చూస్తున్నాం. ఇది భారతదేశంవంటి వెనుకబడిన దేశాల్లోనేగాక పురోగామి దేశాలలో కూడా భారీ ఎత్తున జరుగుతోంది. పూర్తికాల ఉద్యోగుల స్థానంలో తాత్కాలిక కాంట్రాక్ట్ కార్మికులు పురుష కార్మికుల స్థానంలో మహిళా కార్మికులు చేరటం పెరిగిపోతున్నది. లాభాలను గరిష్టం చేసే ప్రయత్నంలో పెట్టుబడిదారీ విధానం రాన్రానూ పూర్తికాల ఉద్యోగులను కీలక కేంద్రంలోనూ, తాత్కాలిక కాంట్రాక్టు కార్మికులను ఆ కేంద్రం చుట్టూతానూ నియమించే అభ్యాసాన్ని మరింత మరింతగా పునరుద్ధరిస్తోంది.

అమెరికాలో ప్రతిదానికి బయటివారిమీదే ఆధారపడే ("oursoureing) అంటువ్యాధి ప్రబలటం గురించి 'ఎకనమిస్ట్' పత్రిక పేర్కొంటున్నది. ''... తమ భోజన సదుపాయాల కల్పన, పారిశుధ్యం, భవన నిర్వహణ, భద్రత, కంప్యూటర్ సిస్టమ్‌లు, చివరకు తపాలా గదులను కూడా కంపెనీలు బయటి కాంట్రాక్టర్లచేతే నిర్వహించటం సర్వసాధారణమయి పోయింది. కొన్ని కంపెనీలు మరింత ముందుకు పోతున్నాయి. 'నైక్' సంస్థ అయితే తాను స్వయంగా ఒకదారం ముక్కను కూడా కుట్టకుండానే క్రీడలకు ఉపకరించే బూట్లను రూపొందించి అమ్ముతోంది.'' అమెరికాలో ఈరోజు 3 కోట్ల 40లక్షల మంది తాత్కాలిక కార్మికులున్నారు. 1992 నుండి తాత్కాలిక ఉద్యోగాలు 250శాతం పెరిగాయి. ఇపుడు అమెరికాలో అతిపెద్ద ఉద్యోగుల నియామక సంస్థ 'మాన్ పవర్' అనే తాత్కాలిక సహాయసంస్థ. అది సం॥కి 7,67,000 మంది ప్రత్యామ్నాయ కార్మికులను అద్దెకు తీసుకుంటున్నది. 'నైక్' సంస్థ ముఖ్య ఉద్యోగులు 9000 మాత్రమే. కానీ దాని స్వతంత్ర ఉప కాంట్రాక్టర్లు పలుదేశాలలో 75,000మందిని నియమించారు.

బ్రిటన్‌లో ప్రస్తుతం కార్మికశక్తిలో 57శాతం మందిని మాత్రమే పూర్తికాలం ఉద్యోగులుగా తీసుకున్నారు. 1996 డిసెంబర్ నాటికి చివరి 6నెలల కాలంలో బ్రిటన్‌లో సృష్టింపబడిన నూతన ఉద్యోగాలలో పూర్తికాలం ఉద్యోగాలు 24,000 మాత్రమే. దీంతో పోలిస్తే నూతన తాత్కాలిక ఉద్యోగాలు 88,000లకు చేరాయి. (అవి కూడా ఎక్కువగా మహిళలే ఈ ఉద్యోగాలలో నియమితులయ్యారు). 1993 నాటికి పూర్తికాలం ఉద్యోగాల్లో 1979లో కంటే 30లక్షలు తక్కువగా పురుష ఉద్యోగులున్నారు. తాత్కాలిక ఉపాధి 5లక్షలకు పెరగ్గా స్వయం ఉపాధి 71/2 లక్షలకు పెరిగింది. మహిళల పూర్తికాల ఉపాధి లో మార్పులేదు కానీ తాత్కాలిక ఉపాధి మాత్రం 12లక్షలకు పెరగ్గా స్వయం ఉపాధి అంతకు రెట్టింపయింది.

నెదర్లాండ్స్‌లో దాదాపు 50శాతంమంది కార్మికులకు కేవలం తాత్కాలిక, పాక్షిక ఉద్యోగాలే వున్నాయి.

## 5. భారీ ఎత్తున ఉద్యోగుల నిలుపుదల

తాత్కాలిక ఉపాధి కల్పన, అనియత శ్రమ, సాంకేతికాభివృద్ధి కంపెనీలలో ఉద్యోగాలను భారీ ఎత్తున కుదించేయడానికి దారితీసింది. ఇది కార్మికులను, ఉద్యోగులనే కాక మధ్యస్థాయి మేనేజర్లను కూడా తీవ్రంగా దెబ్బతీసింది. ఉదా॥కు 1991లో అమెరికాలో మొత్తం నిరుద్యోగం 15శాతం మేరకు పెరిగింది కానీ మధ్యస్థాయి మేనేజర్ల నిరుద్యోగపురేటు 55శాతానికి పెరిగింది. డ్యూపాంట్ కంపెనీ వివిధస్థాయి మేనేజర్లను 7నుండి మూడుకి కుదించేసింది. ఆధునిక కంప్యూటర్ సాంకేతిక జ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ అత్యున్నతాధికారులు ప్రత్యక్ష సంబంధం పెట్టుకోగలిగి వివిధ స్థాయి మేనేజర్లను తొలగించేస్తున్నారు. మధ్యతరహా మేనేజ్‌మెంట్ తీవ్రంగా కుదింపబడింది. దాని పర్యవేక్షణా, క్రమశిక్షణా క్రియలు పక్కకు నెట్టివేయబడి శ్రమశక్తిని మరింతగా కుంగదీస్తున్నాయి. ఈ సంస్కరణలన్నీ అమలవుతున్న అమెరికాలోని దృశ్యంపై మరింత వివరణాత్మక చిత్రణను మనం పరిశీలిద్దాం.

1989-93 సం॥ల మధ్య అమెరికా 16లక్షల శారీరక శ్రమల ఉద్యోగాలను కోల్పోయింది. ఇటువంటి నష్టాలు మరింతగా పెరుగుతూనే వున్నాయి. స్వయంచలిత వ్యవస్థలూ ఉపకాంట్రాక్టర్ల సరఫరాదారుల, తాత్కాలిక కార్మికుల వాడకంలో పెరుగుదల (వీరిలో చాలామంది ఇంట్లోనే డేటాని వేరుచేసి, అతికించి రంధ్రాలు చేయగలరు) ప్రతి కార్మికుడి నియామకానికిగానూ మరింత ఉత్పత్తిని సాధించేందుకుగానూ పనిస్థలాన్ని పునర్వ్యవస్థీకరించటం వంటివాటి ఫలితమా అని మంచి వేతనంతో కూడిన స్థిరమైన ఉద్యోగాలు అన్నవి అందమైన కలలయిపోయినాయి. కేవలం ఫ్యాక్టరీలలోనే గాక బ్యాంకుల్లో, స్టోర్లలో, భీమా, కంపెనీలు, దళారీ సంస్థలను, చట్ట సంస్థలు, ఆసుపత్రులు వంటి అన్నిరకాల స్థలాల్లోనూ సర్వీసులు వదులుకోబడుతున్నాయి. 1993లో అమెరికా కార్పొరేట్ సంస్థలు 6 లక్షల ఉద్యోగాలను తొలగించేశాయి. 1995లో మరో 4లక్షల ఉద్యోగాలు వాటికి జతకూడాయి. 1996 జూన్‌నాటికి 1003 ప్రముఖ అమెరికన్ సంస్థలు వాటి ఉద్యోగాలలో 30శాతాన్ని తొలగించివేశాయని అమెరికన్ మేనేజిమెంట్ అసోసియేషన్ నివేదించింది. ఈ తొలగింపులో బడా బహుళజాతి సంస్థలు ముందువరసలో వున్నాయి.

1978-95 మధ్యఐఆకుసంస్థ తన ఉద్యోగులను 4,06.000 నుంచి 2,02,000కి తగ్గించేసింది. జనరల్ మోటార్స్ సంస్థ తన శ్రమశక్తిని 1979నాటి 8లక్షలనుండి 1990ల తొలినాటికి 4.5 లక్షలకు కుదించేసింది. జనరల్ ఎలెక్ట్రిక్ సంస్థ విభాగమైన హ్యూగ్ ఎలెక్ట్రానిక్స్ తన శ్రమశక్తిలో పాతికభాగాన్ని తొలగించింది. 1990లో డ్యూపాంట్ సంస్థ 37,000 ఉద్యోగాలను నిర్మూలించివేసింది.

1990 నుండి అమెరికా ఆయుధ పరిశ్రమ 6లక్షలమంది ఉద్యోగులను అంటే తన మొత్తం శ్రమశక్తిలో 40శాతాన్ని తొలగించేసింది. బ్యాంకుల్లో మొత్తం ఉద్యోగాలసంఖ్య 1990లోని 23లక్షల నుంచి 1995లో 21లక్షలకి అంటే 9శాతానికి పడిపోయింది. 2000సం॥నాటికి బ్యాంకింగ్ పరిశ్రమ తన మొత్తం శ్రమశక్తిలో 30శాతాన్ని తొలగించేస్తుందని వచ్చే దశాబ్దం నాటికి అది తన శ్రమశక్తిని సగానికి సగం తగ్గించేస్తుందని ఒక అంచనా. బ్రిటీష్ బ్యాంకింగ్ రంగంలో కూడా 1989-96ల మధ్య లక్షమంది ఉద్యోగాలు కోల్పోయారు. నిర్నిరోధంగా సాగుతున్న ఉద్యోగాల కోతక్రమంలో వచ్చే శతాబ్దారంభం నాటికి మరో లక్ష ఉద్యోగాలు లేకుండా పోతాయని భావిస్తున్నారు.

యూరప్‌లో, జపాన్‌లో కూడా ఈ ధోరణే సాగుతోంది. ఉదా॥కు జపాన్‌ని తీసుకుంటే ప్రపంచంలోకెల్లా ప్రభుత్వేతర అతిపెద్ద ఉక్కు తయారీదారైన నిప్పన్ స్టీల్ కంపెనీ గత సం॥రం 501 మిలియన్ డాలర్లను నష్టంతో క్రమబద్ధీకరణ (Retionalisation) పథకాన్ని ప్రకటించింది. దాని లక్ష్యమేదంటే కంపెనీ యొక్క 10,000మంది అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌లో 40శాతాన్ని 15 శాతం కార్మికులను తొలగించేయటం ద్వారా మూడు సం॥ల వ్యవధిలో 3 బిలియన్ డాలర్ల నిర్వహణాత్మక ఖర్చులను కుదించటమే.

అందుచేత 1980-93 మధ్యకాలంలో పార్ఛ్యూన్ పత్రిక ప్రకటించే 500 భారీ పారిశ్రామిక కార్పొరేషన్‌లు 44 మిలియన్‌ల ఉద్యోగాలను తొలగించేశాయి. ఇది వాటిమొత్తం శ్రమశక్తిలో పాతిక భాగంగా వుంది. ఇదే కాలంలో వాటి అమ్మకాలు 1.4 రెట్లు, ఆస్తులు 2.3రెట్లు పెరిగాయి.

## 6. స్వల్పవేతన ప్రాంతాలకు తరలింపు

ఆర్థిక వ్యవస్థ 'ప్రపంచీకరణ'తో పారిశ్రామికోత్పత్తిని స్వల్పవేతన ప్రాంతాలకు బదలాయించే బలమైన ధోరణి వచ్చింది. భౌగోళిక సాన్నిహిత్యం ఈ క్రమానికి తోడ్పడింది. అందుచేత అమెరికన్ పరిశ్రమ మెక్సికోకు పశ్చిమ యూరప్ పరిశ్రమ తూర్పుయూరప్ దేశాలకు జపాన్, చైనాకు ఆగ్నేయాసియా దేశాలకు తరలి వెళ్ళాయి. దీనికి తోడుగా ప్రపంచ మార్కెట్లను వాడుకుంటూ అభివృద్ధి చెందిన దేశాలలో అత్యధిక ఉత్పాదక ఖర్చుతో తయారయిన సరకులను ఎగుమతి చేయడంకంటే మార్కెట్లు ఇంకా వృద్ధి చెందాల్సిన స్వల్ప వేతన దేశాలలో యం.యన్.సిలు తమనుతాము ప్రతిష్టించుకున్నాయి. యం.యన్.సిలు ప్రపంచమంతటా అనుబంధ సంస్థలనూ, జాయింట్ వెంచర్లనూ స్థాపించటంతో విదేశీ ప్రత్యక్ష మదుపు రూపంలోని పెట్టుబడి ఎగుమతి అడ్డూఆపూ లేకుండా పెరిగి పోయింది. తద్వారా అవి నూతన మార్కెట్లను కైవసం చేసుకోవటమేగాక వివిధ మార్కెట్లలోకి కారుచౌకగా లభించే శ్రమను కూడా ఉపయోగించుకుని ఒకేసారి రెండు ప్రయోజనాలను పొందాయి.

విస్తృత స్థాయిలో వ్యత్యాసంతో వున్న వేతనాల రేట్లు యం.యన్.సిల సానుకూలస్థితిని వివరిస్తాయి. గంటకు సగటు వేతనం జర్మనీలో 31.9 డాలర్లు, జపాన్‌లో 23.7 డాలర్లు, అమెరికాలో 17.2 డాలర్లు, బ్రిటన్‌లో 13.8డాలర్లు, చెక్ రిపబ్లిక్‌లో 2 డాలర్లు, మెక్సికోలో 1.5డాలర్లు, చైనా, భారతదేశాల్లో 25 సెంట్లు (డాలర్‌కి 100సెంట్లు)గా వుంటోంది.

విదేశాల్లో అమెరికా సంస్థలు చేస్తున్న ఉత్పత్తి 1968 నాటి 200బిలియన్ డాలర్ల నుండి 1988నాటికి 950బిలియన్ డాలర్లకు

పెరిగింది. 1999లో ఇది 200బిలియన్‌లకు చేరుకుంటుందని అంచనా దీంట్లో చాలావరకు మూడో ప్రపంచదేశాల్లోనే ఉత్పత్తి అవుతోంది.

1995లో జర్మనీ సంస్థలు విదేశాల్లో 30బిలియన్ డాలర్లను మదుపుపెట్టాయి. జర్మనీలో విదేశీయులు మదుపు పెట్టిందానికి ఇది 10రెట్లు ఎక్కువ. ప్రపంచంలోకెల్లా అత్యధిక వేతనాల రేట్లవల్ల జర్మనీలో మదుపులు పెట్టడానికి చాలా కంపెనీలు ఉత్సాహం చూపటం లేదు. తూర్పుయూరప్, ఆసియా, లాటిన్ అమెరికాల నుండి పోటీదారులు తక్కువ ధరలకే ఉక్కు ఉత్పత్తి చేస్తున్నందువల్ల జర్మనీలో ఉక్కు తయారీ దాదాపు చరమాంకంలో వుంది.

జపాన్‌లో ఎలెక్ట్రానిక్ విడిభాగాల్లో మూడోవంతు ఇపుడు విదేశాల్లోనే తయారవుతున్నాయి. జపాన్ బ్రాండ్ ఆటోమొబైల్స్‌లో 31%, కెమెరాల్లో 31% కూడా విదేశాల్లోనే రూపొందుతున్నాయి. టొయోటా, నిస్సాన్, హోండా కంపెనీలు తమ పెట్టుబడులలో చాలా భాగాన్ని విదేశాల్లోనే ఖర్చుపెట్టేందుకు దృష్టి సారిస్తున్నాయి. 1989నాటి 12శాతంతో పోలిస్తే ఇపుడు ఆసియాఖండం జపాన్ వార్షిక విదేశీ ప్రత్యక్ష మదుపులలో 18శాతాన్ని గ్రహిస్తోంది. 1996లో జపాన్ మొత్తం వస్తూత్పత్తిలో 21శాతం వరకు విదేశాల్లోనే జరిగింది. వస్తూత్పత్తి రంగంలో ఉపాధి కల్పన శరవేగంగా పడిపోతోంది.

అభివృద్ధి చెందిన దేశాల్లో నిరుద్యోగాన్ని పెంచుతూ మూడో ప్రపంచదేశాల్లోకి పరిశ్రమలను తరలించటంద్వారా అనేది అది ప్రకటిస్తున్నట్లుగా వెనుకబడిన దేశాల్లో ఉపాధికల్పనకు తోడ్పటం లేదు. భారతదేశంలో లాగా వునికిలోవున్న వాణిజ్యాన్ని స్వాధీనం చేసుకోవటంద్వారా లేక జాయింట్ వెంచర్‌లద్వారా విదేశీ ప్రత్యక్ష మదుపులలో చాలాభాగం ప్రస్తుత మార్కెట్‌ని కైవసం చేసుకున్నాయి. దీనికితోడుగా అత్యున్నత సాంకేతిక శక్తిగల ఒక్క యం.యన్.సి సైతం వేలాది చిన్నతరహా పరిశ్రమలను తుడిచిపెట్టి మూడో ప్రపంచ దేశాల్లోని నిరుద్యోగ సమస్యలను విస్తృతం చేస్తున్నాయి. దీనికితోడుగా ట్రేడ్ యూనియన్ హక్కులను కబళించివేయటం జీవితావసర వస్తువులను ఫణంగా పెట్టి ఉన్నతవర్గాల వినియోగ సరకులు ఉత్పత్తిని ప్రోత్సహించటం విస్తృత స్థాయిలో బీదరికాన్ని సృష్టించటం ధనిక పేదలమధ్య అంతరాన్ని పెంచటం, జనాభాలోని అతిపెద్ద విభాగాలను పక్కకు నెట్టేయటం, ప్రాథమిక సంక్షేమ చర్యలను ఫణంగాపెట్టి ప్రభుత్వ సబ్సిడీలను, పన్నుల రాయితీలను తోసివేయటం వంటి లెక్కలేని నిబంధనలతో యం.యన్.సిలు దూసుకు వస్తున్నాయి. యం.యన్.సిల రారక నిరుద్యోగాన్ని పెంచటమేగాక విస్తృత ప్రజానీకపు జీవన ప్రమాణాన్ని దెబ్బతీస్తున్నది.

### 7. ఉత్పత్తినుంచి సేవారంగానికి బదలాయింపు

ప్రపంచమంతటా కూడా ఉత్పత్తిరంగంలో ఉద్యోగాలు రాన్రానూ తగ్గిపోతుండగా మరోవైపు సేవారంగం అనంతంగా పెరిగిపోతున్నది. అమెరికా ఆర్థికవ్యవస్థలో ఉత్పత్తిరంగం వాటా ఇపుడు కేవలం 20నుంచి 25% మాత్రమే వుంది. బ్రిటన్‌లో 1979-92 మధ్యకాలంలో ప్రతి ముగ్గురు ఉత్పాదక కార్మికులలో ఒకరు తమ ఉద్యోగాన్ని కోల్పోయారు. యూరప్‌లో గనులు, లోహపరిశ్రమ, కార్లతయారీ తదితర రంగాల్లోని వేలాదిమంది కార్మికులు తొలగించబడినారు. జపాన్‌లో ఉత్పాదక కార్మికుల సంఖ్య ఇప్పటికే సేవారంగం కార్మికుల సంఖ్యకన్నా తగ్గిపోయింది. ఉత్పాదకరంగంలో 14.5 మిలియన్‌ల మంది వుండగా సేవారంగంలో 15.5 మిలియన్ కార్మికులు వున్నారు.

అభివృద్ధి చెందిన దేశాల్లో నూతన మదుపులో అధికభాగం సేవారంగంలో సృష్టింపబడుతుండటంతో శ్రామికశక్తిని మహిళలతో (Feminisation) నింపే ధోరణి పెరుగుతోంది. సేవారంగంలోని ఉద్యోగాలలో చాలాభాగం ప్రత్యేకించి తాత్కాలిక ఉద్యోగాలలో చాలా భాగం మహిళలకే పరిమితమవుతున్నాయి.

కాబట్టి భూగోళమంతటా శ్రామిక ప్రజలపై ముప్పేటదాడి మొదలవుతుండటాన్ని మనం చూస్తున్నాం. అట్టడుగు ప్రజానీకమే ఈ దాడిలో తీవ్రంగా దెబ్బతింటోంది. ఈరోజు మొత్తం జనాభాలో 80శాతం మంది ఏదో ఒక విధంగా ఈ దాడికి గురవుతున్నారు. లాభాలు నిచ్చెనమెట్ల పైనున్న 20శాతం మందికి అందులోనూ ప్రత్యేకించి 1శాతం ఉన్నతవర్గాలకే దక్కుతోంది. ధనిక పేదల మధ్య ప్రపంచవ్యాప్తంగా వున్న అంతరం నమ్మశక్యంగాని మలుపులు తిరుగుతోంది. ప్రతిరోజు అది విస్తృతమవుతోంది.

## మూడవభాగం

### విస్తరిస్తున్న ధనిక, పేద విభజన

ప్రపంచంలోని 358మంది బిలియనీర్ల సంపద ప్రపంచంలోని సగం జనాభాకు నిలయంగా వున్న దేశాల మొత్తం వార్షికాదాయాన్ని మించిపోయింది. ఈ 358 బిలియనీర్ల వద్ద పోగుపడిన 760 బిలియన్ డాలర్ల సంపద ప్రపంచ జనాభాలోని 45%కు ప్రాతినిధ్యం వహిస్తున్న 250 కోట్లమంది ప్రపంచంలోకెల్లా అత్యంత నిరుపేదల మొత్తం సంపదకు సమానంగా వుంది. ఇలాకాక అమెరికాను మాత్రమే తీసుకుంటే 'ఫోర్బ్' పత్రిక జాబితాలోని 400మంది అతి సంపన్న అమెరికన్ల నికరాదాయం 1982-93 మధ్యకాలంలో 92.6 బిలియన్‌డాలర్ల భారీ మొత్తానికి పెరిగింది. దీంతో వారి మొత్తం సంపద 328 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ మొత్తం భారతదేశం, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్‌లోని 100కోట్లమంది ప్రజల మొత్తం స్థూల జాతీయ ఉత్పత్తులకంటే ఎక్కువే.

ఒకవైపున మూడో ప్రపంచదేశాల ప్రజల విస్తృత పేదరికానికి, మరోవైపున అభివృద్ధి చెందిన దేశాల్లోని వేళ్ళమీద లెక్కించదగిన వ్యక్తుల అతి భారీ సంపదకు మధ్యవున్న అగాధం ఇటువంటిది. ప్రపంచ జనాభాలోని 80శాతానికి ప్రాతినిధ్యం వహించే అభివృద్ధి చెందని దేశాలకు ప్రపంచ స్థూల జాతీయోత్పత్తిలో 18శాతంకంటే తక్కువ వాటానే వుంది. పేద దేశాల్లోని సగటు ఆదాయం సామ్రాజ్యవాద దేశాల సగటు ఆదాయంలో కేవలం 6శాతంగా మాత్రమేవుంది. ప్రపంచ జనాభాలోని 25శాతానికే పరిమితమైన

సామ్రాజ్యవాద దేశాలు ప్రపంచ ఆహారంలో 50 శాతాన్ని, ప్రపంచ ఇతర వనరులలో 75శాతాన్ని దిగమింగేస్తున్నాయి.

అయితే ఈ అంతరం కేవలం సామ్రాజ్యవాద దేశాలకు, మూడో ప్రపంచ దేశాలకు మాత్రమే లేదు. సామ్రాజ్యవాద దేశాల్లోపలే ఒక దేశానికి మరోదేశానికి మధ్యవున్న అగాథం ఏ స్థాయికి చేరిందంటే జనాభాలోని ఒక మొత్తం విభాగమే అంధకార యుగాల్లోకి నెట్టబడింది.

మొత్తం ప్రపంచాన్ని తీసుకుంటే ప్రపంచ జనాభాలోని 20శాతం అత్యంత సంపన్నులు అత్యంత పేద ప్రజలకంటే 150రెట్ల ఆదాయాన్ని పొందుతున్నారు. మొత్తం 500 కోట్ల ప్రపంచ జనాభాలో 350కోట్లమంది ప్రపంచ ఆదాయంలో కేవలం 5.6 శాతాన్ని మాత్రమే పొందుతున్నారు. ప్రపంచంలోని 20శాతం అత్యంత నిరుపేదలకు ప్రపంచ ఆదాయంలోగల వాటా గత 30సం॥లలో 2.3 నుంచి 1.4శాతంకి పడిపోయింది. ఇదే సమయంలో 30శాతం సంపన్నుల ఆదాయం మొత్తం ప్రపంచ ఆదాయంలో 70నుంచి 85శాతానికి పెరిగింది. ప్రపంచంలోని బిలియనీర్ల సంఖ్య 1987లోని 145నుంచి 1994 లో 358 మందికి పెరిగింది. ప్రపంచంలోకెల్లా అతిపెద్దవైన 200 కార్పొరేషన్ల మొత్తం అమ్మకాలు 1982లోని 3 బిలియన్ డాలర్లనుండి 1992లో 5.8బిలియన్లకు గెంతేసింది. ప్రపంచ జి.డి.పిలో వాటి వాటా 24.2 నుండి 26.8శాతానికి ఎగబాకింది. ఆర్థికవ్యవస్థ మాంద్యానికి గురయివున్నపుడే ఇలా జరిగింది.

కొన్ని నిర్దిష్ట దేశాలను తీసుకుంటే ధనిక పేదల మధ్య అంతరం అమెరికాలో అత్యంత క్రూరంగా వున్నట్లుగా కనబడుతుంది. 1979-90 మధ్యన ఇరవై శాతం అత్యంత నిరుపేదల ఆదాయం భారీయెత్తున సరిపోగా ఇరవై శాతం ఉన్నత కుటుంబాల ఆదాయం గరిష్టంగా పెరిగింది. ఈ దశాబ్దంలో ఐదు శాతం ఉన్నత కుటుంబాల ఆదాయం 25.7 నుండి 1987కి 31 శాతానికి చేరింది. అట్లే కొద్దిమంది వ్యక్తుల చేతిలో విస్తార సంపద పోగుపడింది. 1989లో అత్యధిక సంపద గల ఒక శాతం మంది మొత్తం గృహ సంపదలో 39 శాతం మొత్తాన్ని అదుపుచేశారు. తదుపరి 19 శాతంమంది మరో 37 శాతాన్ని అదుపుచేశారు. మరోమాటలో చెప్పాలంటే అమెరికాలోని మొత్తం 76శాతం గృహసంపద ఉన్నత స్థానాల్లోని 20శాతం జనాభా చేతుల్లోనే వుండిపోయింది.

1996నాటికి ఆదాయ వ్యత్యాసాలు ఎంత తీవ్రస్థాయికి చేరాయంటే ఉన్నతస్థాయిలోని 5శాతం మంది సగటు నెలసరి కుటుంబ ఆదాయం 1,83,000డాలర్లు కాగా, దిగువున వున్న 20శాతం మందికి సగటున 8,000 డాలర్ల ఆదాయముంది.

కార్పొరేట్ ప్రపంచంకేసి చూస్తే పరిస్థితులు దిగ్భ్రాంతి గల్పిస్తాయి. జి.డి.పిలో లాభాల వాటా అమెరికాలో 1982నాటి 4.7నుండి 1995లో 8.4 శాతానికి పెరిగింది. ఇదేకాలంలో వేతనాల వాటా 5శాతం పడిపోయింది. గత 25సం॥లలో సగటున ఒక కంపెనీ ప్రధాన కార్యనిర్వాహకా వేతనం 35 రెట్లు పెరిగింది. అదే సగటు ఉత్పాదక కార్మికుడి వేతనంతో పోలిస్తే ఇది 120రెట్లు ఎక్కువ. 1000 అతిపెద్ద కార్పొరేషన్ల సి.ఇ.ఒల వార్షిక సగటు ఆదాయాలు 1992లో 3.8 మిలియన్ డాలర్ల (లేక నెలకు కోటి రూ॥ల చొప్పున) భారీ మొత్తానికి చేరాయి. అంతకుముందు సం॥రంతో పోలిస్తే ఇది 40శాతం ఎక్కువ.

200 ప్రథమశ్రేణి కార్పొరేషన్లలో 1990-95 మధ్యకాలంలో ఒక సి.ఇ.ఒ వేతనం 92శాతానికి పెర్గగా కార్పొరేట్ కంపెనీ లాభాలు 75% పెరిగాయి. కార్మికుల నెలసరి వేతనం 16శాతం మాత్రమే పెరిగింది. దీంతోపాటుగా ఉద్యోగాల్లోంచి తొలగింపబడిన కార్మికులసంఖ్య 39 శాతానికి పెరిగింది.

బ్రిటన్‌లో 1990లలో సంపద పంపిణీ దాదాపుగా 1890ల నాటి స్థాయికి తిరోగమించింది. ఇక్కడ 10శాతం సంపన్నులు మొత్తం సంపదలో 53శాతాన్ని సొంతం చేసుకున్నారు. 1977లో బ్రిటన్‌లోని 20శాతం సంపన్నుల ఆదాయం 20శాతం నిరుపేదల ఆదాయం కంటే 4రెట్లు పెరిగింది. 1991 నాటికిది 7రెట్లకు పెరిగింది.

రష్యాలో విస్తృతమైన దారిద్ర్యం మధ్యనే ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు గల కొద్దిమంది బడావ్యాపారులు ఇటీవలి సం॥లలో 300బిలియన్ల డాలర్ల భారీ మొత్తాన్ని విదేశీ బ్యాంకుల్లో దాచుకున్నారు. దీనికి తోడుగా వాణిజ్యంలో, నగర పారిశ్రామిక/ద్రవ్య కార్యకలాపాలలో అధికభాగం మాఫియా చేతుల్లోకి పోయింది. సోషలిజంకి బూర్జువా ప్రత్యామ్నాయం ఏదంటే ఇదే మరి.

ఇలా ప్రపంచ వ్యాప్తంగా ధనిక, పేదలమధ్య అంతరం మరింత విస్తృతమవుతూనే వుంది. వచ్చే దశాబ్దం ఒకవైపున ప్రపంచం మునుపెన్నడూ ఎరుగని భయానకమైన దారిద్ర్య పరిస్థితులను సృష్టించనుండగా మరోవైపున సంపద కేంద్రీకరణ ఏస్థాయికి చేరనున్నదంటే ఈనాటి పోగుపడిన సంపదను దానిముందు ఒక లెక్కలోకి కూడా రాదు. అటువంటి సామాజిక వ్యవస్థనుంచి ఏ న్యాయాన్ని ఆశించగలం?

## నాలుగవ భాగం

### నిరుద్యోగిత – మూలం, పరిష్కారం

పెట్టుబడిదారీ ఉత్పత్తియొక్క రిజర్వ్‌సైన్యం అయిన నిరుద్యోగిత పెట్టుబడిదారీ విధానం ప్రారంభం నుండే ఉనికిలోకి వచ్చింది. పెట్టుబడిదారీ వికాసదశలో అది తగ్గిపోతూ వుంటుంది. సంక్షోభకాలంలో అది పెరుగుతుంటుంది తప్ప అది వునికిలోంచి ఎన్నటికీ అదృశ్యం కాదు. ఇది పెట్టుబడిదారీ ఉత్పత్తి వ్యవస్థయొక్క అంతర్భాగం, వేతనాలను తగ్గించి తద్వారా లాభాలపంట పండించే ముఖ్యమైన రిజర్వ్‌సైన్యం. శ్రమ సరఫరా డిమాండును మించి వున్నంతవరకు శ్రమశక్తి ధర క్షీణిస్తూనే వుండగలదు. ఇతర ఏ సరకు విషయంలోవలెనే 'విలువ సూత్రం', మార్కెట్ అరాచకం శ్రమశక్తి విషయంలో కూడా వర్తిస్తుంది కదా!

నిరుద్యోగిత అనేది పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క పెడధోరణి కాదు. దానికి బదులుగా అది పెట్టుబడి సంచయనం కీలకాంశంగా వున్న పెట్టుబడిదారీ విధానపు మొట్టమొదటి దశనుండే వారసత్వంగా వుంటూంది. అంటే లాభాలు, పెట్టుబడులు, సేవింగ్‌లూ, ఆస్తిపర వర్గం సంబంధాలూ ఈ వ్యవస్థ దిశను నిర్దేశించి ఆధిపత్యం వహిస్తాయి. అధికారంలో వున్న ఆధిపత్య రాజకీయశక్తి మోనిటరిస్ట్‌లా, కీన్సియన్‌లా, సోషల్ డెమోక్రటిక్ లేదా రివిజనిస్టులా అన్న దానితో దానికి పనిలేదు. అంతిమ ఫలితం ఒకటిగానే వుంటుంది. చేపట్టబడే వివిధ పద్ధతులు సంక్షోభాన్ని తగ్గించడానికి, లేక దాని ప్రభావాన్ని పొడిగించడానికి మాత్రమే ప్రయత్నిస్తాయి. నిరుద్యోగితను తన ప్రధాన లక్షణాలలో ఒకటిగా కలిగిన పెట్టుబడిదారీ సంక్షోభం మార్పుకు గురికాలేదు.

ఉత్పత్తికి, వినియోగానికి మధ్య వైరుధ్యం అన్నది పెట్టుబడిదారీ విధానపు మౌలిక వైరుధ్యాన్ని (అంటే ఉత్పత్తి యొక్క సామాజిక స్వభావానికి దాని వినియోగపు వైయక్తిక స్వభావానికి మధ్య వైరుధ్యం) తనకుతానుగా వ్యక్తం చేసే ప్రముఖ రూపాలలో ఒకటి. పెట్టుబడిదారీ విధానపు రూపం అమెరికా లేక బ్రిటన్‌లలోవలే మొత్తంగా ప్రైవేటు స్వభావంతో కూడినదా లేక జర్మనీ, జపాన్‌లలో వలె పరస్పరం పూర్తిగా అల్లుకుపోయిన కార్పొరేట్ నిర్మాణాలలో కూడినదా అన్న అంశంతో నిమిత్తం లేదు. లేక మునుపటి సోవియట్ యూనియన్‌లోవలె ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానమూ లేక నేటి చైనా తరహా పెట్టుబడిదారీ విధానమా లేక స్కాండినేవియన్ దేశాల్లోవలె రెండింటి మిశ్రమ రూపమా లేక భారీస్థాయి జాతీయీకరణకు గురైన పరిశ్రమలున్న దేశాల తరహా అన్నదాంతో పనిలేదు. అతిచిన్న బూర్జువావర్గం సంపదను కూడగడుతున్నంతకాలం పెట్టుబడిదారీ సూత్రాలు పనిచేస్తూనే వుంటాయి. పెట్టుబడిదారీ వ్యవస్థతో అనుసంధానింపబడిన సంక్షోభం, నిరుద్యోగిత, ఇతర అన్ని చెడులూ కొనసాగుతూనే వుంటాయి. వివిధ వ్యవస్తలు దాని ప్రభావాన్ని తగ్గించవచ్చు లేక దాని ఆగమనాన్ని పొడిగించవచ్చు అంతే.

నిరుద్యోగ సమస్యకు సమాధానం సోషలిజంలోనే వుంది. ఇది మార్క్స్, ఎంగెల్స్ తదితర కార్మికవర్గ నేతలు బోధించిన శాస్త్రీయ ఆర్థిక సూత్రాల ప్రాతిపదికమీదే ఆధారపడిలేదు. అది చరిత్ర ద్వారా నిరూపించబడింది కూడా. 1917లో రష్యా, మరియు 1949లో చైనాలోనూ వునికిలోవున్న యుద్ధంలో చిన్నాభిన్నమైన, వెనుకబడినటువంటి ఆర్థిక వ్యవస్థలు నిరుద్యోగాన్ని పూర్తిగా నిర్మూలించగలిగాయి. ఈ రెండు దేశాలలో సోషలిస్ట్ వ్యవస్థ అమలులో వున్నంతవరకు నిరుద్యోగిగా వున్న వ్యక్తి ఒక్కడంటే ఒక్కరూ లేరు. బూర్జువా వ్యవస్థకు తిరిగి మరలటం అనేది వారి ఆర్థికరంగపు వైఫల్యంవల్ల జరగలేదు. కానీ రాజకీయ స్థాయిలోనే వారు విఫలమయినారు. కమ్యూనిజానికి పరివర్తనాదశ అయిన సోషలిస్ట్ వ్యవస్థ లోపలే పుట్టుకొచ్చిన నూతన బూర్జువాల దాడికి ఎదురు నిలబడటంలోనూ, ప్రపంచ సామ్రాజ్యవాదాన్ని నాశనం చేయటంలో అస్థిరత్వానికి గురిచేయటంలో వారు తమనుతాము నిరూపించుకోలేక పోయారు. 'సోషలిజం వైఫల్యం' ముసుగుకింద సత్యాన్ని దాచిపెడుతూ, ఆ దేశాల తాత్కాలిక వెనుకంజను ఆర్థిక వ్యవస్థ వైఫల్యంగా చిత్రిస్తున్న నేటి బూర్జువా వర్గకులీనులు ద్వారా పై వాస్తవం మరుగునుంచ బడుతోంది.

అయితే వారి సొంత అంచనాలబట్టి చూసినా పెట్టుబడిదారీ సంక్షోభం భారీస్థాయి సంక్షోభం వైపుగా నడుస్తున్నది. ఇప్పటికే 1930ల నాటి మహామాంద్యం స్థాయికి చేరుకున్న నిరుద్యోగిత ఈ శతాబ్దంలో మున్నెన్నడూ ఎరుగనంత స్థాయికి చేరుకుంటోందని వారు అంగీకరించక తప్పటం లేదు. ఈ ముంచుకొస్తున్న సర్వ విధ్వంసానికి వారివద్ద సమాధానాలు లేవు. అయితే సమాధానాన్ని చూడాలని ఎవరయినా తలుస్తుంటే అది 'సోషలిజం'లో మాత్రమే కన్పడుతుంది..

---

## 19వ పేజి తరువాయి.....

ప్రశంసించడం, భారత నేపాల్ దేశాల్లో జరుగుతున్న అదే విధమైన పోరాటాలను విమర్శించడం, రాజకీయ ప్రాధాన్యత గల కొన్ని అంతర్జాతీయ అంశాలపై సరైన వైఖరిని చేపట్టడం, భారతీయ విప్లవ నిర్దిష్ట ఆచరణకు అన్వయించేటపుడు విప్లవ సిద్ధాంతాన్ని వక్రీకరించడం, యివన్నీ మరింతగా కొనసాగుతున్నాయి. విప్లవంవైపా, లేక దీనికి వ్యతిరేకంగా ఏ వైపున నిలబడాలన్నది అది తేల్చుకుని తీరాలి.

ఆలస్యంగానే, ప్రత్యేకించి 1996 నుండి అది మితవాదానికి దగ్గరగా దారి మళ్ళించింది. అయితే వివిధ రాష్ట్రాల విప్లవకర సాంస్కృతిక సంస్థల ఐక్యవేదిక అయిన AILRC వంటి సంస్థలలో యిప్పటికీ భాగమయ్యే వుంది. సి.పి.ఐ. (ఎమ్.ఎల్) రెడ్‌ఫ్లాగ్ విప్లవ క్యాంపులో తన బంధాన్ని బలోపేతం చేసుకుని రివిజనిస్టులతో కొత్తగా అది కనిపెట్టిన పాత్రను రద్దుపర్చుకుంటే భారత ప్రజాస్వామిక విప్లవంలో యిప్పటికీ అది ఒక ముఖ్యమైన పాత్రను వహించగలదు. కాని అది మితవాద మార్గాన్నే కొనసాగిస్తే దానికి భవిష్యత్తు లేదు. అలా జరగదని, విప్లవపక్షంవైపు అది తిరిగి వస్తుందని మనం ఆశిద్దాం.

**రాజకీయ చర్చ**

# సి.పి.ఐ. (యం.యల్) రెడ్‌ఫ్లాగ్ – మితవాదానికి దారి మళ్ళింపు

మార్క్సిస్టు తత్వశాస్త్రపు అత్యంత విశిష్టాంశాలలో ఒకటేమిటంటే ఆచరణలో దానికున్న సంబంధమే. సిద్ధాంతాన్ని ఆచరణ నుంచి విడగొట్టాక మిగిలేది జీవంలేని పిడివాదమే. దీనికి తోడుగా మార్క్సిస్ట్ మహోపాధ్యాయులందరూ నొక్కిచెప్పినట్లుగా సిద్ధాంతం మొత్తంగా సంక్లిష్ట విప్లవాచరణలో నిగ్గుదేలి తీరాల్సిందే.

భారతదేశంలో మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానానికి నిబద్ధమైన గ్రూపులు చాలానే వున్నాయి.(ఇప్పుడు వీటి సంఖ్య చాలా వరకు తగ్గిపోయింది) కాని వాటి ఆచరణ విప్లవంతో ఏ విధంగానూ సంబంధం లేకుండా వుంది. ఈ గ్రూపులలో కొన్ని ఇప్పుడు వాటి రాజకీయ పంథాలో బహిరంగంగానే రివిజనిస్టు వైఖరిని చేపట్టాయి. తక్కినవి కొద్దిమేరకు విప్లవకర వైఖరులను ప్రదర్శించటం కొనసాగిస్తూన్నాయి. అయితే వారి ఆచరణ మటుకు విప్లవం నుండి మరింత, మరింతగా వైదొలగి పోతూనే వుంది. ఉదాహరణకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా, ప్రాంతాలవారీగా అధికారాన్ని కైవసం చేసుకోవటం, సాయుధ పోరాటం వగైరా వాటి పక్షాన్నే నిలబడుతున్నామని పలు యం.యల్. గ్రూపులు ప్రకటించుకుంటున్నాయి. కాని వాటి ప్రస్తుత ఆచరణ మటుకు (ఈ విషయానికొస్తే గడచిన రెండు దశాబ్దాల నుండి కూడా) ఈ గ్రూపుల సుదీర్ఘ ప్రకటనలతో ఏవిధంగానూ ముడిపడటం లేదు. తమ ప్రస్తుత (లేక గత) ఆచరణ సాయుధపోరాట సన్నాహక క్రమంతో ఎలా ముడిపడివున్నదో లేక దోహదపడుతున్నదో అవి చెప్పటం లేదు. రాత్రింబవళ్ళూ పాక్షిక పోరాటాలను కొనసాగిస్తూ (చాలా వరకూ లీగల్ చట్రంలోనే), దానికి కొద్ది మాత్రం విప్లవ ప్రచారాన్ని జత చేస్తూ, ఒకటీ అరా పత్రికలను తీసుకొస్తూ' ఎక్కడి గొంగళి అక్కడే' అన్న చందంగా వున్న పోరాటాలను దశాబ్దాలుగా కొనసాగిస్తున్నాయి. రాజ్యంతో ఏదైనా సంఘర్షణ ఏర్పడితే వెంటనే ఈ గ్రూపులు వెనకడుగేస్తున్నాయి. సాయుధ పోరాటాన్ని ప్రారంభించే సమస్యగానీ, చివరకు దానిని వృద్ధి చేసేందుకై కనీస ధృక్పథంగానీ వాటి ఎజెండాలోనే లేవు. చాలా గ్రూపులయితే వీటిని శాశ్వతంగా వాయిదావేశాయి. అయినప్పటికీ ఇవి విప్లవ సూత్రీకరణలన్నింటికీ తాము కట్టుబడి వుంటున్నట్లుగా డంకా భజాయిస్తూనే వున్నాయి.

అందుకని పలు యం.యల్. గ్రూపుల విప్లవ నిబద్ధతకి సంబంధించిన నిగ్గు, అవి చాటి చెప్పకుంటున్న సిద్ధాంతంలో మాత్రమే తేలదు. వాటి వాస్తవాచరణే దానికి గీటురాయి. మావో చెప్పినట్లుగా ''సత్యానికి గీటురాయి సామాజికాచరణ మాత్రమే. గతితార్కిక, భౌతికవాద జ్ఞానసిద్ధాంతంలోని ప్రాథమిక, ప్రధాన దక్పథం ఆచరణ దృక్పథమే''. అంతే కానీ అమూర్తసిద్ధాంతాలు కావు.

ఇప్పుడు, దేశంలోపలి ఆర్థిక, రాజకీయ సంక్షోభం తీవ్రతరమవు తున్నందువల్ల, వర్గపోరాటం కూడా పదునెక్కుతోంది. దాంతో విప్లవానికీ ప్రతీఘాతక విప్లవానికీ మధ్య విభజన రేఖలు స్పష్టమవుతున్నాయి. మార్క్సిజానికి, రివిజనిజానికి మధ్య గీత మరింత విలక్షణంగా మారుతోంది. ప్రత్యేకించి స్పష్టత, తీవ్రత (ఇంటెన్సిటీ) రెండింటిలోనూ నిజమైన విప్లవకర శక్తుల పెరుగుదలతో వివిధ (యం.యల్) గ్రూపులు ముసుగుల్లోంచి బయటపడాల్సి వస్తోంది. నడుస్తున్న విప్లవ క్రమం పక్షానగానీ లేక దానికి వ్యతిరేకంగా గానీ ఖచ్చితంగా ఒక వైఖరిని చేపట్టేలా వాటిపై ఒత్తిడి పెరిగింది.

తొలిదశల్లో అటువంటి సజీవ విప్లవకరశక్తి ఉనికిలో లేనపుడు అనేక కుహనా విప్లవకారులు, గిరిగీసి కూచునేవారు (fence-sitters). పడకకుర్చీ విప్లవకారులు బలపడుతుండేవాళ్ళు, బహుముఖాలుగా విస్తరించేవారు. అప్పట్లో నిజమైన విప్లవకారులు ఇంకా చిన్న శక్తిగానే వుండి, ఆనాటి వారి ఆచరణ వారి దృక్పథాన్ని తగినంతగా రుజువు చేయలేనిరీతిగా వుండేది. ప్రత్యేకించి 1972లో తీవ్రమైన ఎదురుదెబ్బ తర్వాత ఈ పరిస్థితి వుండేది. అందుచేత అప్పట్లో వాదనలన్నవి ఎలాంటి అంతిమ నిర్ధారణలూ జరగని అంతంలేని చర్చలుగా ప్రతిఫలించేవి. ఏదేమైనప్పటికీ ఇప్పుడు సి.పి.ఐ. (యం.యల్) (పీపుల్స్‌వార్), సి.పి.ఐ. (యం.యల్), పి.యు. యం.సి.సి. పార్టీల ఆధ్వర్యంలో నిజమైన విప్లవకర శక్తుల పెరుగుదలతో నడుస్తున్న ఆచరణపైనే సమస్త పరీక్ష ఆధారపడివుంది. ఈ నిజమైన విప్లవకర శక్తులను బలపర్చాలా, వారితో పొత్తుగట్టాలా, వారిలో భాగం కావాలా, వారిని వ్యతిరేకించాలా అన్న అంశంలో వైఖరిని చేపట్టడంపై అన్ని గ్రూపులూ ఒత్తిడికి గురయినాయి. ఇతర (యం.యల్) గ్రూపులన్నీ ప్రస్తుతం ఈ సందిగ్ధావస్థలోనే పడిపోయాయి.

సి.పి.ఐ. (యం.యల్), రెడ్‌ఫ్లాగ్ కూడా ఈ కోవకు చెందిందే. విప్లవ సిద్ధాంతం యొక్క పరిశుద్ధ ప్రామాణిక కర్తగా వుంటున్నానని అది నిత్యం ప్రకటించుకుంటున్నప్పటికీ, దాని ఆచరణ మాత్రం దాని ప్రకటనలకు తగినట్లుగా లేదు. నిజానికి వీటి మధ్య అంతరం విస్తృతమవుతున్నది. ఈ మధ్య కాలంలో దాని పత్రికలలో వ్యాసాల పరంపరలో విప్లవ శక్తులపై దాడిచేసే లక్ష్యాన్ని అది చేపట్టింది. యం.యల్. శక్తుల మధ్య నిజాయితీ పూర్వకమైన, లోతైన చర్చలన్నవి ఎవరి అవగాహననయినా పెంచడానికి తోడ్పడతాయి కాబట్టి వాటిని ఆహ్వానించాల్సిందే. అయితే ప్రస్తుత దాడుల వెల్లువ (జాతుల సమస్య పైన ఒక వ్యాసాన్ని మినహాయిస్తే) మరింతగా బురదజల్లే రూపంలోనూ, ముద్రలతోనూ వుంటున్నది. లిన్‌పియావో వాదం, వామపక్ష ఒంటెత్తువాదం (ఎన్నికల) బహిష్కరణవాదం, ఉగ్రవాదం, మిలిటెంట్ ఆర్థికవాదం వంటి ఆరోపణలు ఈ వ్యాసాల పొడవునా గుమ్మరించబడినాయి. ఈ ఆరోపణలను సమర్థించుకునేందుకుగానూ కనీస సాక్ష్యాన్ని

అందజేయటంగానీ, సీరియస్ వాదనలను చేయటంకాని జరగకుండానే ఈ తతంగమంతా జరుగుతోంది. కొద్ది సం॥లకు ముందు సైతం సి.పి.ఐ. (యం.యల్) రెడ్‌ఫ్లాగ్ గ్రూపు, సి.పి.ఐ. (యం.యల్) (పీపుల్స్‌వార్) మిలిటెంట్ చర్యలను బహిరంగంగా బలపర్చటం చూస్తే ఇది మరింతగా ఆశ్చర్యాన్నే గొల్పిస్తుంది. ఈ ఆకస్మిక దాడులకు కారణం గురించి మరింత లోతుకు పోయి, సి.పి.ఐ. (యం.యల్) రెడ్‌ఫ్లాగ్ పంథాలో వచ్చిన క్రమానుగత మార్పులతో దీన్ని ముడి పెట్టడం తప్పవుతుంది. ప్రత్యేకించి 1996 ప్రారంభంనుండే ఈ దాడులు మరింతగా పెరిగాయి. ఈ కాలంలోనే ఇది సి.పి.ఐ. (యం.యల్) లిబరేషన్ వంటి రివిజనిస్టు గ్రూపులపై దాడి చేయటం నుండి వాటితో పొత్తు కలిసేందుకై 180 డిగ్రీల కోణంలో స్థానం మార్చుకుంది.

ఈ కమాన్ని అర్ధంచేసుకోడానికై సి.పి.ఐ. (ఎమ్.ఎల్) రెడ్‌ఫ్లాగ్ మారిన అవగాహనలను నిశితంగా పరిశీలిద్దాం. దాని సొంత పత్రికలైన 'రెడ్‌స్టార్', 'రెడ్‌ఫ్లాగ్'లలోని కాలమ్‌ల పొడవునా యిది పతిఫలించింది. వక్రీకరించారనే ఆరోపణలకు గురవుతామన్న భీతిచేత, విసుగెత్తించే అవకాశమున్నప్పటికీ, యీ పత్రికల నుండి ఉల్లేఖనలను సుదీర్ఘంగానే ఉదహరిస్తున్నాం. అప్పుడే విప్లవకారులపై యీ సరికొత్త దాడులు చిత్తశుద్ధితోకూడిన విమర్శో లేక పచ్చి అవకాశవాదంతో కూడుకున్నవో పాఠకులు తమకు తామే తేల్చుకోగలరు.

సి.పి.ఐ. (ఎమ్.ఎల్) రెడ్‌ఫ్లాగ్ గూపు రచనలను విశ్లేషిస్తే గత దశాబ్ది కాలంలో దాని దృక్పథం రెండు ప్రధాన మార్పులకు గురైందని తెలుస్తుంది. పతి మార్పూ ఆ పార్టీని మరింత మితవాదంలోకి నెట్టింది. 'రెడ్‌స్టార్' ప తికపై విశ్లేషణ ద్వారా గత దశాబ్ది కాలంగా ఆ పార్టీ మారిన అవగాహనలను దాదాపుగా మూడు దశలుగా మనం విభజంచగలం.

1987లో 'రెడ్‌స్టార్' ప తిక పారంభం నుండి 1992 చివరి వరకు గల తొలి దశలో యీ గూపు సి.పి.ఐ. (ఎమ్.ఎల్) పీపుల్స్‌వార్‌ని దృఢంగా బలపర్చి అదే స్థాయిలో సి.పి.ఐ. (ఎమ్.ఎల్) లిబరేషన్‌పై రివిజనిస్టుగా వుంటుందంటూ దాడిచేసింది.

రెండవ దశలో డిసెంబరు 1993 సంచిక నుండి అది మన పార్టీపై ఆకస్మికంగా దాడికి దిగింది. (దీనికి ముందు ఒక సంవత్సర కాలం పాటు 'పీపుల్స్‌వార్' కార్యకలాపాలపై అది పూర్తిగా మౌనం వహించిదనుకోండి). దాని నూతన వైఖరికి యిది ప్రారంభసూచిక. 1993-95 మధ్య మూడు సం॥లలో ముగిసిన దాని రెండవ దశలో, సి.పి.ఐ. (ఎమ్.ఎల్) లిబరేషన్‌పై అది సాగించిన తీవ్రమైన దాడులకు మన పార్టీపై చేసిన మృదువైన, ముసుగురూపంలోని దాడులు కూడా తోడైనాయి. ఈ దశలో పీపుల్స్‌వార్‌ని బలపర్చడం నుండి, యిపుడు పీపుల్స్‌వార్ వామపక్ష ఒంటెత్తువాదంగా చెప్పబడుతున్నదానిపైనా, సి.పి.ఐ. ఎమ్.ఎల్ లిబరేషన్ మితవాద రివిజనిజంపైనా పోరాడే వైఖరిని అది చేపట్టింది. ఆ విధంగా సరైన మార్క్సిస్టు పంథాని తాను ఎత్తిపడుతున్నట్లుగా అది పకటించుకుంది.

1996 మొదటి నుండి మొదలైన మూడవ దశలో దాని వైఖరిలో మరొక మార్పు జరిగింది. అంతకుముందు విప్లవకారులపైని మృదువైన, ముసుగురూపంలోని దాడులు యిప్పుడు దూకుడు స్వభావంలోకి మారాయి. పీపుల్స్‌వార్‌పైనే కాదు, నేపాలీ మావోయిస్టులమీదా, ఏ.ఐ.పి.ఆర్.ఎఫ్. మీదా కూడా వరుస దాడులు మొదలైనాయి. అదే సమయంలో లిబరేషన్ గూపుపై వున్నట్లుండి మౌనం వహించడంకూడా జరిగింది. జనవరి 1996 నుంచయితే అప్పటివరకూ పెనుదాడులపాలైన లిబరేషన్ గూపుతో పాటుగా పలు రివిజనిస్టు సంస్థలతో నూతన పొత్తులకు అది సిద్ధమైంది. ఈ దశలో అది తన 'వామపక్ష' పదజాలాన్ని ఓమేరకు కొనసాగిస్తూనే రివిజనిస్టు శిబిరంలోకి పోవడానికి ప్రమాదకరంగా చేరువైంది.

ఇప్పుడు 'రెడ్‌స్టార్' పత్రికను పరిశీలించడం ద్వారా రెడ్‌ఫ్లాగ్ గ్రూపు మూడు దశలను చూద్దాం. ఈ పత్రిక 'కమ్యూనిస్టు విప్లవకారుల వేదిక'గా చెప్పబడుతున్నప్పటికీ అంతకుమించి అది రెడ్‌ఫ్లాగ్ గ్రూపు అధికార పత్రికగానే వుంది.

ఈ చర్చ మూడు భాగాలుగా విభజింపబడుతుంది. మొదటి భాగం, దాని పత్రికలో పతిఫలించిన రీతిలో రెడ్‌ఫ్లాగ్ గ్రూపు మారుతున్న ధోరణులను వివరిస్తుంది. రెండవ భాగం, అంతర్జాతీయ స్థాయిలో దాని అవకాశవాద దృక్పథాన్ని వివరిస్తుంది. ఇక మూడవ భాగం, దాని ప్రధానమైన రాజకీయ, సంస్థాగత వైఖరులలో కొన్నింటిని క్లుప్తంగా పరామర్శిస్తుంది.

## మొదటి భాగం

### సి.పి.ఐ. (ఎమ్.ఎల్.) రెడ్‌ఫ్లాగ్ మారుతున్న ధోరణులు

### 1987–1992 దశ : పాథమికంగా విప్లవధోరణితో నిలబడడం

తన మొట్టమొదటి సంచికలోనే (డిసెంబరు 1987) రెడ్‌స్టార్, ''రాజ్య బీభత్సానికి వ్యతిరేకంగా ఎదురుదెబ్బతీసిన ఆం ధ విప్లవకారులు'' అనే పేరుగల వ్యాసం యిద్దరు పోలీసు ఉన్నతాధికారులను మనం ఖతంచేయడాన్ని పేర్కొంటూ యిలా చెప్పింది : ''ఈ యిద్దరు అధి కారులను అమరులుగా చింతించే పయత్నాలను పజలు నమ్మరుగాక నమ్మరు. ఈ రాక్షసులను నిర్మూలించాలని పజలు కోరుతున్నారు. అలాగే జరిగింది''.

తర్వాత సంచిక (జనవరి 1988) ఐ.ఏ.ఎస్. అధికారులను పీపుల్స్‌వార్ కిడ్నాప్ చేయడాన్ని మరింత బలంగా ఎత్తిపడుతూ మద్దతును పొడిగించింది.' సి.పి.ఐ. (ఎమ్.ఎల్.) పీపుల్స్‌వార్ వీరోచిత చర్య' అనే పేరు గల వ్యాసంలో ఆ పత్రిక యిలా చెప్పింది ''కొద్దిరోజుల కితం అరెస్టుచేయబడిన ఏడుగురు కామ్రేడ్స్ విడుదలని డిమాండుచేస్తూ కమ్యూనిస్టు విప్లవకారులు డిసెంబరు 27న ఎనిమిది మంది ఐ.ఏ.ఎస్. అధికారులను నిర్బంధించారు. ఈ శత్రుదాడిని మరింత దృఢంగా తిప్పికొట్టేందుకుగాను తమ శక్తులను కమ్యూనిస్టు విప్లవకారులు పునర్నిర్మిస్తూన్నపుడు, ఆంధ్ర పదేశ్‌లోని

విప్లవపోరాటాల పట్ల సంఘీభావం పకటించడం, కేం ద, రాష్ట్రపభుత్వాల నిర్బంధ పద్ధతులను వ్యతిరేకించేందుకై క్యాంపెయిన్లు నిర్వహించడం, విప్లవ గ్రూపులన్నింటి బాధ్యత''.

అదే సంచికలో 'రెడ్‌స్టార్' పత్రిక ఆంధ్ర, బీహార్ విప్లవోద్యమాలతో సంఘీభావానికై ఉద్వేగంతో పిలుపిచ్చింది. 'ఐక్యత గురించి' అనే సంపాదకీయ వ్యాసంలో అది యిలా చెప్పింది ''ఇప్పుడు ఆంధ్ర, బీహార్‌లలోని విప్లవకారులు రాజ్యాన్నే సవాలుచేస్తూ సరిగ్గా నూతన సంవత్సర ఉషోదయాన్నే మనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అని తెలిపినపుడు యీ విప్లవకారులకు మద్దత్తు తెలుపుతూ దేశవ్యాప్త సంఘీభావ క్యాంపెయిన్‌ని ఏర్పర్చడంలో మనం మరోసారి విఫలమయ్యాం''.

ఇటువంటి మద్దత్తు తెలిపే వ్యాసాలు రెడ్‌స్టార్ కాలమ్‌లలో కొనసాగాయి. 1988 సెప్టెంబరు సంచికలో 'ఆంధ్రలో కమ్యూనిస్టు విప్లవకారుల వీరోచిత పతిఘటన' అనే పేరు గల వ్యాసం వచ్చింది. నవంబరు, 1990 సంచిక ఏ.ఐ.ఎల్.ఆర్.సి. కాన్ఫరెన్సుని 'ఐక్యతా దిశలో మరొక అడుగు' అంటూ పశంసించింది. 1992 ఫి బ్రవరి, జూన్ సంచికలు ఆంధ్రలో రాజ్య బీభత్సంపై విరుచుకుపడగా, జులై సంచిక పీపుల్స్‌వార్, దాని పజాసంఘాలపై నిషేధానికి వ్యతిరేకంగా పజా సమీకరణకు పిలుపిచ్చింది. ''పీపుల్స్‌వార్ పార్టీపై నిషేధానికి వ్యతిరేకంగా సి.పి.ఐ. (ఎమ్.ఎల్.) రెడ్‌ఫ్లాగ్ జూన్ 2న కలకత్తాలో ఒక పదర్శనను ఏర్పర్చిందంటూ 'రెడ్‌స్టార్' పత్రిక జూన్ 1992 సంచిక నివేదించింది.

అయితే యీ వ్యాసం తర్వాత, పీపుల్స్‌వార్ పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉద్యమానికి అంతవరకూ పకటిస్తూ వచ్చిన మద్దత్తు మొత్తంగా వున్నట్లుండి ముగింపుకొచ్చింది. ఒక సంవత్సరంపాటు పూర్తిగా మౌనమే రాజ్యమేలింది. ఈ ఆకస్మిక మార్పుకు 'రెడ్‌స్టార్' పత్రిక ఎలాంటి కారణాన్ని చూపించలేదు.

అయితే యీ మొత్తం దశ పొడవునా రెడ్‌ఫ్లాగ్ గ్రూపు సి.పి.ఐ. (ఎమ్.ఎల్.) లిబరేషన్ రివిజనిజానికి వ్యతిరేకంగా దృఢమైన వైఖరిని అవలంబించింది. 1988 మే-జూన్ సంచికలోనే 'మితవాద అవకాశవాద ధోరణికి వ్యతిరేకంగా పోరాటాన్ని తీవ్రతరం చేయండి' అనే పేరు గల వ్యాసంలో 'రెడ్‌స్టార్' యిలా పేర్కొంది. దాని అంతర్జాతీయ అవగాహనతో పాటు భారతదేశంలో నూతన పజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేయడానికై వ్యూహం-ఎత్తుగడల గురించిన వైఖరితో సహా యీ మొత్తం మార్పులన్నీ లిబరేషన్ గ్రూపుని మార్చివేశాయి. క్లుప్తంగా చెప్పాలంటే, సి.పి.ఐ. (ఎమ్.ఎల్) గ్రూపు నుండి సి.పి.ఐ. (ఎమ్) గ్రూపుగా దాన్ని మార్చివేశాయి.

ఇక 1988 డిసెంబరు సంచికలో ఎమ్.ఎల్. మార్గంలోని అన్ని పెడధోరణులపై పోరాడాల్సిన అవసరం గురించి చెబ్తూ 'రెడ్‌స్టార్' యిలా పేర్కొంది : ''మన విప్లవోద్యమంలోని కొన్ని మునుపటి విభాగాలు దిగజారిపోయి పజలమధ్య గందరగోళపు బీజాలు నాటేందుకు పయత్నిస్తున్నపుడు, పెడధోరణులకు వ్యతిరేకంగా పోరాడేటటువంటి పయత్నాలకు మరింత పాముఖ్యత వుంది. వారిలో ఒకరైన కానూసన్యాల్, అతని సహచరులు (వీళ్ళ సి.ఓ.ఐ. (ఎమ్.ఎల్) గ్రూపు ఈరోజు రెడ్‌ఫ్లాగ్ పొత్తు గ్రూపులలో ఒకటిగా వుంది) వి.పి. సింగ్‌తో బహిరంగంగా కుమ్మక్కై పాలకవర్గ రాజకీయాల వెనకంటే నడిచేందుకుగాను దిగజారిపోయారు. వినోద్‌మిశ్రా ఆధ్వర్యంలోని మరొక సెక్షన్ సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదానికి సిగ్గూ శరమూ లేని సమర్ధకులైనారు''.

పై గ్రూపులపై అటువంటి స్థిరమైన దాడుల తర్వాత, రెడ్‌ఫ్లాగ్ గ్రూపు యిప్పుడు వాటినే రాజకీయ మి త్రుల్గా ఎలా కనుగొనిందో అర్ధంచేసుకోవడమే కష్టం. అయితే ఆనాడు మాత్రం యీ గ్రూపులపై మరింత బలంగా అది దాడి జరిపింది. 1989 జూలై-ఆగస్టు రెడ్‌స్టార్ సంచిక యిలా పేర్కొంది. ''సామ్రాజ్యవాదులు, వారి తొత్తులు మార్క్సిజం మౌలిక సూత్రాలమీదే ఉన్మాదపు దాడులతో విరుచుకుపడుతున్నప్పుడు, వినోద్‌మిశ్రా, కానూసన్యాల్ వంటి రివిజనిస్టు పంథాకి నూతనంగా పరివర్తన చెందినవారితో సహా రకరకాల రివిజనిస్టులు దోహపూరితంగా విప్లవమార్గం నుండి పక్కదోవ పట్టిస్తున్నప్పుడు ఈ సందర్భంలో మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానాన్ని ఎత్తిపట్టేందుకు, రివిజనిజాన్ని ఎండగట్టి తోసిపుచ్చేందుకు ఎమ్.ఎల్. శక్తులు ముందుకువచ్చి తీరాలి'.

ఇదే వినోద్‌మిశ్రా కానుసన్యాల్‌లతో ఒక పరిమిత రాజకీయ (సామ్రాజ్యవాద వ్యతిరేక) కార్యక్రమం మీద మాత్రమే తాను పొత్తు కుదుర్చుకున్నట్లుగా రెడ్‌ఫ్లాగ్ గ్రూపు ఇపుడు ప్రకటించవచ్చు. కాని 'ప్రజలను ద్రోహపూరితంగా పక్కదోవపట్టిస్తున్న' 'సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదాన్ని సిగ్గులేకుండా సమర్తిస్తున్న' ఇదే గ్రూపులు ఎప్పుడయినా సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రగతిశీల పాత్రను పోషించాయా? లెనిన్ చెప్పినట్లుగా వీళ్ళు తమ కుహనా విప్లవ వాగాడంబరంతో పాలకవర్గాలపై దాడిని ఉపశమింపచేయగల ఒకే ఒక పాత్ర కలిగివున్న కార్మిక వర్గవుద్యమం లోపలి బూర్జువా ఏజెంట్లు కారా? ఖచ్చితంగా, రివిజనిస్టుల ఏ రాజకీయ వేదిక అయినా శత్రువుకు వ్యతిరేకంగా దాడులను తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడుతుంది: పాలకులకూ, వారి తొత్తులకూ వ్యతిరేకంగా వున్న ప్రజల ఆగ్రహాన్ని ప్రమాదరహితంగా విడుదల చేసే రక్షణ కవాటంగా అది పని చేస్తుంది.

ఏదేమైనా రెడ్‌ఫ్లాగ్ గ్రూపుకి ఇది బాగానే తెలిసిన విషయమే. సెప్టెంబర్ 90 రెడ్‌ఫ్లాగ్ సంచికలో వారు దీన్నే మరింతగా ఇలా వివరించారు. '' వినోద్‌మిశ్రా నడుపుతున్న రివిజనిస్టు సంస్థ ఇటీవలి చరిత్రను పరిశీలించిన ఎవరికయినా, దాంట్లో నుండి చిన్న యెల్‌ట్సిన్ల(రష్యా అధ్యక్షుడు) గుంపు పుట్టుకు వస్తే అదేమంత ఆశ్యర్యాన్ని కల్గించదు. ఈ రోజు అటువంటి విద్రోహులను బట్టబయలు చేసే ఏకాకుల్ని చేయడం యం.యల్. శక్తుల తక్షణ కర్తవ్యంగా మారివుంది...'' ఈ రివిజనిస్టుల వర్గస్వభావం పట్ల అప్రమత్తంగా వుండి కూడా అయిదేళ్ళ తర్వాత 'అటువంటి విద్రోహులను ఎండగట్టి ఏకాకులను చేయడానికి బదులుగా రెడ్‌ఫ్లాగ్‌గ్రూపు ఆ ద్రోహులతోనే పొత్తుకు దిగుతున్నది మరి!!

అయితే ఈ 1987-92 దశ మొత్తంగా రెడ్‌ఫ్లాగ్ రివిజనిస్టు

వినోద్‌మిశ్రా గ్రూపుకి వ్యతిరేకంగా దృఢమైన వైఖరినే చేపట్టింది. 1992 జనవరి 'రెడ్‌స్టార్' సంచికలో ఆ పార్టీ కార్యదర్శి కె.యన్. రామచంద్రన్ రాసిన ఓ వ్యాసంలో ఇండియన్ పీపుల్స్‌ఫ్రంట్ (లిబరేషన్ గ్రూపు ప్రజాసంఘం)ని ''పాలక వర్గాల ప్రత్యామ్నాయాల్లో'' పూర్తిగా భాగమైపోయిన దానిగా ఉదహరించాడు. ముగించాలంటే, ఈ తొలిదశలో 'రెడ్‌ఫ్లాగ్' ఎం.ఎల్.గ్రూపులకు సంబంధించి, 'పీపుల్స్‌వార్' కార్యచరణను బలపర్చి, ఒక పచ్చి రివిజనిస్టు సంస్థగా 'లిబరేషన్' గ్రూపును ఎదుర్కో-వటంలోనూ ప్రాథమికంగా సరైన వైఖరిని అవలంబించింది. భారతదేశంలోని ఎం.ఎల్. ఉద్యమం లోపల విప్లవకర ధోరణి వైపే ఇది ప్రాథమికంగా నిలబడింది.

### 1993 – 95 దశ: మితవాదానికి మళ్ళింపు

పీపుల్స్‌వార్ కార్యకలాపాలపై ఒకటిన్నర సం॥రాల పెనునిశ్శబ్దం 1993 డిసెంబర్ రెడ్‌ఫ్లాగ్ సంచికలో ఊహాత్మకమైన క్రూరమైన దాడితో వున్నట్లుండి భగ్నమైంది. ఆ సంచికలో ఎన్నికల ప్రచారం మీద ఒక వ్యాసంలో 'రెడ్‌ఫ్లాగ్' పత్రిక ఇలా నివేదించింది.'' 'పార్లమెంటరీ భ్రమలన్నింటీ నుండి వైదొలగి, ఒక విప్లవకర ప్రత్యామ్నాయంకై నడుం కట్టేందుకుగానూ' మధ్యప్రదేశ్ రాష్ట్ర యూనిట్ ఒక మంచి క్యాంపెయిన్‌ని ప్రారంభించింది 'రెడ్‌ఫ్లాగ్' పార్టీ యొక్క- ఈ సూత్రబద్ధ విప్లవకరవైఖరి పలుప్రాంతాల్లో క్రియాశీల చర్చను రేకెత్తించగా సి.పి.ఐ. అభ్యర్థికి వోటు వేయాలని ప్రజలను పిలుపిస్తూ దక్షిణ బస్తర్ జిల్లాలోని 'పీపుల్స్‌వార్' కి చెందిన కొన్ని దళాలు చేపట్టిన అవకాశవాద వైఖరి వారి రాజకీయ దిగజారుడు తనం స్థాయిని రాజకీయ దిగజారుడు తనం కలదిగా ముద్రవేసే స్థానానికి అది వున్నట్లుండి గెంతేసింది. అదికూడా ఎన్నికలలో పి.డబ్ల్యుకి చెందిన 'కొన్ని దళాలు' సి.పి.ఐ. పార్టీని బలపరుస్తున్నాయన్న కల్పితమైన రిపోర్టును ఆధారంగా చేసుకొన్నదే.

పీపుల్స్‌వార్ పార్టీ ఎల్లవేళలా ఎన్నికలను బహిష్క-రిస్తూ వచ్చిందన్నది జగమెరిగిన సత్యం. నిజానికి ఒక తప్పుడు రిపోర్టును అచ్చేసి ఈ ఊహాకల్పన ప్రాతిపదికన 'రాజకీయ దిగజారుడుతనం' గురించి 'పీపుల్స్‌వార్'ని నిందించినప్పటికీ. ఆ తర్వాత 'ఎన్నికల బహిష్క-రణవాదం' పై మమ్మల్నే తిట్టి పోసిన రెడ్‌ఫ్లాగ్ కి కూడా ఈ విషయం బాగానే తెలుసు 'రెడ్‌ఫ్లాగ్' గ్రూపు ఎందుకని అలాంటి హీనస్థాయి పద్ధతులను అవలంబిస్తున్నట్లు? 1993లో మధ్యప్రదేశ్‌లో వారి సొంత పార్టీ యూనిట్‌లో జరిగిన సంఘటనలను పరిశీలించినట్లయితే ఇందుకు కారణమేమిటో అర్థంచేసుకోవటం కష్టసాధ్యమేంకాదు. వారికేడర్లను సంపూర్ణంగా చట్టబద్ధ పద్ధతులకే పరిమితం చేసిన 'రెడ్‌ఫ్లాగ్' నాయకత్వపు లీగల్ తరహా రాజకీయ పంథాతో విసిగిపోయి, రెడ్‌ఫ్లాగ్ నాయకత్వం అధ్వర్యంలో సాయుధ పోరాటాన్ని ప్రారంభించగల అవకాశాలను ఏమాత్రం చూడలేకపోయిన మధ్యప్రదేశ్‌లోని వారి కేడర్‌లో పలువురు, పొరుగునే వున్న దండకారణ్య ప్రాంతంలో నడుస్తున్న సాయుధ పోరాటం ప్రభావానికి గురై పీపుల్స్‌వార్ పార్టీ పక్షానికొచ్చారు. ఇతర రాష్ట్రాలలో ఈ పరిస్థితే తిరిగి సంభవించకుండా నిరోధించేందుకుగాను రెడ్‌ఫ్లాగ్ నాయకత్వం 'పీపుల్స్‌వార్' వ్యతిరేకంగా నిందాప్రచారాలకు దిగింది. రెడ్‌ఫ్లాగ్ విప్లవ ప్రకటనలకు, వారి వాస్తవాచరణకు మధ్య వైరుధ్యం వారి నిజాయితీ గల కేడర్ల మనస్సులలో సంఘర్షణలను సృష్టింస్తూనే వుంటుందనటంలో సందేహమేలేదు వీరు పెరుగుతున్న విప్లవోద్యమాల పట్ల మరింతగా ఆకర్షితులవుతారు. దీన్ని చల్లబర్చేందుకై 1993 డిసెంబర్ నుండి నిందారోపణే వారి ప్రధాన సాధనమైంది.

ఈ మూడేళ్ళ కాలంలో పీపుల్స్‌వార్ పార్టీపై అనేకమైన ముసుగు దాడులు జరిగాయి. ఎన్నికల కాలంలో 'వామపక్ష అవకాశవాదం' 'ఒంటెత్తు చర్యలు' 'ప్రజలను భయభ్రాంతుల్ని చేయటం' వంటి ఉదాహరణలు 1994 నవంబర్, డిసెంబర్ రెడ్‌స్టార్ సంచికలలో కన్పించాయి. అయితే 94 ఏప్రిల్ సంచికలో రెడ్‌స్టార్ పత్రిక ఈ కింది విధంగా చెప్పటం ద్వారా పీపుల్స్‌వార్ పై పూర్తిగా పెనుదాడికి దిగింది. ''అతివాద ధోరణికి సంబంధించినంత వరకు, 'సాయుధ పోరాటం, ప్రజాయుద్ధం పేరుతో జరిగే వారి 'దళంచర్యలను' మినహాయిస్తే మౌలికంగా వారి వైఖరి మితవాద ధోరణినే సరిపోలి వుంటుంది. నిర్మాణపర అంశాలలో, ఆచరణలో, చివరకు వారి రచనలను కొన్నిటిని చూసినా వారిపుట్టికే లిన్‌పియావోవాదం ప్రభావంలోనే వుంటున్నారు. వారు తమను తాము మావోయిస్టులుగా చెప్పుకుంటున్నప్పటికీ, చేగువేరా' ఫోకో' (Foco) సిద్ధాంతమే వారిని ప్రభావితం చేస్తోంది'' సరైన సాక్ష్యాధారాలు లేకుండా ఇటువంటి ఉన్మాదపూరితమైన ముద్ర వేయటమన్నది సమర్థనీయంకాదు. ఇలాంటి ముద్రల ద్వారా పీపుల్స్‌వార్‌పార్టీని ఒంటెత్తు చర్యలలో పాల్గొంటున్న ఏకాకి పోరాటకారుల బృందం అనే అభిప్రాయం కల్గించటానికి అది ప్రయత్నిస్తున్నది. 1990లో 10 లక్షల మంది రైతాంగంతో జరిగిన మహాప్రదర్శన వాటిని పచ్చి అబద్ధాలుగా నిరూపించేంత వరకు అటువంటి ప్రకటనలను 'ప్రభుత్వం, పోలీసులు, కొన్ని ఇతర యం.యల్. గ్రూపులు కూడా తరచుగా చేసేవి. అయితే నాలుగేళ్ళ తర్వాత కించిత్ సాక్ష్యాధారాన్ని కూడా అందించే ప్రయత్నం చేయకుండానే రెడ్‌ఫ్లాగ్ గ్రూపు అవే నిందారోపణలను తిరిగి కుమ్మరిస్తోంది.

ఈ మూడేళ్ళ కాలంలో పీపుల్స్‌వార్‌కి వ్యతిరేకంగా దాని వైఖరి మారినప్పటికీ 'లిబరేషన్' గ్రూపుపట్ల దాని ద్వంద్వవైఖరి కొనసాగుతూవుంది. జనవరి 94 ఫిబ్రవరి 94, నవంబర్ 95 సంచికలలోని వ్యాసాల పరంపర వినోద్‌మిశ్ర దిగజారుడు, రివిజనిస్టు పంథాని ఘణ్ణంగా ఎండగట్టింది.

ముగించాలంటే ఈ మూడేళ్ళ కాలంలో రెడ్‌ఫ్లాగ్ తొలి దశ నుండి వున్న తన వైఖరిని మార్చుకుంది. అది ఇప్పుడు పీపుల్స్‌వార్ 'అతివాద ఒంటెత్తువాదం'గా చెప్పబడుతున్న దాని పైనా, వినోద్‌మిశ్రా మితవాద రివిజనిజం పైనా పోరాడేందుకై నిలిచి తద్వారా సరైన మార్క్స్-స్టు-లెనినిస్టు పంథా అని తనుచెప్పుకుంటున్న దానిని ఎత్తి పడుతున్నది. నిజానికి నిజమైన విప్లవకారుల పైనా, వారి ఆధ్వర్యంలోని పెరుగుతున్న సాయుధ విప్లవోద్యమం పైనా దాడి చేయటం ద్వారా ఆ పార్టీయే మితవాదం

వైపున తన తొలి మార్పుకు బాట వేసింది.

## 1996 నుండి: రివిజనిజం ఊబిలోకి మరింత లోతుగా

మునుపటి మూడేళ్ళ కాలంతో పోలిస్తే 1996 నుండి రెడ్‌ఫ్లాగ్ వైఖరిలో మరింత మార్పు వచ్చింది. ఈ కాలమంతా విప్లవ శక్తులపై రెడ్‌స్టార్ పత్రికలో శత్రుపూరితమైన దాడుల పరంపరగానూ, అదే సమయంలో లిబరేషన్, అటువంటి ఇతర సంస్థలపై దాడులన్నీ పూర్తిగా నిలిచిపోవటంగానూ సాగింది. నిజానికి రెడ్‌ఫ్లాగ్ అంతకు కొన్ని నెలల క్రితమే తాను దాడిచేసిన అదే 'విద్రోహుల'తో పొత్తుకు సైతం సిద్ధం కావటమే కాదు. సి.పి.ఐ (యం)తోనూ చివరకు దాని అత్యున్నత నాయకుల్లో ఒకరితో సన్నిహిత సంబంధమున్న వారిని ప్రశంసించేంత వరకూ పోయింది.

1996 జనవరిలో మూడు రివిజనిస్టు పార్టీలైన లిబరేషన్, కానూసన్యాల్ COI (ml), సి.పి.ఐ.(యం.యల్). న్యూడెమోక్రసీలతో రెడ్‌ఫ్లాగ్‌కి పొత్తు కుదిరింది.1996 అక్టోబర్‌లో యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పది అంశాల ఉమ్మడి ప్రకటనతో ఈ పొత్తు మరింత దృఢమైంది. అయితే మిక్కిలి దిగ్భ్రాంతి కల్గించే అంశమేదంటే ఆంధ్రలోని ప్రఖ్యాతి చెందిన ఓంకార్ యం.సి.పి.ఐ. ఆధ్వర్యంలోని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీతో నూతనంగా అది పొత్తుకు దిగడమే. ఈ ఓంకార్ గత దశాబ్ద కాలంగా పోలీసులతో కుమ్మక్కై వరంగల్‌లో మా పార్టీ కామ్రేడ్స్‌ని పలువురిని చంపించినాడు. (ఉదా॥ కు 1994 సెప్టెంబర్-అక్టోబర్ 'పీపుల్స్‌వార్' సంచికను చూడండి) మా గెరిల్లాలు మూడుసార్లు జరిపిన ఖతం చర్యల్లో వెంట్రుకవాసిలో చావు తప్పించుకుని బయటపడ్డారు. ఈ పొత్తు తర్వాత ఈ అయిదు పార్టీలు సామ్రాజ్యవాద వ్యతిరేక సదస్సు'ల పరంపరను నిర్వహించేందుకు పూనుకున్నాయి. అయితే అటువంటి 'విద్రోహులు' రివిజనిస్టు పంథా నూతన అవలంబీకులు' 'సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదపు సమర్థకులు', విప్లవ మార్గం నుంచి ప్రజలను ద్రోహ పూరితంగా పక్కకు మళ్ళించేవారు (ఇవన్నీ రెడ్‌స్టార్ సొంతపదాలే) వాస్తవంగా సామ్రాజ్యవాద వ్యతిరేక పాత్రను పోషించగలరా అన్నదానిపైనే రెడ్‌ఫ్లాగ్ తీవ్రంగా స్పందించాల్సిన అవసరముంది.

విప్లవకారులపై పరుషమైన దాడుల ద్వారా రెడ్‌ఫ్లాగ్ తన రంగును మార్చుకున్నట్లుగా, తన పాత వైఖరులను అదిఇక గుర్తు తెచ్చుకోక పోవచ్చని అనిపిస్తూంది. విప్లకారులపై ఈ నూతన దాడులు రివిజనిస్టు గ్రూపులతో నూతన పొత్తులు కుదుర్చుకోవడంతో కలగలసి పోయాయి.

ఈ పొత్తులు 96 జనవరిలో మొదలైనాయి. 1996 మార్చి, ఏప్రెల్, ఆగస్టు 'రెడ్‌స్టార్' సంచికల్లో AIPRFనిర్వహించిన జాతుల సెమినార్ (కొత్తఢిల్లీ) పై వరుస దాడులు జరిగాయి. AIPRF బొంబాయి సెమినార్‌పై కూడా అది దాడి చేసింది. తర్వాత నేపాలీ మావోయిస్టులపై రెండు తీవ్రమైన దాడులను మొదలెట్టింది. ఇక 'భారతీయ ఒంటెత్తువాదుల', 'లిన్‌పియావోయిస్టుల', బహిష్కరణవాదుల', ఆర్థిక బిభత్సవాదుల' వగైరాలపై ముసుగు దాడుల కొనసాగుతూ వచ్చాయి.

అయితే మావో ఆలోచనా విధానాన్ని ఎన్నడూ సైద్ధాంతికంగా ఎత్తిపట్టని కె.పి.ఆర్. గోపాలన్‌ని, సి.పి.ఐ (యం) ఉన్నత నాయకురాలైన గోదావరి పరులేకర్‌ని వారి చావు సందర్భంలో రెడ్‌స్టార్. నివాళి అర్పించటంలోనే, రెడ్‌ఫ్లాగ్ మితవాదం వైపు ఏ స్థాయిలో కొట్టుకొని పోయిందో చూడొచ్చు. 96 నవంబర్ సంచిక ఇలా అంటుంది'' ఈ అప్రసిద్ధ, నిరంకుశ, రివిజనిస్టు సి.పి.ఐ (యం) నాయకురాలు 40 ఏళ్ళ క్రితం థానే గిరిజనులలో ఆమె చేసిన కాస్తంత పనికిగానూ గొప్ప కమ్యూనిస్టుగా చిత్రించబడి వుండవచ్చు. (అయితే ఆ చిన్న పని ఆమే రాసిన పుస్తకం ద్వారా బాగా ప్రచారం పొంది ఆ పుస్తకానికి పలు ప్రభుత్వ అవార్డులు కూడా లభించాయనుకోండి) ఇది ఏ విధంగా వుందంటే ఎప్పుడో 50 సం॥ల క్రితం డెంగ్ చేసిన పనికిగానూ అతడి చావు సందర్భంగా పొగిడినట్లుంది!!

చివరగా రాత్రికి రాత్రికే మితవాదం వైపు గెంతేసిన ఈ చర్యను కప్పిపుచ్చేందుకై రెడ్‌ఫ్లాగ్ లిబరేషన్ 'పర్‌స్పెక్టివ్ పేపర్' పై మృదువైన విమర్శతో బయటకొచ్చింది. అదీ 'రెడ్‌స్టార్'తో కాదు తన సిద్ధాంత పత్రికైన 'రెడ్‌ఫ్లాగ్' 97 జూలై-సెప్టెంబర్ సంచికలో ఈ విమర్శను తెచ్చింది. అయితే ఈ సందర్భంగా రెడ్‌స్టార్ అవలంబించిన వైఖరి 1988-96 కాలంలో 'రెడ్‌స్టార్' పత్రిక చేపట్టిన వైఖరికి చాలా భిన్నంగా వుంది. ఇప్పుడు వాళ్ళే మాత్రం 'పచ్చి రివిజనిస్టుల'గా ఉదహరింప బడలేదు. కాగా వీరు ఘర్షణ, ఐక్యత తప్పనిసరి అవసరమైన 'మితవాద మార్గం'లోని కామ్రేడ్స్ అయిపోయారు.

ముగించాలంటే, 1996 నుండి మొదలైన దశలో రెడ్‌ఫ్లాగ్ 1993-95 దశలోని తన వైఖరి నుండి మళ్ళీ మార్పుకు గురయింది. ఇప్పుడు విప్లవకారులపై దాడులు తీవ్రమయ్యాయి. రివిజనిస్టు యం.యల్.గ్రూపులపై దాడులు పూర్తిగా ఆగిపోయాయి. పైగా రివిజనిస్టు గ్రూపులలో రాజకీయ పొత్తు కూడా కుదిరిపోయింది. ఈ దశలో మితవాదానికి గెంతడం దానిని ప్రమాదకరంగా రివిజనిస్టు క్యాంప్‌కి దగ్గరగా చేర్చింది.

కొన్ని విప్లవకర వైఖరులను ఎత్తిపట్టడాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, రెడ్‌ఫ్లాగ్ గ్రూపు రాజకీయ అవగాహనా ధోరణులీ విధంగానే వున్నాయి. ఈ దశాబ్దం పొడవునా, చెప్పాలంటే ఈనాటికీ అది సిద్ధాంతపరంగా మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానాన్ని ఎత్తిపట్టడం డెంగ్ రివిజనిజాన్ని ఖండించటం, కా॥ చారుమజుందార్‌ని ఎత్తిపెట్టడం, దీర్ఘకాలిక ప్రజాయుద్ధాన్ని సాయుధ పోరాటాన్ని బలపర్చటం వగైరా వగైరాలను కొనసాగిస్తూనే వుంది. కానీ ఆచరణలో మటుకు అది మితవాదానికి దగ్గరగా పోయింది. ఒక నిజాయితీ పూర్వకమైన అంచనాయే దాని ప్రస్తుత ఆచరణను క్షుణ్ణంగా సమీక్షించ గలుగుతుంది.

అయితే దాని ఆచరణలో ప్రతిఫలిస్తున్న అవకాశవాదం అంతర్జాతీయ అవగాహనలోనూ ప్రతిఫలించింది.

## రెండో భాగం

### అంతర్జాతీయ స్థాయిలో అవకాశవాదం

సి.పి.ఐ (యం.యల్) రెడ్‌ఫ్లాగ్‌కి సంబంధించిన సానుకూల వైఖరి ఏదంటే అది ఎల్లప్పుడూ కార్మికవర్గ అంతర్జాతీయతకు ప్రాధాన్యత నిస్తూ వచ్చింది. నిజానికి 97 ఏప్రిల్‌లో జరిగిన దాని నాలుగవ అఖిలభారత కాన్ఫరెన్స్‌లో ఆమోదించిన రెండు ప్రముఖ డాక్యుమెంట్‌లలో ''అంతర్జాతీయ పరిణామాలూ, మార్క్సిస్టు లెనినిస్టు శక్తుల కర్తవ్యాలపై'' డాక్యుమెంట్ ఒకటి. దీంట్లో అది సరైన అంతర్జాతీయ పంథా ఎలా వుండాలో అత్యంత సూక్ష్మ వివరాలలోకి పోయి చెప్పటమేగాక కృశ్చెవైట్, లిన్‌పియావోయిస్టు, డెంగిస్ట్ హోక్సాయిట్ తదితర అవకాశవాద ఒంటెత్తు ధోరణులన్నింటిపై దాడి చేసింది. ''MLMని మార్గదర్శక సిద్ధాంతంగా దృఢంగా ఎత్తిపడుతూనే'' అది అన్ని రంగాలలో కార్మిక వర్గ వైఖరిని దృఢంగా ఎత్తి పెట్టాలని పిలుపిచ్చింది. (పేజి. 35)

కానీ బాధాకరంగా అంతర్జాతీయ స్థాయిలో అది చేసిన ఉమ్మడి ప్రకటనల సందర్భంగా ఈ డాక్యుమెంట్‌లో తానే రాసుకున్న సూత్రాలకు కట్టుబడలేక పోయింది. ఉదా॥ అది మావో ఆలోచనా విధానాన్ని ఎత్తిపట్టని బోల్షివిక్ పార్టీ (ఉత్తర కుర్దిస్తాన్ - టర్కీ) వంటి పార్టీలతో కలిసి మేడే ఉమ్మడి రాజకీయ ప్రకటనలను గావించింది. ఇంకా ఘోరంగా ఆక్టోబర్ 80వ వార్షికోత్సవ సందర్భంగా, రష్యన్ విప్లవాన్ని లెనిన్, స్టాలిన్‌లనూ ఎత్తిపట్టి చైనా విప్లవం పై లేక మావో ఆలోచనా విధానంపై పూర్తిగా మౌనం వహించిన అయిదు ఇతర పార్టీలతో కలిసి అది మరో ఉమ్మడి ప్రకటనపై (ఈ ప్రకటన సమకాలిక సంఘటనలను పేర్కొని నేటి రివిజనిస్టు, అవకాశవాద దృక్పథంలో పోరాడాల్సిన అవసరాన్ని గురించి ప్రస్తావించినప్పటికీ) సంతకం చేసింది. ఈ నాటి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని ఒక ప్రధాన ధోరణి మావోకి పోటీగా స్టాలిన్‌ని నిలబెట్టి, చైనా విప్లవాన్ని నిర్లక్ష్యంచేస్తూ రష్యన్ విప్లవాన్ని గొప్పగా ప్రస్తుతిస్తున్నందు వల్ల ఈ సందర్భంగా రెడ్‌ఫ్లాగ్ అనుసరించిన వైఖరి తీవ్రమయింది. ఈ ప్రకటన సైతం ''అన్ని రంగాలలో కార్మికవర్గ వైఖరిని దృఢంగా ఎత్తి పట్టాలని'' పిలుపిచ్చిన రెడ్‌ఫ్లాగ్ అంతర్జాతీయ డాక్యుమెంట్‌కి అనుగుణంగా లేదు. ఇక్కడ సైతం సంతకాలు చేసిన కొద్దిమంది కూడా మావో ఆలోచనా విధానాన్ని ఎత్తిపట్ట లేదు. రెడ్‌ఫ్లాగ్‌తో పాటు పై ప్రకటనపై సంతకం చేసిన పార్టీలు ఏవంటే బోల్షివిక్‌పార్టీ (ఉత్తర కుర్దిస్తాన్-టర్కీ); బోల్షివిక్ ప్రారంభం initiative జర్మనీ; మార్క్సిస్టు - లెనినిస్టు ప్రారంభం (ఆస్ట్రియా); ఆస్ట్రియా మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీ.

దీనికితోడుగా సి.పి.ఐ(యం.యల్) రెడ్‌ఫ్లాగ్ నాలుగవ అఖిల భారత కాన్ఫరెన్స్ గురించి రిపోర్ట్ చేస్తూ, 97 మే నెల రెడ్‌స్టార్ పత్రిక ఇలా పేర్కొంది. ''ఎం.ఎల్. పార్టీల వేదికను నిర్మించే ప్రయత్నాలను తీవ్రతరం చేయాలని పిలిప్పైన్స్ కమ్యూనిస్టుపార్టీ,ఎం.ఎల్.పి.డి, పి.టి.బి, ఇతర సోదర పార్టీలు చేసిన ప్రయత్నాలకు సహకరించాలని ఈ మహాసభ తీర్మానించింది'' ఇక్కడ పి.టి.బిని ఒక సోదరపార్టీగా ఉదహరించినప్పటికీ అంతకు మునుపటి ఒక సంచికలో AIPRF జాతుల సెమినార్ పై వ్యాఖ్యానిస్తు ఈ పత్రిక ''మావో ఆలోచనా విధానంపై ఐరోపా ప్రధాన దృక్పథం (Eurocentric) గల పి.టి.బి. చేసిన వివాదస్పద దాడులను'' గురించి ప్రస్తావించింది. ఈ రెండు వైఖరులూ వైరుధ్య పూరితంగా కన్పిస్తున్నాయి.

కాబట్టి దేశం లోపలి అవకాశవాదంతో సరిపోలుతూ అంతర్జాతీయ స్థాయిలోనూ రెడ్‌ఫ్లాగ్ అవకాశవాదాన్ని మనం చూడగలం. అంతకు మించి పైన పేర్కొన్నట్లుగా కొన్ని పార్టీలతో కలిసి అది చేసిన ఉమ్మడి ప్రకటన వారి అంతర్జాతీయ డాక్యుమెంట్‌లో రూపొందించుకున్న సైద్ధాంతిక త్రుక్పధానికి అనుగుణంగా లేదు. ఈ రెండు ప్రకటనలూ కమ్యూనిస్టు పార్టీల, సంస్థల మధ్య రాజకీయ ప్రకటనలవడం చేత ఒక విశాల సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యతలో భాగంగా వాటిని సరిపెట్ట లేదు (pass of)

## మూడవ భాగం

### సి.పి.ఐ.(యం.యల్) సైద్ధాంతిక వైఖరులు

ఈ చిన్న విభాగంలో మా విభేదాలన్నింటినీ మరీ లోతుగా చర్చించటం సాధ్యం కాదు కాబట్టి మేం కొన్ని ప్రధాన అంశాలను మాత్రమే తీయగలం. ఇక్కడ మేం మూడు ముఖ్యమైన అంశాలను క్లుప్తంగా పేర్కొంటాం.

1. నయా వలసవాద భావన, ప్రధాన వైరుధ్యం సమస్యా
2. ఎత్తుగడలపై కొన్ని అంశాలు
3. జాతుల సమస్య

### 1. నయావలసవాద భావన, ప్రధాన వైరుధ్యపు సమస్య:-

1994 సెప్టెంబర్ - డిసెంబర్ పీపుల్స్‌వార్ సంచికలో నయా వలసవాద భావన గురించిన సమస్యను క్షుణంగా పేర్కొనడమయ్యింది. ఆ వ్యాసంలో నయా వలస పై సి.పి.ఐ (యం.యల్) రెడ్‌ఫ్లాగ్ అవగాహనకి సమాధానం కూడా ఇవ్వడం జరిగింది. ఆ వివరాలన్నింటినీ ఇక్కడ ఇవి తిరిగి పేర్కొనటం సాధ్యం కాదు. ఆ అవసరమూ లేదు. ఆ వ్యాసంలో చివరికి తేల్చిన నిర్ధారణలను ఇక్కడ ఇవ్వడానికి మాత్రమే మేం పరిమిత మవుతాం. దానికి తోడుగా రెడ్‌ఫ్లాగ్ వారి నయావలస సిద్ధాంతాల implications మీదే మరింతగా దృష్టి సారిస్తాం.

ఈ నాటి సామ్రాజ్యవాదపు నయావలస దోపిడీ పద్ధతుల (దాని చరిత్ర) విస్తృతిని వివరించాక 94 సెప్టెంబర్ - డిసెంబర్ పీపుల్స్‌వార్ సంచిక వలసకు, అర్ధవలకు, నయావలకు మధ్య బేధాన్ని గురించి కూడా వివరించింది. ఆ వ్యాసం అంతిమంగా ఇలా చెప్తున్నది .'' చివరగా చెప్పాలంటే, వలసకు నయావలసకు మధ్యగల భేధమేదంటే మొదటిది ఒక సామ్రాజ్యనవాద శక్తి చేత, దాని సొంత సామ్రాజ్యవాద పాలనా యంత్రాంగం, సైన్యం ద్వారా ప్రత్యక్షంగా

పాలింపబడుతుంది. అదే ఒక నయావలసను సామ్రాజ్యవాదం తన ఏజెంట్లు లేక కీలుబొమ్మల ద్వారా అంటే పరోక్ష సాధనాల ద్వారా అదుపులో వుంచుకుంటుంది. ఏమైనప్పటికీ ఈ రెండు సందర్భాలలోనూ ఇతర సామ్రాజ్యవాద శక్తులు రాజ్యాధికారంలో ఏ వాటాలేకుండా నిరోధింపబడతాయి....మరో వైపున ఒక అర్థవలస వ్యవస్థ పరాధీన రాజ్యపు పరివర్తనా రూపంగా వుంటుంది. ఒకటికంటే ఎక్కువ సామ్రాజ్యవాద శక్తులు తమ దళారుల ద్వారా జరిపే పరోక్షపాలన ద్వారా ఇది వ్యక్తీకరింప బడుతుంది.....

సామ్రాజ్యవాదులు చలాయిస్తున్న నియంత్రణా రూపంలో ఏ తేడాను చూడకుండా రెడ్‌ఫ్లాగ్ గ్రూప్ మూడో ప్రపంచ దేశాలన్నింటినీ నయా వలసలుగానే గుర్తిస్తోంది. ఈ తప్పుడు అవగాహన ఫ లితంగా అది అర్థవలస సమస్యనూ, దానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన సమస్యనూ ప్రాథమికంగానే తగ్గించి చూస్తోంది. నిజానికి తన నూతన పార్టీ కార్యక్రమంలో అది దేశం లోపలి ప్రధాన వైరుధ్యం సమస్యపై మౌన ముద్ర దాల్చింది. (అంతర్జాతీయంగా మాత్రం అది ప్రధాన వైరుధ్యాన్ని గురించి ప్రధానంగా నొక్కి చూపింది) కాని వారి రచనలనూ, తీర్మానాలను చూసినట్లయితే రెడ్‌ఫ్లాగ్ గ్రూపు భూస్వామ్యానికి అశేష పీడిత ప్రజానీకానికి మధ్య ప్రధాన వైరుధ్యాన్ని ఏ మాత్రం పరిగణించడం లేదని స్పష్టంగా తెలుస్తుంది. అయితే ఆచరణలో మటుకు సామ్రాజ్యవాదానికి, భారత ప్రజలకూ మధ్య ప్రధాన వైరుధ్యాన్నే అది పరిగణిస్తూందని కన్పిస్తుంది.

నిజంగానే దేశంలోపలి అర్థభూస్వామ్య సంబంధాల స్థాయి గురించి రెడ్‌ఫ్లాగ్ గ్రూపు గందరగోళంగా వున్నట్లు కన్పడుతుంది. కొన్నిసార్లు భారతీయ వ్యవసాయంపై ఆధిపత్యం చలాయిస్తున్న పెట్టుబడిదారీ సిద్ధాంతాల పై దాడి చేస్తూ భారతదేశాన్ని అర్థభూస్వామ్య దేశంగా ప్రకటిస్తూనే, అది తరచుగా దేశంలోని భూస్వామ్య అవశేషాల గురించి ఉదహరిస్తూంటుంది. అంటే పెట్టుబడిదారీ సిద్ధాంతాలను బలపరుస్తూంటుంది. ఉదా॥కు 97 జూలై రెడ్‌స్టార్ పత్రికలో రెడ్‌ఫ్లాగ్ కార్యదర్శి కె.ఎన్. రామచంద్రన్ రాసిన ''ప్రస్తుత పరిస్థితిలో తెలంగాణా అనుభవాల ప్రాముఖ్యత'' అనే వ్యాసంలో వాణిజ్య పంటల అభివృద్ధి యొక్క విస్తృతిని, హరితవిప్లవం ప్రభావాన్ని, తోటల పెంపకం కింది ప్రాంతాలను వేలాది ఎకరాల వరి పొలాలను రొయ్యల పెంపకంగా మార్చడాన్ని, యాంత్రీకరణ, స్వయంచాలిత స్థితిని (ఆటోమేషన్) ప్రవేశ పెట్టడం వ్యవసాయం అధ్యధిక పెట్టుబడి సాంద్రీకరణగా మారటం. సామ్రాజ్యవాద వ్యవసాయ వాణిజ్యం భారతీయ వ్యవసాయాన్ని ముడిపెట్టడం వగైరా వగైరాలను చిత్రించిన తర్వాత రామచంద్రన్ ఇలా పేర్కొన్నాడు. ''శిథిల భూస్వామ్య సంకుచిత (Petty) వ్యవసాయ వుత్పత్తి సంబంధాల వూబిలో చిక్కుకుంటున్న భారతీయ వ్యవసాయాభివృద్ధిని క్షీణింపజేస్తున్న ఈనాటి శక్తులు ఇవే''. ఇది ఖచ్చితంగా కేవలం కొన్ని ప్రాంతాలలో మాత్రమే భూస్వామ్య అవశేషాల ఉనికిలో వుంటూ భారతీయ వ్యవసాయంలో పెట్టుబడిదారీ సంబంధాలు ఆధిపత్య స్థానంలో ఉన్నవనే అభిప్రాయాన్నిస్తోంది.

ఈ గందరగోళం, సామ్రాజ్యవాదంకి ప్రజలకీ మధ్య వైరుధ్యమే అత్యంత ప్రధానమైనదిగా భావించబడుతున్న వాస్తవం అనేది రెడ్‌ఫ్లాగ్ నిజంగానే భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను తోసిపుచ్చడంలో ప్రతిఫ లిస్తున్నది. ఉదా॥కు భూస్వామ్య వ్యతిరేక పోరాటాల గురించి లోపాలుకారీగా మాత్రమే ప్రస్తావించిన రెడ్‌ఫ్లాగ్ 1993 ప్లీనం డాక్యుమెంట్‌లోని 'వ్యవసాయ రంగం పట్ల వైఖరి' అనే సెక్షన్‌లో దీన్ని గమనించవచ్చు. దాని ఎత్తుగడల పంథాలో గెరిల్లా పోరాటాలపై ఆర్భాటాన్ని కొనసాగిస్తూనే (1993 ప్లీనం డాక్యుమెంట్ 34వ పేజి) పార్టీ నాలుగవ కాన్ఫరెన్స్‌లో ఆమోదించిన పలు తీర్మానాలలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను నిర్మించటంపై చేసిన తీర్మానం ఒక్కటంటే ఒక్కటి కూడా లేదు. బహుళజాతి సంస్థల మీద, కులం మీద, స్త్రీల మీద పర్యావరణం మీదా తీర్మానాలు చేయబడ్డాయి. చివరకు రైతాంగం మీద చేసిన ఒకే ఒక తీర్మానం కూడా స్వభావరీత్యా సామ్రాజ్యవాద వ్యతిరేకతను కల్గివుంది. ''వ్యవసాయ రంగంలో సామ్రాజ్యవాదుల నూతన విధానాలను'' గురించి మాత్రమే పేర్కొంటుంది.

కాని వాస్తవమేమంటే ఈ రోజు భూస్వామ్య వ్యతిరేక పోరాటాలే పురోగమిస్తూ రాజ్యయంత్రాంగపు శక్తిని సవాలు చేస్తున్నవి. కేవలం భారతదేశంలోనే కాదు పెరూ, పిలిప్పైన్స్, నేపాల్ వంటి దేశాల్లో సైతం ప్రతీఘాతుక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటానికి భూస్వామ్య వ్యతిరేక సాయుధ పోరాటాలే దన్నుగా నిలుస్తున్నాయి. భారతదేశంలో సైతం అది అర్థవలసగా మిగిలి వున్నంతకాలం నగరంలో, పారిశ్రామిక కార్మికుల, విద్యార్థుల, మహిళల, పీడిత కులాల, మైనారిటీల, జాతుల, పర్యావరణ తదితర వందలాదిగా జరుగుతున్న ఇతర పోరాట ప్రవంతులన్నిటికీ భూస్వామ్య వ్యతిరేక సాయుధ పోరాటాలే వెన్నుదన్ను నందిస్తాయి.

## (ii) ఎత్తుగడలపై కొన్ని అంశాల

ఇక్కడ మేం మూడు ప్రముఖమైన అంశాలను తడుముతాం. మొదటిది 'ప్రజల విప్లవకర ప్రత్యామ్నాయం' గురించిన సమస్య. రెండవది బహిరంగ, రహస్య పనివిధానపు సమస్య. మూడవది పార్టీని బోల్షివీకరించటం. ఇపుడు ఈ మూడింటిలో ప్రతి అంశాన్ని విడి విడిగా పరిశీలిద్దాం.

రెడ్‌ఫ్లాగ్ గ్రూపు 'విప్లవకర ప్రత్యామ్నాయాన్ని' నిర్మించే కర్తవ్యాన్ని తన ప్రముఖ కర్తవ్యాలలో ఒకటిగా ఎంచుకుంది. ప్లీనం డాక్యుమెంట్‌లో, 4వ కాన్ఫరెన్స్‌లో, ఇంకా దాని అనేక పిలుపులలో, ప్రకటనలలో ఈ విషయాన్ని పదే పదే ఆ పార్టీ పేర్కొంది. 1997 డిసెంబర్ ''రెడ్‌స్టార్ సంచికలోని ప్రజాప్రత్యామ్నాయాన్ని నిర్మించేందుకు సమీకృతులు కండి'' అనే వ్యాసం దీనికి ఉదా॥ అ వ్యాసం ఇలా చెబుతుంది. ''కేంద్రంలో కాని, రాష్ట్రంలోకాని పాలక వర్గాల ప్రత్యామ్నాయాలన్నీ ఇప్పటికే రంగం మీద పరీక్షింపబడినాయి. పదే పదే ప్రజలకు వ్యతిరేకంగా అవి తమ్ముతాము నిరూపించుకున్నాయి. ఈ తీవ్రమయిన పరిణామాలకూ, సవాళ్ళకూ, వ్యతిరేకంగా సాధ్యమయే ఏకైక

ప్రత్యామ్నాయమేదంటే ఒక ప్రజా విప్లవ ప్రత్యామ్నాయాన్ని, సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక ప్రత్యామ్నాయాన్ని నిర్మించడమే. విప్లవశక్తుల ఈ దీర్ఘకాలిక దృక్పథంతో పాలక వ్యవస్థను ఎండగట్టి ముందున్న నిర్ణయాత్మక పోరాటలకై ప్రజలను సమీకరించేందు కోసం ఐక్యంగా కృషి చేయాలి.

ఒక బలమైన రహస్యపార్టీ నాయకత్వం లేకుండా, సాయుధ పోరాటం లేకుండా, సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక విప్లవ ప్రత్యామ్నాయాన్ని నిర్మించడం గురించి మాట్లాడటం అన్నది ఒక వాంఛనీయమైన యోచనగా వుంటుంది. లేక సారాంశంలో ఉదారవాద పార్లమెంటరీ 'ప్రత్యామ్నాయం'గానైనా వుంటుంది. నిజానికి సాయుధ పోరాటం కాని చివరకి దానికి కనీస సన్నాహాలు కానీ రెడ్‌ఫ్లాగ్ ఎజెండాలోనే ఎక్కడాలేవు. అలాంటి ప్రజాసైన్యం దన్ను లేకుండానే, పాలకవర్గాలు ప్రశాంతంగా సామ్రాజ్యవాద, భూస్వామ్య వ్యతిరేక ప్రత్యామ్నాయానికి వీలుకల్పిస్తాయని రెడ్‌ఫ్లాగ్ ఊహిస్తున్నది. ఈ రోజు నిరంకుశ ప్రభుత్వాలు కనీసం ట్రేడ్‌యూనియన్‌ల, పౌరహక్కుల సంఘాల తదితరుల కార్యకలాపాలను సైతం అనుమతించటం లేదు. ఈ ప్రత్యామ్నాయాన్ని సాయుధ పోరాటంతో పార్టీతో ముడిపెట్టకుండా రెడ్‌ఫ్లాగ్ మాట్లాడుతున్నదాని సారాంశమేమంటే పాలక వర్గాల చట్టబద్ధ పరిమితుల్లోని పార్లమెంటరీ ప్రత్యామ్నాయమే తప్ప మరొకటి కాదు.

మన ముందు రెండు రకాల ప్రత్యామ్నాయాలు ఉదా॥లుగా వున్నాయి. ఒకటి రివిజనిస్టు లిబరేషన్ గ్రూపురూపొందించిన ఇండియాన పీపుల్స్‌ఫ్రంట్ (IPF) తరహా ప్రత్యామ్నాయం. వాస్తవానికి ఇది సాయుధపోరాటం స్థానంలో వచ్చి చేరింది. ఇక రెండోది పిలిపైన్స్ నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ (NDF) ఇది స్పష్టంగా పిలిపైన్స్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వుంటూ సాయుధ పోరాటంతో ముడిపడి వుంది (NPA, జాతీయ ప్రజాసైన్యం). వీటిలో ఒకటో రకం సమూనాను రెడ్‌ఫ్లాగ్ నూతన రూపంలో ఎంచుకున్నట్లు కన్పిస్తుంది. మావో చెప్పినట్లుగా దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటన అన్నవి మూడు అద్భుత ఆయుధాలు. ప్రారంభం నుండే పునాది స్థాయిలోంచి ఐక్యసంఘటనను నిర్మించాల్సిన అవసరముంటే, పార్టీ ప్రజాసైన్యము దేశంలో గుర్తించ దగిన ప్రభావం వేసే పరిస్థితుల్లో మాత్రమే ఆ ఐక్యసంఘన 'విప్లవకర ప్రత్యామ్నాయం'గా దేశంలో ఆవిర్భవించగలదు.

రెండో అంశమైన బహిరంగ రహస్య పనివిధానాన్ని తీసుకుందాం. దేశంలో పెరుగుతున్న ఫాసిజాన్ని గురించి రెడ్‌ఫ్లాగ్ హెచ్చరిస్తోంది. 96 ఆగస్టు నెలలో ఆంధ్రలో తన పార్టీ ఉన్నత నాయకుల ఎన్‌కౌంటర్ హత్యలను అది వచిచూసింది. చవరకు మానవహక్కుల కార్యకర్తల, ప్రగతిశీల జర్నలిస్టుల, ఉదారవాద బూర్జువా ట్రేడ్‌యూనియన్ నాయకుల హత్యలకు కూడా అది సాక్షీభూతమైంది. ఇంత జరుగుతున్నప్పటికీ అది నాయకత్వము. దాని జనరల్ సెక్రటరీ కూడా బహిరంగంగానే వుంటున్న తరహా బహిరంగ పార్టీనే కొనసాగుస్తున్నది. పెరుగుతున్న ఫాసిజాన్ని ఒక లీగల్‌పార్టీ ద్వారా ఎదుర్కోవాలని అది తలపోస్తోంది. విప్లవాన్ని మరచిపోయి ఉన్నత నాయకత్వాన్నే లీగల్‌గా వుంచటం ద్వారా చివరకు వర్గపోరాటాన్ని తీవ్రతరం చేయటం కూడా సాధ్యంకాదు. ఇంకా ఈ చట్టబద్ధ, పెటీ బూర్జువా, హీన - Philistine - పని విధానాన్ని అట్టిపెట్టు కోవడం కోసంగానూ, వర్గ పోరాటంపై నీళ్ళు చల్లడం పాలక వర్గాలు విధించిన చట్టబద్ధ పరిమితులను దాటి పోకుండా దాన్ని నిరోధించేడం అవసరమవుతుంది. భారతదేశం వంటి దేశంలోని సీరియస్ పార్టీ అయినా తప్పనిసరిగా రాని అధియాయకత్వాన్ని, పార్టీనీ ఖచ్చితంగా రహస్యగానే వుంచి తీరాలి. అలా చేస్తున్నపుడు వీలైనంత మేరకూ చట్టబద్ధ అవసరాలను ఉపయోగించు కోవాలి.

చివరగా, రెడ్‌ఫ్లాగ్ గ్రూపు ఒక బోల్షివికరింప బడిన పార్టీని నిర్మించే సమస్యను గురించి సరిగ్గానే నొక్కి చెప్పింది. ప్రస్తుత పరిస్థితి మన కర్తవ్యాలు' అనే దాని డాక్యుమెంట్‌లో (1993 ప్లీనం డాక్యుమెంట్లలోనిది)'' సంస్థాగత స్థాయిలో భావవాద, అరాచక, ఒంటెత్తు ధోరణులన్నింటినీ తిరస్కరించే వారు మాత్రమే భారతీయ కార్మికవర్గపు ఆగ్రగామి దళంగా ఒక బోల్షివీకరించ బడిన పార్టీని నిర్మించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తారు'' అని ఆ డాక్యుమెంట్ పేర్కొంది. పైన పేర్కొన్న ధోరణులనే కాక కార్మిక వర్గేతర భావాలన్నింటలోనూ ప్రత్యేకించి ఉదారవాదంతో పాటు సంస్కరణవాదం రివిజనిజంపైన కూడా పోరాటం సల్పడం ద్వారా మాత్రమే ఒక బోల్షివికృత పార్టీని నిర్మించగలం. అట్లే పార్టీ నిర్మాణంపై మూడో ఇంటర్నేషనల్ సూత్రాలను పదే పదే వల్లె వేయటం ద్వారా కాకుండా తీవ్రతరమయ్యే వర్గపోరాట పెనుజ్వాలలో సానబట్టడం ద్వారా మాత్రమే అలాంటి పార్టీ నిర్మింపబడుతుంది. భారతదేశంలో వునికిలో సున్న పాసిస్టు తరహా పరిస్థితులలో పని చేస్తున్న రెడ్‌ఫ్లాగ్ వంటి లీగల్ పార్టీ కేవలం ప్రచారానికీ, చట్టబద్ధ పరిమితులకే కట్టుబడి వుండే తరహా వర్గ పోరాటానికి పరిమితమయ్యే ఉదారవాద సంస్థగా మాత్రమే మిగిలి వుండగలదు. ఇక చట్టబద్ధ అవకాశాలు రానురాను మృగ్యమవుతున్నపుడు (ఉదా॥ చివరకు బాగా ప్రచారం పొందిన ప్రజాస్వామిక' ఎన్నికలలో సైతం పోస్టర్లపై, గోడరాతలపై, సమావేశాలపై ఎన్నికల కమీషన్ నిషేదం విధించటం ట్రేడ్‌యూనియన్ హక్కులను హరించటం పెరుగుతుండటం, బంద్‌లు, ప్రదర్శనలూ, సమ్మెలపై అంక్షలు విధి స్తూ హైకోర్టులో, సుప్రీం కోర్టు అసంఖ్యాకమైన తీర్పులివ్వటం వగైరా, వగైరా...) బహిరంగంగా వుంటే తన వున్నత నాయకత్వంతో లీగర్ కార్యకలాపాలను కొనసాగించే ఏ పార్టీ అయినా రాజ్యానికి ఎలాంటి ప్రమాదాన్ని కల్గించని ఉదార సంస్థగా మాత్రమే మనగలుగుతూంటుంది. ఇక అది బొల్షివీకరణ గురించి వాగేతంతా దాని ప్రస్తుత నిర్మాణాన్ని అలాగా కొనసాగించేందుకుగానూ కేవలం ముసుగు మాత్రమే నిస్సందేహంగా ఒక ఆయుర్త, అస్పష్ట రూపంలోగాక, తీవ్రతర మవుతున్న వర్గ పోరాట జ్వలలో పార్టీలోని కార్మిక వర్గతర భావలన్నింటిలో పోరాటం ద్వారానే బోల్షివీకరణ అన్నది సాధ్యపడింది. దీనిని కా॥ మావో స్పష్టంగా చెప్పాడు. పద్దెనిమిది సం॥లుగా పార్టీని నిర్మించటం బొల్షివీకరించటం అన్నది

తాని రాజకీయ పంథాలో ఐక్యసంఘటన, సాయుధపోరాట సమస్యలతో సవ్యంగానూ అపసవ్యంగా వ్యవహరించడంతోనూ సన్నిహితంగా ముడిపడి వున్నాయి. తద్భిన్నంగా చెప్పాలంటే పార్టీని ఎంత అధికంగా బోల్షివీకరిస్తే, అంత సవ్యంగా అది తన రాజకీయ పంథాను నిర్ణయించుకుని, ఐక్యసంఘటన సాయుధ పోరాట సమస్యలతో వ్యవహరించ గలదు'' (మావో, 'కమ్యూనిస్టు' పత్రికకు పరిచయం సంపుటి II పేజి 287/288.)

లెనిన్, మూడో ఇంటర్నేషనల్ రూపొందించిన సూత్రాల ఆధారంగా నిర్మించబడి వృత్తి విప్లవకారులను ప్రధానంగా కలిగివుండే వర్గపోరాటాలన్నింటిలో ముందు భాగంలో వుంటే ఒక బోల్షివీకృత పార్టీ విప్లవాన్ని పురోగమింప జేసేందుకై ముందు షరతుగా వుంటుంది. ప్రజాస్వామిక హక్కులన్నవి అడుగంటి పోయిన భారత వంటి వెనుకబడిన, అర్ధభూస్వామ్య, అర్ధవలస దేశంలో అలాంటి పార్టీ తప్పని సరిగా రహస్యంగానే వుండాల్సిన అవసరముంది. దీర్ఘకాలిక ప్రజాయుద్ధమే మార్గంగా వున్నచోట ప్రారంభం నుండి పార్టీ సాయుధ పోరాటానికి సన్నాహాలు చేసితీరాలి. (దాన్నీ ప్రారంభించి వీలైన చోట నాయకత్వం వహించాలి) మావో ఆలోచనా విధానం చారుమజుందార్ నొక్కి చెప్పింది. పెరూ, ఫిలిప్పైన్స్‌లలో నడుస్తున్న విప్లవాలలో స్పష్టంగా కన్పిస్తున్నదీ ఇదే. వర్గపోరాటం మధ్యలో ఈ ప్రాతిపదికన పార్టీని నిర్మిస్తున్నపుడు దానిని నిజంగా బోల్షివీకరించడానిగ్గానూ కార్మికవర్గేతర భావాలూ, పెటీ బూర్జువా ఆలోచనా, జీవనశైలులన్నింటిలో తప్పనిసరిగా పోరాడి మార్క్సిస్టు తృక్పధాన్ని బలోపేతం చేయాలి.

సి.పి.ఐ. (యం.యల్) రెడ్‌ఫ్లాగ్ బోల్షివీకరణను అమలు చేయాలంటే ఆ బోల్షివీకరణ యొక్క ఆచరణాత్మక అంశాలను అన్నింటి గురించి అది తీవ్రంగా యోచించాలి.

## (iii) జాతుల సమస్య

జాతుల సమస్యపై AIPRF పత్రంపై 'రెడ్‌స్టార్' ఆగస్టు 1996 సంచికలో చేసిన అసంబద్ధ విమర్శ నుండి 1997 డిసెంబరు సంచికలో పాలకవర్గాల అవగాహనా స్థాయికి భారతదేశంలోని జాతుల సమస్యకి సంబంధించి రెడ్‌ఫ్లాగ్ గ్రూపు దిగజారిపోయింది. 1997 డిసెంబరు సంచికలో అయితే సామ్రాజ్యవాదులు, పాకిస్తాన్ ఐ.ఎస్.ఐ. ప్రవేశపెట్టినవిగా ఆరోపిస్తూ ఈశాన్య భారతదేశపు ఉద్యమాలన్నింటినీ అది పూర్తిగా ఖండించింది. ఈ ఉద్యమాలను అంగోలాలోని 'యూనిటీ' గెరిల్లా ఉద్యమంతో పోలుస్తూ (MPLAతో పోరాడేందుకుగాను సామ్రాజ్యవాదమూ, దక్షిణాఫ్రికా జాతి వివక్షా పాలకులు సృష్టించి పోషించిన సంస్థ యిది) ''భారతదేశంలోనూ ఉల్ఫా వంటి జాతీయోద్యమాలు చాలావాటిలో మనం చూస్తున్నదిదే'' అంటూ రెడ్‌ఫ్లాగ్ మరికాస్త జోడించింది. 'యూనిటీ'ను ఉల్ఫాతో పోల్చడం నగ్నంగా వాస్తవాల్ని వక్రీకరించడమే. కొన్ని జాతీయ విముక్తి ఉద్యమాలు(MPLA, ఇథియోపియా, ఎరిత్రియా వంటివి) యిపుడు అమెరికా తొత్తులుగా మారినాయనడం మరనో విషయం. ఏ ఉద్యమం విషయంలో అయినా యిది జరగవచ్చు. అయితే ఉల్ఫాని యూనిటీతో పోల్చడమంటే సామ్రాజ్యవాదులే ఉల్ఫాను పెంచి పోషిస్తున్నారని చెప్పడమే అవుతుంది. రాజ్యం అక్కడ జరుపుతున్న మారణకాండను సమర్ధించకోవడానికిగాను పాలకవర్గాలూ, భారత ప్రభుత్వమూ సరిగ్గా దీన్నే చెబుతున్నాయి. ఉల్ఫా-టాటా ఒప్పందంపై ఈశాన్య భారతదేశంలో వెలికివస్తున్న అంశాలు సామ్రాజ్యవాదులూ, ఐ.ఎస్.ఐ. వంటి విదేశీ ఏజెంట్లతో పాటుగా ఈశాన్య భారతదేశ ఉద్యమాల్లో స్థానిక (నేటివ్) దళారులూ, ప్రభుత్వ సంస్థలూ ఎలా చొరబడుతున్నాయో వెలుగులోకొస్తున్నాయి'' అని మరింతగా జోడించడంద్వారా రెడ్‌ఫ్లాగ్ దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదకర వైఖరికే దిగజారిపోయింది. ఇటువంటి ప్రకటనలు సారాంశంలో ఈ ప్రాంతాలలో జాతుల అణచివేత ఉనికినే తిరస్కరిస్తున్నాయి. ఇక 'రెడ్‌స్టార్' పత్రిక ఈ అంశానికి అదనంగా కలుపుతున్నదేమిటంటే, ''విప్లవానికి అడ్డదారులు వెతకడానికై ఉల్ఫాతో ఐక్యసంఘటనను ఏర్పర్చుకున్న 'విప్లవకారుల'పై (అంటే పీపుల్స్‌వార్ పార్టీ అనే అర్ధం) ఎవరైనా సానుభూతినే ప్రదర్శించగలరు. వీరు సామ్రాజ్యవాదుల, దళారుల ఉచ్చులో కూరుకుపోతున్నారంతే''.

అడగకుండానే మాపై సానుభూతిని చూపినందుకుగాను 'రెడ్‌ఫ్లాగ్'కి మేం కృతజ్ఞతలు చెబుతున్నాం. ప్రతీఘాతుక భారతీయ రాజ్యం ద్వారా వేలాదిమందిగా ఊచకోత కోయబడుతున్న పీడిత జాతులకు యీ సానుభూతిని అట్టిపెట్టివుంటే మరింత బాగుండేది. ఇంతకూ, భారతదేశం జాతుల పీడనా సమస్య అసలుందా లేదా అభ్ను ప్రశ్నకు రెడ్‌ఫాల్గ్ సమాధానమిచ్చి తీరాలి. వుందనుకుంటే మనం ఆ పీడనను వ్యతిరేకించాలా వద్దా? ఒకవేళ పీడనకు గురవుతున్న జాతులే ఆ పీడనను వ్యతిరేకిస్తుంటే, అలాంటపుడు మనం వారిని బలపర్చాలా వద్దా? అవునా కాదా!! వారి విధానాలూ, ఎత్తుగడలూ సమస్యను ఎత్తిచూపే పద్ధతి వంటివి అపసవ్యంగా వుంటే, పీడనకు వ్యతిరేకంగా తిరుగుబాటును మనం బలపర్చాలా వద్దా అన్నదానికి సమాధానమిచ్చిన తర్వాతే మనం పై అంశాల్లోకి పోవాల్సివుంటుంది. మనం ఒకసారి పీడనకు వ్యతిరేకంగా తిరుగుబాటును బలపర్చాక అప్పుడు కార్మికవర్గ పార్టీ యీ ఉద్యమాలను కార్మికవర్గ సూత్రాలననుసరించి నడపాల్సివుందని సూచన యివ్వాలి. ఆ తిరుగుబాటును ప్రభావితం చేయగలదా లేదా అన్నది ఆ ప్రాంతంలో కార్మికపార్టీ సంతరించుకున్న బలంమీదనే ఆధారపడివుంటుంది.

సామ్రాజ్యవాదుల, ఐ.ఎస్.ఐ. చొరబాటు సమస్య అనే పాలకవర్గాల ప్రధాన కథనాన్ని యిపుడు రెడ్‌ఫ్లాగ్ కూడా ఎత్తుకున్న యీ కథనాన్ని మనం యిపుడు చొరబాటు అభ్నది యిపుడు చర్చలోని అంశంతో పొసగని విషయమే. ట్రేడ్ యూనియన్ ఉద్యమాల, విద్యార్థి ఉద్యమాల, సామాజిక ఉద్యమాల, కమ్యూనిస్టు ఉద్యమాల అన్నింట్లో చొరబడేందుకు సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తారు (ప్రయత్నిస్తున్నారు కూడా). ఈ కారణంగా మనం అన్ని ఉద్యమాలను వ్యతిరేకించాల్సిందేనా? ఉద్యమాలను వ్యతిరేకించడం ద్వారా కాక, చొరబాటుదారులను గుర్తించి వారిని తన్ని తరిమేయడం ద్వారానే చొరబాటు సమస్యను

ఎదుర్కోవాలి. సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలను తెల్చుకోవడంతో సహా పలు కారణాల మూలంగా సామ్రాజ్యవాద శక్తి ఒకానొక ఉద్యమానికి తోడ్పడడం అనే మరో సమస్య ఎదురవుతుంది. ఇలాంటి సందర్భాలలో సైతం ఆ సామ్రాజ్యవాద శక్తి మద్దత్తుని ఎండగట్టాల్సిన అవసరమే వుంది. కానీ ఈ ఒక్క కారణం వల్లే మనం జాతుల పీడనకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉద్యమాన్ని మొత్తంగా వ్యితిరేకించాల్సిన అవసరం లేదు. మరి వియత్నమీయులతో సహా అనేక జాతుల విముక్తి ఉద్యమాలను సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదులు బలపరిచి వుండలేదా? అయితే ఆ కారణమాత్రంగానే మనం వియత్నమీయుల ఉద్యమాలను వ్యతిరేకించామా? దాన్ని బలపరుస్తూనే సామ్రాజ్యవాదుల పాత్రపై మనం విమర్శనాత్మకంగా వుండాలి.

ఇపుడు అసలు విషయానికొద్దాం. కేవలం కార్మికవర్గం ఆధ్వర్యంలోని జాతుల ఉద్యమాలనే బలపర్చి తక్కిన ఉద్యమాలన్నింటినీ వ్యతిరేకించాలన్నదే 'రెడ్‌ఫ్లాగ్' ప్రాథమిక వైఖరి. 1996 ఏప్రిల్ రెడ్‌స్టార్ సంచిక ''కార్మికవర్గ నాయకత్వం కిందే జాతుల సమస్య ప్రగతిశీలంగా పరిష్కరింపబడగలదని అది నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగంగా మాత్రమే వంటుందని'' పేర్కొంది. దీనికి సంబంధించి ఏ వివాదమూ లేదు. అయితే ఈ ప్రాతిపదికన రెడ్‌ఫ్లాగ్ చేపట్టినట్లుగా కార్మికవర్గం ఆధ్వర్యంలో ????, నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగంకాని అటువంటి ఉద్యమాలన్నీ ప్రతీఘాతుకమేనని వాటిని వ్యతిరేకించాల్సిందేననీ మనం కూడా నిర్ధారణకు వచ్చామంటే మనం తీవ్రమైన తప్పులే చేస్తుంటాం.

జాతుల సమస్య ''కార్మికవర్గ నేతృత్వంలో, NDRలో అంతర్భాగంగా'' మాత్రమే పరిష్కరింపబడుతుందని చెప్పాలి. కొత్తగా కనుగొన్న విషయమేం కాదు. ఒక జాతుల సమస్యకే కాక దేశమెదుర్కొంటున్న ప్రతి సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమస్యలకు కూడా సోషలిజంలో తొలి అడుగులో యిదే అంతిమ పరిష్కారం. ఇది అన్ని సమస్యల పరిష్కారానికి పదేపదే జీవించబడే తారకమంత్రంగా అయిపోయింది. అయితే దురదృష్టవశాత్తు వాస్తవ జీవితమూ, దాని సమస్యలూ ఒక్క యంత్రపు దెబ్బకే సమసిపోలేనంత పెను సంక్లిష్ట భరితంగా వుంటున్నాయి. ఇది అంతిమ పరిష్కారంగానే వుండొచ్చు. కానీ ఆ మార్గంలో పలు ఎగుడుదిగుడులున్నాయి. ఏ మార్గం సరైంది అన్నదే యిక్కడి ప్రశ్న.

ఈ విషయంలో రెడ్‌ఫ్లాగ్ జాతుల సమస్య పరిష్కారానికి పరమ ఉదాహరణా వున్న సోవియట్ యూనియన్‌ని ఒక ఉదాహరణగా చూపించింది. నిజమే కావచ్చు. కానీ అక్కడ కార్మికవర్గం జాతులన్నింటిపైనా నాయకత్వాన్ని వహించివుంది. మనం అటువంటి పరిస్థితిని గురించి మాట్లాడడంలేదు. కాబట్టి యిక్కడ వివాదం లేదు. అయితే కార్మికవర్గం నాయకత్వం వహించని కారణంగా పెటీబూర్జువాలు, జాతీయ బూర్జువాలు, దళారీ బూర్జువాలు వంటి పలు ధోరణులు 'చొరబడే' అవకాశమున్నటువంటి జాతుల ఉద్యమాలను మనం బలపర్చవచ్చా అన్న అంశంమీదే వివాదం పుట్టుకొస్తున్నది. ఇక్కడే రెడ్‌ఫ్లాగ్ బలపర్చకూడదని చెబుతోంది. మద్దత్తు బేషరతుగా వుండకూడదంటున్నప్పటికీ మనం వాటిని బలపర్చాలనే అంటున్నాం.

ఈ అంశంపై లెనిన్, స్టాలిన్‌లు చాలా స్పష్టంగానే వున్నారు. ఉదాహరణకి, నార్వే జాతీయ విముక్తి పోరాటం రాచరికం చేతుల్లోకి పోయే అవకాశమున్నప్పటికీ లెనిన్ దాన్ని బలపర్చాడు. నార్వే జాతి అణచివేతను వ్యతిరేకించి దాని విడిపోయే హక్కును బలపరుస్తూనే నార్వే రాజరికాన్ని కూలదోయాలన్న డిమాండ్‌ని నార్వే కార్మికవర్గం ప్రజాస్వామికవాదులే చేయాలని లెనిన్ సూచించాడు. ఇక ''జాతులకు తమ వ్యవహారాలను తమ యిష్టానుసారం చక్కదిద్దుకునే హక్కు వుందని, తమ జాతీయ సంస్థలను, అవి ఉపయోగకరమైనవైనా, హానికరమైనవైనా పరిరక్షించుకునే హక్కు వాటికుందని, ఒక జాతి జీవితంలో నిర్బంధంగా ఎవరూ జోక్యం చేసుకోలేరని (ఎవరికీ ఆ హక్కు లేదు), అలాగని జాతుల యొక్క హానికరమైన సంస్థలకు వ్యతిరేకంగా సోషల్ డెమొక్రసీ (అంటే ఆనాటి కమ్యూనిస్టు పార్టీలు) దాడి సల్పదని, ఆందోళన చేయదని, దీని అర్థం కాదని'' స్టాలిన్ స్పష్టంగా చెప్పాడు. (స్టాలిన్ కలెక్టెడ్ వర్క్స్, సంపుటి - 2). ఇక్కడ జాతులకు తమ సొంత భవిష్యత్తును తామే నిర్ణయించే హక్కుందని, అయితే వాటి విధానాలు కార్మికవర్గ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వున్నప్పుడు ఆ విధానాలపై దాడిచేయాలని, ఆందోళన చేయాలని స్టాలిన్ స్పష్టంగానే చెప్పాడు. కాబట్టి భారతదేశంలో విడిపోవడంతో సహా తమ స్వయంనిర్ణయాధికార హక్కులకై కొన్ని జాతులు ఎలుగెత్తి చాటుతున్నప్పుడు సాధ్యమైనంతమేరకు వాటి తప్పుడు ధోరణులను ఎదుర్కొంటూనే ఆ ఉద్యమాలను బలపర్చాల్సిన అవసరం వుంది.

చివరగా, స్టాలిన్‌ని వుల్లేఖిస్తూ రెడ్‌స్టార్ యిలా చెప్పింది : ''సామ్రాజ్యవాదాన్ని బలపర్చడానికి దాన్ని నిలబెట్టడానికి కాకుండా దాన్ని బలహీనపర్చి కూలదోసే స్వభావం గల జాతుల ఉద్యమాలను బలపర్చి తీరాలి''. సామ్రాజ్యవాదం యీరోజు భారతదేశంలోని తన ప్రధాన బలసంపత్తిని ఢిల్లీలోని దళారీ, అర్ధభూస్వామ్య ప్రభుత్వం నుండి, బ్రహ్మాండమైన భారతీయ రాజ్య యంత్రాంగం నుండి పోరాడుతున్నది. జాతుల ఉద్యమాలు భారత ప్రభుత్వాన్ని, దాని రాజ్య యంత్రాంగాన్ని లక్ష్యంగా చేసుకున్నంతకాలం అది ఆ మేరకు సామ్రాజ్యవాదాన్ని బలహీనపర్చగలదు. కాబట్టి యీ రకంగా చూసినా యీ ఉద్యమాలను బలపర్చాలి.

**ముగింపు :**

అనేక సంవత్సరాలుగా సి.పి.ఐ. (ఎమ్.ఎల్) రెడ్‌ఫ్లాగ్ గిరిగీసి కూర్చునివున్నది. ఎన్నికల బహిష్కరణలోనే కాదు, వాటిలో పాల్గొనడానికి సంబంధించి కూడా అది గిరిగీసుకుని వుండిపోయింది. మొదట్లో యావత్ ఉద్యమంలోని రివిజనిస్టులపై దాడి సల్పి విప్లవకారుల పక్షం వహించింది. మొదట్లో విప్లవశక్తులతో ఐక్యతకు ప్రయత్నించింది. ఇపుడు రివిజనిస్టులతో వేదికను పంచుకుంటున్నది. పెరూ, ఫిలిప్పైన్స్ సాయుధ పోరాటాలను

తరువాయి 9వ పేజీలో

# రాజీపడని కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పోల్‌పాట్‌ని స్మరించుకుందాం.

కొద్ది నెలల క్రితం ఒకప్పటి కంపూచియా ఖ్మేర్‌రోజ్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మరణించాడు. వయస్సు 70సం॥లు. బహుశా కామ్రేడ్ స్టాలిన్ తర్వాత అంతటి ద్వేషానికి గురయిన కమ్యూనిస్టులలో పోల్‌పాట్ ఒకరు. సామ్రాజ్యవాదులూ, సోషల్ సామ్రాజ్యవాదులూ ఖ్మేర్‌రోజ్ (ఎర్ర ఖ్మేర్) గురించి దాని నాయకుడైన కా॥పోల్‌పాట్ గురించి ఉన్మాదావస్థకు గురయినారు. 1975-79 మధ్య వారి కొద్దికాలం పాలనలో పదినుంచి ఇరవై లక్షల మంది ప్రజలను చంపారని ఆరోపిస్తూ, కా॥పోల్‌పాట్, తదితర ఖ్మేర్‌రోజ్ నాయకులకు వ్యతిరేకంగా అమెరికా సామ్రాజ్యవాదులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్మాదపూరిత ప్రచారానికి దిగారు. అయితే, ఈ అమెరికన్ బందిపోట్లే జపాన్‌పై రెండు అణుబాంబులను ప్రయోగించి లక్షలాది మందిని చంపేశారు. ఇండోనేషియాలో సుహార్తోతో కుమ్మక్కై 15లక్షల మంది కమ్యూనిస్టులను ఊచకోత కోయించిందీ వీళ్ళే. వేలాదిమందిని హతమార్చిన ఫాసిస్ట్ నియంతృత్వ పాలనలను ప్రతిష్టింపజేసేందుకై ఆలెండీ, లుముంబాలతో పాటు అనేకమంది ప్రగతిశీల నాయకులను చంపిందీ వీళ్ళే. లక్షలాదిమంది ప్రగతిశీల వాదులను, కమ్యూనిస్టులను చంపేసిన నిరర్థకులైన నియంతలు పలువురిని దక్షిణ అమెరికాలో ప్రతిష్టించిందీ వీళ్ళే. వేలాది మంది పాలస్తీనీయులను ఊచకోతకోసిన యూదు జాతీయ మాఫీ యాను ఇజ్రేల్‌లో గద్దెకెక్కించిందీ వీళ్ళే. మధ్య అమెరికాలో వేలాదిమందిని చంపివేసేందుకై కిరాయి సైనికులను (కాంట్రాలు) ఉపయోగించిందీ వీళ్ళే. ఉన్మాదపూరిత వైమానిక బాంబుదాడుల ద్వారా రెండులక్షల మంది ఇరాకీ పౌరులను చంపివేసిందీ వీళ్ళే. ప్రపంచ ప్రజల రక్తంలో చేతులు ముంచిన ఈ కసాయి హంతకులకు ఇతరులపై తీర్పు చెప్పేందుకున్న హక్కు ఏపాటిది మరి? అయితే అసలు నిజమేమిటి?

1970ల మొదట్లో ఇండోచైనా (వియత్నాం, లావోస్, కంపూచియా) లో యుద్ధం పరాకాష్టకు చేరిన సమయం. అమెరికన్ సామ్రాజ్యవాదులను వియత్నామీయులు చావుదెబ్బ కొడుతుండటంతో అంతర్యుద్ధం పొరుగుదేశాలైన లావోస్, కంపూచియాల్లోకి వ్యాపించింది. సి.ఐ.ఎ కంపూచియాలో జాతీయవాది అయిన సిహనౌక్ రాజును కూలగొట్టి తన కీలుబొమ్మ లోన్‌నాల్‌ని గద్దెకెక్కించింది. దాంతో అంతవరకూ చరిత్ర కనీవినీ ఎరుగని పాశవిక బాంబుదాడులు, ఊచకోతలు మొదలయినాయి. ఈ బీభత్సానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కా॥పోల్‌పాట్ నాయకత్వంలోని ఖ్మేర్ రోజ్ పార్టీ కమ్యూనిస్టులను, దేశభక్తిపరులను సమీకరించింది. విచ్చలవిడి బాంబుదాడులూ, రసాయనిక ఆయుధాలూ తదితరాల ద్వారా అమెరికా నాలుగులక్షల మంది కంపూచియా ప్రజలను హతమార్చడమేకాదు. (అనధికార లెక్కలు మరింత ఎక్కువగా వున్నాయి.) దాని సాగుభూమిలో చాలాభాగాన్ని నాశనం చేసింది. దాదాపు 20 లేక 30 లక్షలమంది ప్రజల8 రాజధాని నాంపెన్ నగరానికి తరలిరాక తప్పింది కాదు. వీళ్ళు వ్యభిచారం వంటివాటిద్వారా అమెరికన్ సైనికులకు సేవచేస్తూ జీవనం గడిపారు. ఈ అత్యంత భయంకరమైన దాడిలో అమెరికాను, దాని కీలుబొమ్మలను సమర్థంగా ప్రతిఘటించేందుకు గానూ కా॥పోల్‌పాట్ ఖ్మేర్‌రోజ్‌ను నడిపాడు.

అయితే వియత్నామీయులు విజయం పొందేనాటికి ప్రపంచమంతటా అమెరికాతో పోటీపడుతూ సోవియట్ యూనియన్ అప్పటికే అగ్రరాజ్యంగా మారిపోయివుంది. వియయ్నాం పాలకులు దూరప్రాచ్యంలో సోవియట్ ప్రధాన ఏజెంట్లుగా పనిచేసి లావోస్, కంపూచియాల ప్రతిఘటనను చల్లార్చేందుకు సోవియట్ విధానపు పనిముట్లుగా వాటిని మార్చేందుకు ప్రయత్నించారు. లావో పార్టీ దాని ప్రతిఘటన లొంగిపోయింది కానీ ఖ్మేర్‌రోజ్‌కి నాయకత్వం వహించిన కా॥పోల్‌పాట్ వియత్నాం ప్రతిపాదించిన అమెరికాతో రాజీని తిరస్కరించటమే గాక తనసొంత శ్రేణుల్లోని సోషల్ సామ్రాజ్యవాద లొంగుమాటు శక్తులతో కూడా తీవ్రమైన పోరాటం జరిపాడు. ఈ అత్యంత కష్టభూయిష్టమైన సంక్లిష్ట పరిస్థితుల్లో అందరికీ వ్యతిరేకంగా పోరాడుతూ, కంపూచియా ప్రజలను ముందుకు నడిపించిన కా॥పోల్‌పాట్ అమెరికా సామ్రాజ్యవాదులను కూలద్రోసి 1975లో అధికారం చేజిక్కించుకున్నాడు. కంపూచియాలో కమ్యూనిస్టు విజయం సామ్రాజ్యవాదులకేగాక వియత్నాం లావోస్ పోరాటాలకు విజయవంతంగా విద్రోహం చేసిన రివిజనిస్టులకు కూడా పెనుదెబ్బలాగా తగిలింది. కంపూచియా, ఖ్మేర్‌రోజ్ పార్టీలు దూరప్రాచ్యంలో వెలుగుచూపే అరుణతారలాగా వెలిగాయి.

బాంబుదాడులతో నాశనమైపోయిన దేశంతో రాజధాని నగరంలో ఆకలితో అలమటిస్తున్న అశేష ప్రజానీకంతో, సామ్రాజ్యవాదులు, సోషల్ సామ్రాజ్యవాదులు ఇరువురి ఆర్థిక దిగ్బంధనంతో వియత్నామీయుల నిరంతర విద్రోహ, అంతరాయాలతో, సరిహద్దుల వైపునుంచి సైనికపరమైన ప్రమాదాలు, దురాక్రమణలతో తలపడిన ఖ్మేర్‌రోజ్, నాంపెన్‌నుంచి పెను ఎత్తున ప్రజల తరలింపు వంటి కొన్ని తీవ్ర చర్యలను చేపట్టి ప్రజల ప్రజాస్వామిక వ్యవస్థను సంఘటితపర్చింది. ఈ క్రమంలో వేలాదిమంది ఆకలిదప్పుల మూలంగా మృత్యుబారిన పడ్డారు. దేశాన్ని వదిలిపెడుతూ అమెరికన్లు అందించిన కానుకే ఈ మరణాలు. ఇప్పుడీ మరణాలు కా॥పోల్‌పాట్ మారణకాండలో భాగంగా చిత్రింపబడుతున్నాయి. తన నాలుగేళ్ళ పాలనలో ఖ్మేర్‌రోజ్ సామ్రాజ్యవాదులు దిగ్బంధనాన్నే కాక వియత్నాం నిరంతర విద్రోహాన్ని, దురాక్రమణను కూడా చవిచూసింది. కా॥పోల్‌పాట్ నేతృత్వంలోని ఖ్మేర్‌రోజ్ దురాక్రమణ దారులను ఎదుర్కోగలగడమేగాక ఆర్థిక, సామాజిక వ్యవస్థను సంఘటితం చేసింది కూడా.

తర్వాత 1979లో వియత్నామీయులు నాలుగులక్షలమంది కిరాయి బలగాల దన్నుతో కంపూచియాపై భారీ దాడిని ప్రారంభించారు. ఒక అద్భుతమైన సైనిక వ్యూహంలో పోల్‌పాట్ అధికారపు మూలస్తంభాలను తరలించేందుకై ఖ్మేర్‌రోజ్‌ని నడిపించి గెరిల్లా యుద్ధాన్ని సాగించేందుకై అడవుల్లోకి వెనుదిరిగాడు. ఇక వియత్నామీయులు వారి కీలుబొమ్మలూ తాము చేజిక్కించుకున్న ప్రాంతంపై పట్టుసాధించడానికి ప్రయత్నించినపుడు వేలాది, లక్షలాది మంది చంపబడ్డారు. పోల్‌పాట్ 1980లలో వియత్నాం దురాక్రమణ దారులతో వారి కీలుబొమ్మలతో పోరాడేందుకై జాతీయవాదులతో (ఇప్పుడు వీరినే 'ఫ న్‌సిన్ పెక్' పార్టీగా పిలుస్తున్నారు) ఐక్యసంఘటన

గట్టి ఖ్మెర్‌రోజ్‌ని నడిపించాడు.

ఈ కాలం పొడవునా మావో నాయకత్వంలోని చైనా కమ్యూనిస్టుపార్టీ మాత్రమే కంపూచియా ప్రజల వైపున ఖ్మెర్‌రోజ్ పక్షాన నిలిచింది. అయితే చైనా రివిజనిస్ట్ దేశంగా మారటంతో ఆ మద్దతు ఆగిపోయింది. చైనా ఇపుడు ఖ్మెర్‌రోజ్ ప్రతికక్షి అయిన ఫాసిస్ట్ హూన్‌సేన్‌ని బలపరుస్తోంది. మూడు దశాబ్దాలుగా ఈచిన్న కంపూచియా దేశం తొలుత అమెరికా సామ్రాజ్యవాదులూ, తర్వాత సోషల్ సామ్రాజ్యవాదులచేత నెత్తురోడుతోంది. ఈ విధ్వంసం గుండానే పోల్‌పాట్ నేతృత్వంలోని ఖ్మెర్‌రోజ్ సామ్రాజ్యవాదానికి, రివిజనిజానికి వ్యతిరేకంగా సమర్థంగా పోరాడింది. అయితే గత కొన్ని సం॥లుగా పలువురు అధినాయకులు శత్రువుకు లొంగిపోవటంతో ఖ్మెర్‌రోజ్ అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయింది. కానీ తనసొంత పార్టీలోని ఏకాకి అయిపోయి, ఒకప్పటి సహచరులచేతే నిర్బంధింపబడినప్పటికీ కామ్రేడ్ పోల్‌పాట్ తుదిదాకా దృఢంగానే నిలబడినట్లు కన్పడుతోంది.

1970, 1980ల కాలంలో రెండు దశాబ్దాలపాటూ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో కా॥ పోల్‌పాట్ అత్యున్నత నాయకుడిగా ఖ్మెర్‌రోజ్ అద్వితీయపాత్రను వహించింది. 1975-79 కాలంలోని తీవ్రమైన కష్టభూయిష్ట పరిస్థితులలో కొన్ని తీవ్ర తప్పులూ, లోపాలూ జరిగి వుండవచ్చుగానీ, అప్పటి మరణాల్లో చాలాభాగం అమెరికన్ల వియత్నామీయుల ఊచకోత ఫలితంగానో, లేక అంతర్యుద్ధంలో భాగంగానో లేక అమెరికన్ సైనిక బలగాలు విధ్వంసంవల్ల సంభవించిన ఆకలి దప్పుల కారణంగానో జరిగాయి. ఖ్మెర్‌రోజ్‌ని, మూడు దశాబ్దాలపాటు రాజీ లేకుండా నడిపిన దాని నాయకుడిని చరిత్ర నిస్సందేహంగా రుజువు చేస్తుంది.

# ప్రపంచ వాణిజ్య సంస్థకి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్త నిరసన

హైదరాబాదు నగరంలో డబ్ల్యూ.టి.వో.కి వ్యతిరేకంగా జరిగిన భారీ ప్రదర్శన, సమావేశం గురించి గత సంచికలో చూశాం. ఇది 1998 మే నల 18-20 తేదీలలో జెనీవాలో WTO సభ్యదేశాల రెండవ ప్రాతినిధ్య (ministerial) సమావేశం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థకి వ్యితిరేకంగా జరిగిన ప్రపంచవ్యాప్త ప్రజాసమీకరణలో భాగం. ప్రపంచవ్యాప్తంగా ఈ విధంగానే జరిగిన నిరసన ఎపదర్శన వివరాలను యిపుడు చూద్దాం.

ఇంతవరకూ ఐదు ఖండాలలోని రెండు దేశాల నుండి 1998 ఏప్రిల్-మే నెలల్లో జరిగిన చిన్నా పెద్ద నిరసన ప్రదర్శనల రిపోర్టులు తెలిశాయి. WTO, IMF, ప్రపంచబ్యాంకు వంటి బహుళ వాణిజ్య సంస్థల (multilateral) ప్రజా వ్యతిరేక, దోపిడీ పాత్ర ప ట్ల పెరుగుతున్న జాగరూకతకు చిహ్నంగా నిలిచిన యీ ప్రదర్శనలు పలు చోట్ల పోలీసులు బలగాల ఆగ్రహాన్ని చవిచూడాల్సివచ్చింది. తమ ఉమ్మడి శత్రువైన సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచమంతటా ప్రజల ఉమ్మడి పోరాటాలలో ఒక ముందడుగుగా కూడా యీ ప్రదర్శనలు స్ఫురించాయి. వాటిలో కొన్ని ప్రధాన చర్యల సంక్షిప్త వివరణను యిపుడు తెలుసుకుందాం.

యూరప్‌లో జర్మనీ యొక్క మూడు కేంద్రాలు - ఉత్తర, తూర్పు, మధ్య - నుండి సైక్లిస్టులు, ట్రాక్టర్లు బండ్లుదీరి స్విట్జర్‌లాండ్‌లోని జెనీవా వైపుగా తరలిపోయాయి. ఈ వాహనాల బార్లు (caravans) వివిధ పట్టణాలలో ఆపివేయబడినాయి. ఆగినచోటల్లా స్థానిక అతిథులు వారితో చర్చలను, వీడియో ప్రదర్శనలను, బహిరంగ ప్రదర్శనలను నిర్వహించారు. జర్మనీలో సైనిక విమానాశ్రయంగుండా పోతున్న ఒక వాహనాల బారును పోలీసులు నిరోధించారు. స్విట్జర్లాండ్ సరిహద్దుల వద్ద విస్తృత సంఖ్యలో ఎపజలు యీ బారుకు ఎదురేగి వచ్చినందువల్ల స్విట్జర్లాండ్ పోలీసులు ఆ జనవాహినిని నిరోధించలేకపోయారు. అయితే రెండవ రోజున భారీ సంఖ్యలోని పోలీసులు సభ్యులనందరినీ అరెస్టుచేసి కొంతమంది వస్తువులను కొల్లగొట్టి స్విస్ జాతీయేతర సభ్యులను దేశం నుండి బహిష్కరించి వారిని ఫ్రెంచి సరిహద్దుల వద్ద వదలిపెట్టారు.

బెర్లిన్‌లో వెయ్యి మంది ప్రజలతో జరిగిన ఒక హిరంగ కార్యక్రమం ముగ్గురి అరెస్టుకు దారితీసింది. కొంతమందిని పోలీసులు కొట్టారు. బెల్జియంలో ల్యూవెన్ అనే చిన్న పట్టణంలో 250 మంది ప్రజలు ప్రదర్శన చేశారు. నెదర్లాండ్స్‌లో అట్రెక్ట్ వద్ద 800 మంది ప్రజలు ఐదు గంటల పాటు నిర్వహించిన పెద్ద నృత్య కార్యక్రమం వల్ల ప్రధాన స్టేషన్‌కి సమీపంలోని ఆరు వరుసల (six lane) ప్రధాన రహదారిని దిగ్బంధించివేసింది. ఆస్ట్రియాలో మే నెల 20వ తేదీన వివిధ సామాజిక, పర్యావరణ సంస్థల నుండి వెయ్యి మంది ప్రజలు వియన్నాలో నిరసన ప్రదర్శనలో పాలుపంచుకున్నారు. చివరకు ఇజ్రాయిల్‌లో సైతం ఊరేగింపులో 500 మంది ప్రజలు పాల్గొన్నారు.

తూర్పు యూరప్‌లో ప్రేగ్ నగరంలో మూడు వేల మంది ప్రజలు గుమికూడిన అతి పెద్ద ప్రదర్శనలకు చెక్ రిపబ్లిక్ సాక్షీభూతమై నిలిచింది. వాళ్ళు వాయిద్యాలతో, తోలుబొమ్మలాటలతో, కాగడాల ప్రదర్శనతో నగర ప్రధాన రహదారిని దిగ్బంధించివేశారు. తర్వాత పోలీసులు ప్రదర్శనపై లాఠీలతో విరుచుకుపడి నిలిపివేశారు. ప్రదర్శనలోకి దూసుకువచ్చిన ఒక పోలీసు కారును జనం తలకిందులుగా పడవేసింది. ఈ దాడి తర్వాత 300 మంది ప్రదర్శనను కొనసాగించి కెంటకీ, మెక్‌డోనాల్డ్ సంస్థల కిటికీలను బద్దలుగొట్టారు.

ఫిన్లాండ్‌లో తుర్కు వద్ద ఒక కార్యక్రమంలో రెండు వేల మంది ప్రజలు పాల్గొన్నారు. రష్యాలో విప్లవ విద్యార్థి కమిటీకి చెందిన విద్యార్థులు యూరోవెజ్ పట్టణంలో పది వేల మందితో ఒక పెద్ద సమావేశం జరిపారు.

లాటిన్ అమెరికాలోకెల్లా అతి పెద్ద ప్రదర్శన బ్రెజిల్‌లో జరిగింది. దేశంలోని నాలుగు ప్రధాన కేంద్రాల నుండి సాగిన ప్రదర్శన మే నెల 20వ తేదీన రాజధానీ నగరమైన బ్రెజీలియాను చేరుకుంది. దేశ వ్యాప్తంగా యాభై వేల మంది ప్రజలను సమీకరించిన ఈ ప్రదర్శనకు సి.యు.టి. (సెంట్రల్ యూనియన్ ఆఫ్ వర్కర్స్), సి.ఎమ్.పి. (సెంటర్ ఆఫ్ పాపులర్ మూమెంట్స్), క్యాఫాగ్ (వ్యవసాయ కార్మికుల సమాఖ్య), సి.ఎన్.బి.బి. (నేషనల్ కాన్ఫరెన్సు ఆఫ్ బిషప్స్), జాతీయ విద్యావేదిక, సమరశీలత కలిగిన 'భూమిలేని నిరుపేదల ఉద్యమ సంఘం సూపర్‌బజార్లపై వాణిజ్య ప్రభుత్వ ఆహార అంగళ్ళపై దాడి సల్పి బ్రెజిల్‌లోని నాలుగు కోట్ల మంది ప్రజలు ఆకలిబాధ బారిన పడినారన్న వాస్తవాన్ని వెలికివచ్చింది. బడా భూస్వాముల ఎస్టేట్లను స్వాధీనపర్చుకోవడాన్ని కూడా ఎమ్.ఎస్.ఎల్. కొనసాగించింది. ఈమధ్యే పెయాంబుకోకి చెందిన రెండు అతి పెద్ద ఎస్టేట్లను అది స్వాధీనపర్చుకుంది. చిలీలో WTOపై ఏర్పర్చిన ఒక వేదిక వద్ద మెక్సికో, బ్రెజిల్, కొలంబియా, అర్జెంటీనా, ఉరుగ్వే, పెరాగ్వే, అమెరకా, కెనడా, జపాన్, ద క్షిణ కొరియాల నుండి విస్తృత సంఖ్యలో ప్రజలు హాజరైనారు.

ఫిలిప్పైన్స్‌లో జాలర్ల ఉద్యమం, రైతాంగ సంస్థ, కె.ఎమ్.పి. సంస్థలకు చెందిన వేలాదిమంది ప్రదర్శనకారుల అధ్యక్షభవనం వద్ద నిరసన ప్రదర్శన జరిపారు.

కెనడాలో టొరొంటో పట్టణంలో అత్యంత జనసమ్మర్దపు బ్లోర్ వీధి లో 800 మంది ప్రజలు తోలుబొమ్మలాటలో, వీధి నాటకాల వంటి కళారూపాలను ప్రదర్శించారు. తర్వాత పోలీసులు ఈ ప్రదర్శనపై దాడి జరిపారు. జనం చెల్లాచెదురయింది. ముగ్గురు అరెస్టయినారు. తర్వాత అరవై మంది ప్రదర్శనకారులు పోలీసు స్టేషన్‌కి ఊరేగింపుగా పోయి ఆ ముగ్గురి విడుదలను డిమాండుచేసినపుడు పోలీసులు మరొకరిని అరెస్టుచేశారు.

అమెరికాలో బర్కిలీ వద్ద 500 మంది పతకాలు, సైకిళ్ళు,

# జింబాబ్వేలో తిరుగుబాటు

1998 జనవరిలో జింబాబ్వేలో ప్రజాబాహుళ్యపు తిరుగుబాటు రగుల్కొంది. వేలాదిమంది ప్రజలు వీధుల్లోకి వచ్చి బారికేడ్లను బద్దలుగొడుతూ యినుప కడ్డీలతో తమను తాము రక్షించుకుంటూ దేశాధ్యక్షుడు ముగాబే గద్దె దిగాల్సిందే అని డిమాండుచేస్తూ పోలీసులతో తలపడినారు. ఇది ఆహార దాడులు, స్థానిక నిరసన ప్రదర్శనల రూపంలో మొదలై తిరుగుబాటు స్థాయికి పెరిగింది.

అంతకు రెండు నెలల క్రితం కార్మికవర్గం మొత్తం సాధారణ సమ్మెకి దిగినపుడు నిప్పురవ్వ రాజుకుంది. ఈ ప్రజాబాహుళ్యపు చర్య నిరంకుశ, నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఆత్మవిశ్వాసాన్ని కలిగించింది. రెండు సం॥ల నుండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల ఆగ్రహం, ద్వేషం వరుస సమ్మెలలో ప్రతిబింబించింది. మహానగరాలలో 45 నుంచి 70 దాకా అధి కారికంగానే ప్రకటింపబడ్డ నిరుద్యోగితతో ప్రజారాసులు అప్పటికే ఆకలిదప్పులు, దారిద్ర్యపు భయానక పరిస్థితులలో నలుగుతూ వున్నప్పుడు గత సంవత్సరం చివరలమో నిత్యావసర వస్తువులు ధరల భారీ పెరుగుదలతో (IMF ప్రోద్బలంతో) అగ్గి రాజుకుంది. అంగళ్ళ బహిష్కరణతో మొదలైన ప్రజాందోళన కార్మికులు నిరసన తెలుపుతూ చేసిన సమ్మెతో వీధి పోరాటంగా రూపుదాల్చింది.

'తిరుగులేని షాపింగ్'గా స్థానిక ప్రజలు పిలుచుకున్న ఈ దాడులలో అనేక షాపులు కొల్లగొట్టబడి ఖాళీ అయిపోయాయి. తమకు అంత.... దక్కనీయకుండా చేసిన ఆహారం, సబ్బులు, బట్టలు వంటి నిత్యావసర వస్తువులను కార్మికులు, నిరుద్యోగులు యధేచ్ఛగా మోసుకుపోయారు. 24 గంటలలోపే సమ్మెలు, దాడులు దేశమంతా పాకిపోయాయి. అది సరైన జీవన స్థితిగతుల కోసం, రాజకీయ స్వాతంత్ర్యంకోసం, MNCల దేశీయ కులీనవర్గాల ఆధిపత్యం అంతంకోసం, సాధారణ ప్రజలు చేసిన యుద్ధం, మెజారిటీ ప్రజలు దుర్భర దారిద్ర్యంలో మునిగి తేల్తుండగా, తెల్ల నల్ల జాతులలోని చిన్న సంపన్నవర్గం అపార

**తరువాయి.....**

బ్యానర్లతో వీధుల్లోకి వచ్చారు. కొన్ని ముఖ్యమైన వీధులలో సాధారణ కార్యకలాపాలను అడ్డుకుంటూ రోజు పొడవునా పలు కార్యక్రమాలు కొనసాగాయి. అయితే యిక్కడ కూడా పోలీసులు గుంపును చుట్టుముట్టి బలవంతంగా వారిని చెదరగొట్టారు. ప్రజలు సీసాలతో ఎదుర్కొన్నారు. ఈ ఘర్షణలో నలుగురు నల్లవారు అరెస్టయినారు.

ఇక ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ప్రదర్శనకారులు రెండు గంటల పాటు పోలీసులతో తలపడ్డారు. సిడ్నీలో నాలుగు వేల మంది ప్రజలు ప్రదర్శనలో పాల్గొన్నారు.

WTOకి వ్యతిరేకంగా యీ పోరాటాలన్నీ కేవలం ప్రారంభం మాత్రమే. రాబోయే రోజుల్లో అవి సామ్రాజ్యవాద వ్యతిరేక పెను వెల్లువగా వృద్ధిచెందబోతున్నాయి.

సంపదను పోగేసుకుంది. 1996 చివరలో ముగాబే రెండు మలియన్ల పౌండ్ల ఖర్చుతో (13 కోట్ల రూ॥ల) ఆర్భాటంగా నూతన వధువును పెళ్ళాడినపుడు ధనిక పేదల మధ్య తారతమ్యం ఎంత తీవ్రంగా వుందో వెల్లడయింది. ముగాబే భార్య ఒక రాజమందిరాన్ని కొనేందుకుగాను 'యిండ్లరుణం'ని కల్పించారు. ఇరుకైన గూళ్ళలో నివసిస్తున్న లక్షలాదిమంది జింబాబ్వే ప్రజలతో పది వేల మందికి ఆ 'రుణం'తో యిండ్లు కట్టించవచ్చు.

ఈ తిరుగుబాటును అణచేందుకు సాయుధ శకటాల దన్నుతో నల్ల వేల మంది సైనికులను రాజధాని హరారే చుట్టూ గల నల్లజాతి పట్టణాలకు పంపారు. సైన్యాలు ప్రజలను చావగొట్టి, కొల్లగొట్టి, చంపి వేలాదిమందిని అరెస్టుచేశాయి. 1960లలో ఇయాన్‌స్మిత్ శ్వేతజాతి మైనారిటీ ప్రభుత్వం నల్లజాతి ప్రదర్శనకారులపై సైనిక బలగాలను ప్రయోగించిన తర్వాత మళ్ళీ ఈ సందర్భంలోనే తిరిగి సైనికశక్తిని ఉపయోగించడం జరిగింది.

పొరుగుదేశమైన దక్షిణాఫ్రి కాలో తర్వాత సంభవించిన రీతిలోనే రొడీషియాలో తెల్లజాతి మైనారిటీ పాలన స్థానంలో నల్లజాతి 'మెజారిటీ' పాలన వచ్చి చేరినపుడు రోడీషియా 1980లో జింబాబ్వేగా మారింది. అప్పటి నుంచి ఒక దశాబ్దకాలం పాటు ప్రజల జీవితాల్లో మార్పును ఆశిస్తూ జిత్తుల పాలబడినారు (pacified). అయితే నల్లజాతి సంపన్నులు తెల్లజాతి సంపన్నులకంటే భిన్నమైనవారేం కారని వారిపుడు చూస్తున్నారు. 1970లలోని నెల్సన్ మండేలా అయిన రాబర్ట్ ముగాబే సుదీర్ఘకాల అంతర్యుద్ధం తర్వాత దేశాధ్యక్షుడిగా ఎన్నికైనాడు. అయితే ముగాబే ప్రభుత్వంలో జాతి వివక్షా ప్రభుత్వంలోని ఆర్థిక మంతి చేర్చుకోబడినాడు. ఇక శ్వేత సంపన్న రైతాంగ సంస్థ నాయకుడైతే వ్యవసాయ మంత్రి అయినాడు.

మండేలా, ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్‌లోని అతని సహచరులూ చేసిన విద్రోహాన్ని గుర్తించేందుకు దక్షిణాఫ్రికా ప్రజలకు ఒక పూర్తి దశాబ్దకాలం పట్టకపోవచ్చు. జింబాబ్వేలో జరిగిన సంఘటనలు దక్షిణాఫ్రికా శ్వేత, నల్ల కులీన పాలకులకు ఒక హెచ్చరికలాంటివి. జింబాబ్వేలో జరిగిన తిరుగుబాట్ల వంటివే ఇక్కడా కొనసాగుతున్నాయి. 1500 తెల్లజాతి యాజమాన్యంలోని వ్యవసాయ క్షేత్రాలను పేదలకు పంచిపెడతామని చెప్పిన ముగాబే వాగాడంబరం (18 సం॥లుగా ఈ సత్యం విస్మరించబడుతూనే వుంది)తో ప్రజలు యిక వెర్రివాళ్ళు కావడానికి సిద్ధంగా లేరు. ఆసక్తికరంగా, జనవరి తిరుగుబాటుకు కొద్దిరోజులకు ముందు ముగాబే భూపంపిణీ పథకాన్ని తుంగలో తొక్కాలన్న షరతుమీద MIF జింబాబ్వే ప్రభుత్వానికి మరో 650 కోట్ల రూ॥ల అదనపు రుణాన్ని అందించడానికి ఒప్పుకుంది.

ఈలోగా మార్చి 3,4 తేదీలలో 'తీవ్రమైన (punitive) చర్యలు' తీసుకకుంటానన్న ప్రభుత్వ హెచ్చరికలు పెడచెవిన పెట్టి జింబాబ్వేలో సాధారణ సమ్మె మొదలై ఫ్యాక్టరీలు, అంగళ్ళు, వ్యాపారం మొత్తంగా మూతపడిపోయినాయి.

# ప్రజా ప్రతిఘటనలు

ప్రజలు తమ మౌళిక సమస్యలైన భూమి, భుక్తి, విముక్తి, రాజ్యాధికారం కోసం పోరాడుతుంటే పాలకవర్గం, వీరి కావలికుక్కలైన పోలీసులను దించి పాశవిక నిర్బంధాన్ని అమలుచేస్తూ, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను నెరవేర్చేందుకై దళారీ బూర్జువా, జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులు పోటీపడి సేవ చేస్తున్నారు. వారి దోపిడీని కొనసాగించేందుకు పారామిలటరీ బలగాలను దించి ఉత్తర తెలంగాణా పల్లెలను వల్లకాడు చేస్తున్నారు. ఈ నిర్బంధ కాండలో హత్యగావించబడ్డ తమ నాయకుల బూటకపు ఎన్‌కౌంటర్లకు నిరసనగా ప్రభుత్వకార్యాలయాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలను బూడిదచేస్తూ పెరుగుతున్న నిర్బంధాన్ని ప్రతిఘటించేందుకు ప్రజలు మిలిటెంటు పోరాటాలు చేపడుతూ పాలకవర్గాల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు.

97 మార్చి 21న మెదక్ జిల్లా లక్ష్మాపూర్ బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా నిజామాబాద్ జిల్లా వెల్పూరు మండలం పచ్చల నడ్కుడ, వాడి, వెంకటాపూర్, పొట్టంపల్లి, కొత్తపల్లి, జక్రాన్‌పల్లి, కలిగోటీ, చింతబూరు, కొలిప్యాక్, మనోహరాబాద్, కేశపల్లి, మైలారం, జొన్నంపేట గ్రామాల్లోని ప్రజలు మార్చి 30న నల్లజెండాలు ఎగురవేశారు. మోతె గ్రామంలో 500మంది స్త్రీ,పురుషులు కలిసి సాంప్రదాయక ఆయుదాలు పట్టుకుని అమరవీరులకు జోహార్లు చెబుతూ, బూటకపు ఎన్‌కౌంటర్లను ఖండిస్తూ నినాదాలు చేస్తూ, బ్యానర్లు పట్టుకుని వీధి వీధీ తిరుగుతూ ఊరేగింపు తీశారు. లక్ష్మాపూర్, తీగుల్ ఎన్‌కౌంటర్లకు నిరసనగా మార్చి 31 బంద్ సందర్భంగా ఎల్లారెడ్డి - కామారెడ్డి మధ్యన బాన్సువాడ డిపోకు చెందిన రెండు బస్సుల టైర్లను కోసి, అలాగే భీంగల్ మండలం మెండొర గ్రామంవద్ద బస్సు అద్దాలు పగులగొట్టి రోడ్డుకు అడ్డంగా నిలిపారు. తాడ్వాయి - ఎల్లారెడ్డి రహదారిలో రోడ్డుకు అడ్డంగా చెట్లు నరికి వేయడంతో 12 గంటలపాటు రాకపోకలు స్థంభించాయి. ధర్పల్లి - ఇందల్వాయి రహదారి మధ్యలో బాంబులతో చెట్లను పేల్చివేసి రోడ్డుకు అడ్డంగా వేశారు. ఏప్రిల్ 1న బాన్సువాడ పట్టణంలో మున్సిఫ్ మెజిస్ట్రేట్ భవనాన్ని పేల్చివేశారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో నీటిపారుదలశాఖ అతిధి గృహం, ఉప్పల్వాయి - రంగంపేట మధ్య రైలు మార్గం పేల్చివేశారు. మాచారెడ్డి మండలం సింగరాయపల్లి, ఎల్లంపేట, ఈసాయిపేట లలో మార్‌ఫోన్లతో పాటు మైక్రోవేవ్ సిస్టం బాక్సులు, బ్యాటరీలు ఫోన్లు, ఇతర ఎలక్ట్రిక్ సామాన్లు అలాగే కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామ పంచాయితీ ఆఫీసులోని మార్‌ఫోన్లను ధ్వంసం చేసి తగులబెట్టారు. ఆంధ్ర రాష్ట్రకమిటీ సభ్యుడు కా॥ మహేందర్ బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా నిజాంబాద్ టెలిఫోన్ ఎక్సేంజీని పేల్చివేయగా దాని ఎంక్వైరీకోసం మోటరు సైకిళ్ళపై వస్తున్న ఇద్దరు పోలీసులను మందుపాతరతో 96 సెప్టెంబర్ 6న మట్టుపెట్టారు. సంఘకార్యకర్త కా॥సుతారి దేవయ్య బూటకపు ఎన్‌కౌంటరుకు నిరసనగా అదే నెల 20వ తేదీన కరీంనగర్ జిల్లా నేరెళ్ళ టెలిఫోన్ ఎక్సేంజీని దగ్ధం చేశారు. సిరిసిల్ల ఏరియా వి.ఆర్.సి.యస్ సభ్యుడు కా॥ఎల్లం బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా కోనరావు పేట యం.ఆర్.ఓ, యం.డి.ఓ ఆఫీసులను పేల్చివేశారు.

రెండవ విడత జన్మభూమి కార్యక్రమానికి జీబుల్లో వచ్చిన అధికార్లను పట్టుకుని మద్దికుంట గ్రామానికి తీసుకుపోయి జన్మభూమి జిమ్మిక్కుల గురించి, అధికార్ల అవినీతి గురించి ప్రజలకు వివరించి ఇస్రోజీవాడ బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా రెండు జీపులను దహనం చేశారు. తాడ్వాయి మండలం కరడ్‌పల్లిలో బస్సును, కామారెడ్డి పట్టణంలో గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ జీపును, సదాశివనగర్ మండలం పోసానిపేట గ్రామంలో మార్‌ఫోన్‌ను, గ్రామపంచాయితీ ఆఫీసును, ఉప్పల్వాయి రైల్వేస్టేషన్‌లోని ఫర్నీచర్ రికార్డులను, జనగామలో మార్‌ఫోనును దగ్ధం చేశారు. నిజామాబాద్ జిల్లాలోని నిర్బంధ బాధితుల సహాయనిధికోసం తిరుగుతున్న ప్రచారదళాన్ని మట్టుబెట్టేందుకు పోలీసులు వేసిన ఎత్తును ప్రచారదళం డబ్బా బాంబులు పేల్చి చిత్తుచేసినారు. ఎల్లారెడ్డి ఏరియాలోని లింగంపేట మండలం భవానీ పేటలో మన ప్రచారదళ విషయం తెలుసుకుని 12-15 మంది పోలీసులు ఆ గ్రామానికి రాగా ముందే విషయం తెలిసిన దళం గ్రామ పొలిమేరల్లోకి పోయి డబ్బా బాంబులను పేల్చగా పోలీసులు జడుసుకుని పలాయనం చేశారు. యస్.బి.సి - డి.సి.యమ్ కా॥అశోక్ (రమాకాంత్) ఎన్‌కౌంటర్‌కు నిరసనగా కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి మండలం రామక్కపల్లి, జగ్గసాగర్, ఆత్మకూర్ గ్రామాల్లో మార్‌ఫోన్లు దహనం చేశారు. ఇదే మండలంలోని రంగారావుపేట గ్రామంలో పార్టీ సానుభూతి పరులు చంద్రం, రాందాస్‌లను మెట్‌పల్లి పోలీసులు అరెస్టుచేయగా వారిని విడిపించడంకోసం 200మంది స్త్రీ,పురుషులు రెండు స్టేషన్లముందు బైటాయించి వారిని విడిపించుకున్నారు. వరంగల్ జిల్లా చిట్యాల ఏరియాలో యస్.యస్.యఫ్ పోలీసులు నిరంతరం గ్రామాలపై దాడులు చేస్తూ ప్రజల్ని హింసిస్తున్నందువల్ల గ్రామరక్షక దళం సభ్యులు చిట్యాల మండలం చల్లగరిగె గ్రామపంచాయితీ కార్యాలయం, నైనపాక గ్రామస్కూల్లో యస్.ఐ సంజీవ్ ఆధ్వర్యంలో వున్న స్పెషల్‌బ్యాచ్ పోలీసుల వద్దకు వెళ్ళి బంతిబాంబులు పేల్చడంతో పలాయనం చిత్తగించారు. అలాగే జూకల్, ఒడెటెల గ్రామాల్లో యస్.ఐ రమణకుమార్ ఆధ్వర్యాన వున్న స్పెషల్ బ్యాచ్ పోలీసుల మకాందగ్గర క్లైమోర్ మైన్ పేల్చడంతో బెంబేలెత్తిన పోలీసులు అరగంటసేపు కేకలువేసి గ్రామాలను విడిచి పరిగెత్తారు. ప్రజా ఉద్యమాలపై, ప్రజలపై టి.డి.పి ప్రభుత్వం అమలుజరుపుతున్న నిర్బంధానికి నిరసనగా జిల్లా తెలుగుదేశం నాయకుడు మహేందర్ రెడ్డి ఇంటిని మొగుళ్ళపెల్లిలో పేల్చివేశారు. భూపాలపల్లి మండలం జంగేడు గ్రామంలో ఆర్.వై.యల్, వి.ఆర్.సి.యస్‌ల సంయుక్త నాయకత్వంలో 500మంది ప్రజలు ఊరేగింపుతీసి నిర్బంధానికి నిరసనగా చంద్రబాబు, దేవేగౌడల దిష్టిబొమ్మలను భూపాలపల్లి సెంటర్, కాశీంపల్లి, వేషాలపల్లి, కొంపెల్లి, గొర్లివేడు, రేగొండ, కాకర్లపల్లి, లింగాల క్రాస్, రేపాక, జూకల్‌స్కూల్, చిట్యాల, మొగుళ్లపల్లి గ్రామాలలో పెట్టి తమ నిరసనను తెలిపారు. జూకల్ గ్రామంలో నిర్బంధంగా కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్న విద్యుత్ అధికార్లనుండి డబ్బులను తిరిగి ప్రజలకు ఇప్పించి ఆర్.వై.యల్ సభ్యులు అధికార్లను గ్రామంనుండి తరిమేశారు. పాలకుర్తి ఏరియా రఘునాథ పల్లి మండలం కంచనపల్లి గ్రామంలో లోవోల్టేజీవల్ల పైర్లు ఎండిపోయిన

రైతులనుండి బలవంతంగా కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్న అధికార్లనుండి ప్రజలకు డబ్బులు తిరగి ఇప్పించి బిల్లుబుక్‌లను దళం 97 ఏప్రిల్ 10న తగులబెట్టింది.

దేహశుద్ధులు - విద్రోహులకు మరణదండన

కరీంనగర్ జిల్లా కథలాపూర్ మండలం చింతకుంట శాంతినగర్ కాలనీలో వున్న ఒడ్డెర కులానికి చెందిన లింబయ్య లంఫెన్‌గా తిరుగుతూ, పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా 1988 నుండీ ప్రజా వ్యతిరేకపనులు, దొంగతనాలు చేస్తుంటే దళం ప్రజలముందుపెట్టి అలాంటి పనులు మానుకోవాలని చెప్పింది. అయినా తనపనులు మానకుండా పార్టీ ఆర్గనైజర్ పై దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తరువాత దళం లింబయ్యను పై సంఘటనలో పాల్గొన్న భీమయ్యను దేహశుద్ధి చేయగా గ్రామ ఆర్.వై.యల్ సభ్యులపేర్లు పోలీసులకు చెప్పి అరెస్టు చేయించాడు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అడవి నరికివేతను గ్రామ ప్రజలు సమైక్యంగా నిషేదిస్తే, ఆనిర్ణయాన్ని ధిక్కరించి పోలీసుల అండతో కర్ర స్మగ్లింగ్ చేస్తూ, నిరంతరం పోలీసులతో తిరుగుతూ దళ సమాచారం పోలీసులకు చేరవేస్తూ వుండటంతో దళం వీడిని ఖతం చేసింది. అలాగే మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామ యూత్ సభ్యులను అరెస్టు చేయించిన పోలీస్ ఇన్‌ఫార్మర్లు బద్దం రాజిరెడ్డి, కందా నంగారెడ్డి (కాంట్రాక్టర్) లను 96 అక్టోబర్ 1న దేహశుద్ధి చేయగా బద్దం రాజిరెడ్డి 8 రోజులకు ఆసుపత్రిలో చనిపోయాడు. ఇదే జిల్లాలోని కోరుట్ల పట్టణంలో పి.యమ్.పి డాక్టర్ అంబల్ల ధర్మరాజు మాధవి అనే యువతిని మోసం చేయగా ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడంతో యూత్ నిర్ణయం తీసుకుని ఆ డాక్టర్‌కి దేహశుద్ధి చేశారు. మాధవి గతంలో ఒక యువకున్ని ప్రేమించి ప్రెగ్నేసీ అవగా, అతను గల్ఫ్ వెళ్ళిపోవడంతో చికిత్సకొరకు డాక్టరయిన ధర్మరాజు దగ్గరికి మాధవి వెళ్ళగా అబార్షన్ విషయం మీ అమ్మానాన్నలకు చెబుతానని బెదిరించి లొంగదీసుకున్నాడు. ఇలా జరిగిన కొన్ని రోజులకు మాధవి తిరిగీ ప్రెగ్నెన్సీ అయిన విషయం ధర్మరాజుకు చెబితే పట్టించుకోక పోవడంతో ఆ అమ్మాయి ఆత్మహత్య చేసకుంది. కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో తన ప్రెగ్నెన్సీకి, మరణానికి కారణం డా॥ధర్మరాజేనని మరణ వాంగ్మూలం యం.ఆర్.ఓకి ఇచ్చి మాధవి చనిపోయింది. సరియైన ఆధారాలున్నప్పటికీ పోలీసులు ధర్మరాజు దగ్గర లంచాలుతిని అతన్ని అరెస్టుచేయలేదు. ఆర్.వై.యల్ సభ్యులు డాక్టర్ ధర్మరాజు బాధ్యత వహించి నష్టపరిహారం మాధవి కుటుంబానికి ఇవ్వాలని హెచ్చరించినప్పటికీ విననందున దేహశుద్ధి చేయగా నష్టపరిహారం ఇస్తానని ఒప్పుకున్నాడు.

నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి ఏరియా తాడ్వాయి మండలం కొండాపూర్ గ్రామ ఉపసర్పంచ్‌గా వుంటూ తన అనుచరవర్గంతో గ్రామపార్టీ కార్యకర్తల, సానుభూతి పరులపై దాడి చేయించేవాడు. మరోవైపు పోలీసులకు కార్యకర్తల పేర్లు చెప్పి దాడులు, అరెస్టులు 1990 ముందునుండే చేయించేవాడు. గ్రామాభివృద్ధికి గౌడ కులసంఘం నుండి ఇచ్చేడబ్బులు పార్టీకి ఇవ్వకుండా స్వంతానికే వాడుకుంటూ, ఈ విషయం గౌడ కులస్తులు అడిగితే ఇచ్చానని అబద్దాలు చెప్పి వారిని బెదిరించాడు. అడుగడుగునా పార్టీ నిర్మాణానికి అడ్డుతగులుతూ గ్రామంపై ఆధిపత్యం చెలాయిస్తూండగా ఇతన్ని ప్రజల్లో విచారిస్తున్న సమయంలో తప్పించుకని పరిగెత్తగా గతంలో రెండు రౌండ్లు ఫైర్ కూడా చేశారు. అనంతరం వేరే గ్రామంలో వుంటూ తన బంధువులద్వారా క్షమాపణలు చెప్పి ఇకపై మంచిగా ఉంటానని ఒప్పుకుని తిరిగీ గ్రామంలో వచ్చివుంటున్నాడు. 1996 లో మొదలైన నిర్బంధాన్ని ఆసరా చేసుకుని తిరిగీ కామారెడ్డి సి.ఐతో సంబంధాలు పెట్టుకుని తిరగడం పార్టీ కార్యకర్తల పేర్లు చెప్పి గతంలో లాగే అరెస్టులు చేయిస్తున్నాడు. గ్రామంలో పెద్దమనిషిగా చలామణి అవుతూ, ప్రతి పంచాయితీలో అన్యాయమైన తీర్పులు చెబుతూ, ప్రజలకు దండుగలు వేయించడం, ప్రతి సమస్యలో కూడా తలదూర్చి ప్రజా శత్రువుగా తయారైనాడు. అలాగే కామారెడ్డి డి.యస్.పి మురళి అండతో దిగజారిపోయిన మాజీకార్యకర్తలకు కత్తులు, గొడ్డల్లు ఇచ్చి హంతక ముఠాను ఏర్పరచి దానికి నాయకత్వం వహిస్తున్నాడు. యం.పి.టి.సి ఎన్నికలను బహిష్కరిస్తూ, ఆర్గొండ, కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం గ్రామాలలో ప్రజలు బ్యాలెట్ బాక్సులను తగులబెట్టగా ఆ గ్రామాల పార్టీ కార్యకర్తలను చంపేందుకు పై ముఠాతో దాడి చేయించాడు. ఒక్క మిలిటెంట్‌ను చంపితే లక్ష రూ॥లు ఇప్పిస్తానని డబ్బు ఆశ చూపి, మరోవైపు మీ పై ఉన్న కేసులను మాఫీ చేయిస్తానని చెబుతూ తనే నాయకత్వం వహించి ఒక ముఠాను ఏర్పరచాడు. రోజురోజుకూ వీడి ఆగడాలు మితిమీరడంతో 97 మార్చి 27న ప్రజాభిప్రాయం మేరకు కామారెడ్డి- గూడారం మధ్యన నలుగురు యూత్ సభ్యులు ఖతం చేశారు. సిరికొండ మండలం హొన్నాజిపేట గ్రామపెత్తందారి, పోలీస్ ఇన్‌ఫార్మర్ అయిన గడ్కోల్ లింబాగౌడ్‌కు గ్రామంలో తన ఆధిపత్యానికి పార్టీ ఆటంకం కావడంతో పార్టీని నిర్మూలించేందుకు పోలీసు స్పెషల్ బ్యాచీలకు గైడ్‌గా వుంటూ, గ్రామ సంఘసభ్యులపై దాడులు చేయించాడు. దళం ఎప్పుడు గ్రామానికి పోయినా వెంటనే పోలీసుస్టేషను వెళ్ళి చెప్పేవాడు. ప్రజాశత్రువు, సిరికొండ యం.పి.సి బాజిరెడ్డి గోవర్థన్ కు ముఖ్య అనుచరుడిగా వుంటూ గ్రామంపై పెత్తనం సాగిస్తూ, అరాచకాలు సృష్టిస్తూండేవాడు. 1996 మే నెలలో తన ప్రవర్తన మార్చుకోమని బహిరంగంగా ప్రజాపంచాయితీలో హెచ్చరించి కొట్టడంతో పోలీస్ ఇన్‌ఫార్మర్‌నని ఒప్పుకుని ఇకనుండీ మంచిగుంటానని చెప్పాడు. తిరిగీ గ్రామాలపై నిర్బంధం పెరగడంతో దళసభ్యులు సివిల్‌లోపోయినా చెప్పడం, దళం గురించి ఆరాలు తీసి పోలీసులకు సమాచారం చేరవేయడంతో 96 అక్టోబర్ 19న దళం ఖతం చేసింది. ఇదే జిల్లాలోని ఎల్లారెడ్డి పట్టణ బి.జె.వై.యం అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అధనపు వరకట్నం కోసం భార్యను వేధించి పెట్రోలు పోసి సజీవ దహనం చేసినందుకు దేహశుద్ధి చేసి పెండ్లి సందర్భంగా ఇచ్చిన డబ్బు, కానుకలను తనభార్య కుటుంబానికి ఇవ్వాలని హెచ్చరించారు. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మాధవీలత తల్లిదండ్రులకు ఒకటే కూతురు కావడంతో గంగుల శ్రీనివాస్‌కు 51,116-00రూ॥ల కట్నం, స్కూటర్, ఇంట్లో ఫర్నీచర్ లాంటి తదితర కానుకలు ఇచ్చి ఘనంగా పెళ్ళి చేశారు. కొన్ని రోజుల తర్వాత మాధవీలతను కట్నం సరిపోలేదని భర్త, అత్త, మామలు వేధిస్తున్న క్రమంలోనే మాధవీలతకు ఒక అబ్బాయి పుట్టినా కూడా వేధింపులు ఆగక ఇంకా పెరగసాగాయి. మాధవి పీడ వదిలించుకునేందుకు ఆమె మామ అకారణంగా గొడవపడి ఆమెను కొట్టగా స్పృహ తప్పిపడిపోయినపుడు వెంటనే పెట్రోలుపోసి తగులబెట్టారు. ఆత్మహత్య అని ప్రజలను నమ్మించడానికి ప్రచారం చేసినాకూడా ప్రజలు నమ్మకుండా ఈ

హత్యకు నిరసనగా ఎల్లారెడ్డి పట్టణంలో మహిళా విముక్తిసంఘం నాయకత్వంలో బంద్‌ను విజయవంతంగా పాటించారు. హంతకులను అరెస్టు చేయాలని ధర్నా, రాస్తారోకోలు నిర్వహించినప్పటికీ, తన బి.జె.పి రాజకీయ ప్రాబల్యంతో యస్.పి, ఏ.యస్.పి, లాయర్లకు లంచాలు ఇచ్చి కేసునుండి బయటపడి ఆత్మహత్యగా చిత్రీకరించారు. మాధవీలత తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లచుట్టూ ఎన్నిసార్లు తిరిగినా న్యాయం జరగకపోగా, శ్రీనివాస్ శిక్షించి మాకు న్యాయం చేయాలంటూ పత్రికాముఖంగా పార్టీని కోరారు. ఎల్లారెడ్డి ఏరియా గెరిల్లాదళం శ్రీనివాస్‌ను దేహశుద్ధి చేసి, ఏరియా ఆర్.సి.యస్‌కు కార్యక్రమాన్ని ఇచ్చారు. పార్టీ ఆదేశంతో ఆర్.సి.యస్ సభ్యులు గండెమల్లె శ్రీనివాస్‌ను పట్టుకవచ్చి తిమ్మారెడ్డి గ్రామంలో ప్రజాపంచాయితీ నిర్వహించి దేహశుద్ధి చేయగా, మాధవీలతను తను ఏవిధంగా చంపాడో వివరించాడు. ఈ దేహశుద్ధిలో ఇతని చెయ్యి విరిగింది. అనంతరం పెళ్లి సందర్భంగా ఇచ్చిన కట్నం డబ్బులు, కానుకలుగా ఇచ్చిన వస్తువులను మాధవీలత తల్లిదండ్రులకు ఇవ్వాలని, ఆమె కొడుకు పేరిట రెండులక్షల రూ॥ల డిపాజిట్ చేయాలని ప్రజల అభిప్రాయం మేరకు ఆదేశించటంతో అతను అంగీకరించాడు. కట్నం కోసం ఎవరైనా భార్యలను హతమార్చితే ఎవరికైనా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ సంఘటన ఏరియా అంతటా ముఖ్యంగా మహిళల్లో మంచి ప్రభావాన్నేసింది.

ఫారెస్టు డివిజన్ కిన్నెర ఏరియాలోని ఖమ్మం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన నరహంతకుడు, యాంటీ నక్సలైట్ స్క్వాడ్ ఇంటలిజెన్స్ బ్యూరో యస్.ఐ అయిన ఆర్.ఆర్.సింగ్ విప్లవోద్యమాన్ని అణచడానికి గత 10 సం॥లనుండీ పాల్గొంటున్నాడు. ఏరియాలోని ప్రజలను అరెస్టుచేసి క్రూరంగా హింసిస్తూ ఆనందపడడం, మహిళలను రేప్ చేయడం, ప్రజల దగ్గర లంచాలు తినడం, మోట శంకర్‌దళాన్ని ఎన్‌కౌంటర్ చేయటం లలో ప్రధాన పాత్ర వహించాడు. అంతేకాకుండా పీపుల్స్‌వార్ పార్టీపేరుతో లెటర్‌ఫ్యాడ్‌లను ముద్రించి లక్షల రూ॥ల చందాలు వసూలు చేసినాడు. రోజురోజుకూ ఇతని అరాచకాలు మితిమీరడంతో ప్రజాభిప్రాయం మేరకు 1997 మే 21న వీడిని ఖతం చేశారు. యస్.యస్.యఫ్ దాడిలో కా॥జ్యోతి అమరురాలైన కేవలం పది రోజులకే వీడి మరణవార్త ప్రజలలో మంచి ప్రభావాన్నేసింది. మణుగూరు ఏరియాలోని ఖమ్మంజిల్లా పినపాక మండలం అనంతారం గ్రామభూస్వామి కొమ్మ వెంకయ్య ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తూ 1991 నుండీ ఉద్యమానికి ఆటంకంగా వుంటూ ఏరియా ఉద్యమ విస్తరణలో భాగంగా 1991లో పార్టీ ఆర్గనైజేషన్ గ్రామంలో ప్రారంభించగా ఆన ఆధిపత్యం సడలటంతో పోలీసులకు దళం సమాచారం అందించి ఆంబూష్‌లు చేయించాడు. కరపత్రాలు, గోడ పోస్టర్లు గ్రామంలో పడటంతో పరిసర గ్రామాల ప్రజలను అరెస్టు చేయించి, గ్రామాలపై నిరంతరం దాడులు చేయిస్తున్నాడు. 91లో అతని ఇంటిపై దాడిచేసి అతని తుపాకి కోసం వెతకగా దొరకకపోగా పెద్ద ఎత్తున బంగారం స్వాధీనం చేసుకోవడంతో పోలీసు క్యాంపును ఇంటివద్ద పెట్టించుకుని ఉద్యమానికి పూర్తి అడ్డుగా నిలిచాడు. కరపత్రాలు, వాల్‌పోస్టర్ల ద్వారా పద్ధతి మార్చుకోమని హెచ్చరించగా మార్చుకుంటానని లొంగినట్లు నటించి దళం గురించి పోలీసులకు సమాచారం అందించడంతో 30,000రూ॥ల విలువగలిగిన రెండు ఇండ్లను 1997లో మణుగూర్ దళం పేల్చివేసింది.

వరంగల్‌జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన పొలాసు లింగయ్య (జనగాం డి.వై.యఫ్ .టి డివిజన్ అధ్యక్షుడు) పోలీసు ఇన్‌ఫార్మర్‌గా వుంటూ తిరిమలగిరి గ్రామంలో పార్టీ పేరు చెప్పి బెదిరించడం , పోలీసులకు సమాచారం చేరవేయడం వంటివి చేసేవాడు. 1992 నుండీ ఎన్ని సార్లు హెచ్చరించినా ప్రవర్తన మార్చుకోకపోగా మార్చి 25న 1997 ప్రజలలో పెట్టి శిక్షించారు. పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన భూస్వామి, పోలీసు ఇన్‌ఫార్మర్, పాలకుర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడైన బొబ్బాల రంగారెడ్డి 85 నుండీ ఇన్‌ఫార్మర్‌గా వుంటూ గ్రామపార్టీ కార్యకర్తలను పోలీసులకు పట్టించి, కార్యకర్తల కుటుంబ సభ్యులను బెదిరించి లొంగిపోయేటట్లు ప్రోత్సహించాడు. గ్రామంలో ఇంకో భూస్వామి భూమిని (ప్రజలు ఆక్రమించుకున్న భూమిని) కాజేస్తూ ప్రజలకు సవాల్ మారడంతో అలాగే టి.డి.పి నిర్బంధానికి నిరసనగా వీడిని ఖతం చేశారు. రఘునాథపెల్లి గ్రామానికి ఎందిన పోలీసు ఇన్‌ఫార్మర్, లంపెయిన్ గ్యాంగ్ లీడర్, దళిత కులానికి చెందిన గూడ మహేందర్ 1990 సం॥ లీగల్ కాలంలో పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చి 1991 డిసెంబర్ వరకు రఘునాథపెల్లి మండలపరిధి గ్రామాలలో పనిచేశాడు. తప్పుడు భావాలు కల్గిన మహేందర్ ఒక అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానని మోసం చేశాడు. ఈ సమస్య గురించి పార్టీ నిలదీయటంతో 1991 చివరలో వచ్చిన నిర్బంధంలో శత్రువుకు లొంగిపోయాడు. అప్పటినుండీ సాధారణ జీవితం గడపకుండా జనగాం గుండా బీడీల శ్రీను బ్యాచీలో చేరి వ్యాపారస్థులను బెదిరించడం, త్రాగడం, అమ్మాయిలను వేధించడం వంటి పనులు చేస్తూ పార్టీ సానుభూతి పరులను పోలీసులకు పట్టిస్తూ వస్తున్నాడు. జనగాంలో బీడీల శ్రీను పార్టీ చేతిలో మట్టికరవడంతో ఆ బ్యాచ్‌కు నాయకత్వం వహిస్తూ శీను శవ ఊరేగింపులో కొంతమంది లంపెన్స్ కూడగట్టి, శ్రీనన్న హత్యకు పార్టీ వాళ్ళను ఇద్దర్ని చంపుతామని నినాదాలు చేశాడు. రఘునాథపెల్లి మండల కేంద్రంలో పార్టీ సానుభూతిపరుల ఇండ్లపై యస్.ఐ వెంకటనర్సుతోపాటు తపంచా పట్టుకుని దాడిచేసి అరెస్టుచేసి పోలీసులతోపాటు మహేందర్ కూడా హింసించాడు. ఆర్.వై.యల్ కార్యకర్తలను వడ్లకొండ గ్రామ కా॥మోటె శ్రీను, మరిగడి గ్రామ కా॥ దండు సమ్మన్నలను పోలీసులతో కలిసి దాడిచేసి అరెస్టుచేసి క్రూరంగా హింసించి బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్యచేసిన సంఘటనలో ముందుపీఠిన నిలిచాడు. అయినాకూడా తన పద్ధతులు మార్చుకోమని వాల్‌పోస్టర్లు, పేపర్ ప్రకటనల ద్వారా హెచ్చరించినప్పటికీ ఖాతరు చేయకుండా జనగాం దొంగనోట్ల వ్యాపారి శ్రీహరి, నర్సంపేట లంపెన్, దొంగ కర్ర స్మగ్లర్ పెద్ద ఖయూం (ఇతనికి నర్సంపేట దళం 1993 సం॥లో చేయి నరికింది.)లతో కలిసి అక్రమ వ్యాపారం చేసకుంటూ ప్రజా వ్యతిరేకిగా మారటంతో 1997 మే 19న పాలకుర్తి గెరిల్లాదళం చంపింది.

## అమరవీరుల జీవిత చరిత్రలు

1997 ఏప్రిల్ 23న నిజామాబాద్ జిల్లా కామారెడ్డి మండలం ఇస్రోజివాడ గ్రామంలో నిరాయుధంగా నిద్రిస్తున్న యువజన సంఘ కార్యకర్తలు కా॥సొన్నాయిల నర్సింహులు, కా॥కొప్పుల అనిల్ (అయిలయ్య), కా॥ దుబ్బాక స్వామిలను పోలీసులు అర్ధరాత్రి

గ్రామంలోనే అరెస్టుచేసి క్రూరంగా హింసించి చంపి ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలల్లారు.

కా॥ సొన్నాయిల నర్సింహులు: 25 సం॥ల వయసుగల కా॥నర్సింహులు కామారెడ్డి మండలం ఇస్రోజివాడ గ్రామానికి చెందిన పేద దళిత కుటుంబానికి చెందినవాడు. 1990 సం॥లో విప్లవరాజకీయాల పట్ల ఆకర్షితుడై గ్రామసంఘంలో జేరి కూలీరేట్లపోరాటం, గ్రామ పెత్తందార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలలో పాల్గొన్నాడు. వ్యవసాయ విప్లవ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని భూస్వాముల ఆక్రమణలో వున్న భూములను ప్రజలను సంఘటితం చేసి దున్నించాడు. ప్రజల మధ్య వచ్చే వైరుధ్యాలను కార్మికవర్గ దృక్పథంతో ఓపికగా ప్రజలకు అర్థం చేయించే కా॥ నర్సింహులు రెండుసార్లు అరెస్టుఅయి తీవ్ర చిత్రహింసల పాలయినప్పటికీ దృఢదీక్షతో విప్లవోద్యమంలో పాల్గొన్నాడు. సహచరులు బూటకపు ఎన్‌కౌంటర్లలో అమరులైనపుడు కోపంతో నిరసన చర్యలు చేపడుతూ, నిత్యం తన ఇంటిపై పోలీసులు దాడిచేస్తున్నప్పటికీ శత్రువుకు లొంగక ప్రజలలో పనిచేస్తూ గ్రామ సెల్‌సభ్యునిగా ఎన్నుకోబడ్డాడు. ప్రజల తలలో నాలుకలా ఉన్న కా॥నర్సింహులు పాలకవర్గాల కంటిలో నలుసుగా కనపడటంతో 1997 ఏప్రిల్ 23న తన సహచరులతో వ్యవసాయ బావివద్ద పడుకుని వుండగా పోలీసులు అరెస్టుచేసి కాల్చిచంపారు.

కా॥కొప్పుల అయిలయ్య (అనిల్) కామారెడ్డి మండలం ఇస్రోజివాడ గ్రామానికి చెందిన 22 సం॥ల కా॥ అనిల్ పేద దళిత కుటుంబానికి చెందిన ఒక్కగానొక్క కొడుకు. 1993 లో పార్టీసంబంధాల్లోకి వచ్చిననాటినుండీ సంఘంలో చురుకుగా పనిచేసేవాడు. గ్రామంలోని పెత్తందార్ల, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ పోలీసులు ఎన్నిసార్లు ఇంటిపైన దాడిచేసినా లొంగక అమరుల సాధనకు అంకితమయ్యాడు. కా॥అనిల్ కూడా కా॥నర్సింహులుతోపాటు బూటకపు ఎన్‌కౌంటర్లో అమరుడయ్యాడు.

కా॥ దుబ్బాక స్వామి: ఇదేమండలం, ఇదే గ్రామానికి చెందిన 30సం॥ల కా॥ స్వామి దళిత కుటుంబంలో జన్మించాడు. 87 సం॥లో పార్టీసంబంధాల్లోకి వచ్చి పాలేర్ల జీతాల పెంపు, కూలీరేట్ల పోరాటాలలో చురుకుగా పాల్గొంటూ 87సం॥లో ఒకసారి అరెస్టయినా రహస్యంగా సంఘంలో పనిచేస్తున్నాడు. కా॥ స్వామి కూడా కా॥నర్సింహులతోపాటు బూటకపు ఎన్‌కౌంటర్లో అమరుడయినాడు.

కా॥ ముసుగు వెంకటరెడ్డి: 1997 జూన్ 10న కా॥ వెంకట్ రెడ్డి (23సం॥లు) లింగంపేట మండలం సూరయ్యగారిపల్లె గ్రామమందలి తన మేనమామ అయిన క్రిష్ణారెడ్డి ఇంట్లో పడుకునివుండగా తెల్లవారు జామున పోలీసులు దాడిచేసి ప్రజలముందే తీవ్రంగా హింసించారు. తరువాత సూరయ్యగారిపల్లి చెరువుదగ్గరికి తీసుకుపోయి సి.ఐ సిద్ధయ్య ఆధ్వర్యాన కాల్చిచంపి బూటకపు ఎన్‌కౌంటర్‌ను సృష్టించారు. కా॥ వెంకటరెడ్డి లింగంపేట, తాడ్వాయి, బిక్కనూరు ప్రాంతాలకు లీగల్ బాధ్యునిగా కొనసాగుతున్నాడు. పోలీసులు పార్టీ రహస్యాల కోసం కౄరంగా హింసించినప్పటికీ ఎలాంటి సమాచారం చెప్పకుండా అమరుడైన కా॥వెంకట్‌రెడ్డి పట్టుదల, త్యాగం ఆదర్శనీయం.

ఉత్తర తెలంగాణా ఫారెస్టు డివిజన్‌లోని తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో 1997 జూన్ 18న రాడికల్ విద్యార్థిసంఘం (రాష్ట్రస్థాయి) కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యుడు కా॥బడె మురళి (పున్నంచందర్) ఒక వ్యవసాయబావివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా యస్.యస్.యఫ్ పోలీసులు మూడువైపులనుండీ చుట్టుముట్టి అరెస్టుచేసి తీవ్రంగా చిత్రహింలుపెట్టి నార్లాపూర్ చెక్‌పోస్టువద్ద చంపివేసి ఎన్‌కౌంటర్ కథలల్లారు. కా॥ బడె మురళి (పున్నం): తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన గిరిజన మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడు. తండ్రి ఉపాధ్యాయుడు కావడంవల్ల శ్రద్ధగా చదివించడంతో గోవిందారావుపేటలో ఇంటర్ మీడియట్ వరకు చదివి టీచర్ ట్రైనింగ్ చేశాడు. కొంతకాలం ఉపాధ్యాయునిగా కా॥ పున్నం గిరిజన ప్రజలకు ఎంతో ఓపికతో చదువుచెబుతూ ఆప్తునిగా మారాడు. ఏరియాలో విప్లవోద్యమం ప్రారంభమైనప్పటి నుండీ తన కుటుంబం పార్టీకి అనుకూలంగా ఉండటమే కాకుండా ఇంకో కుటుంబ సభ్యుడు రహస్య విప్లవోద్యమంలో పనిచేయడంతో ప్రగతిశీల భావాలు కల్గిన కా॥మురళి ఒకవైపు టీచర్ ఉద్యోగం చేస్తూనే పార్టీ అప్పగించిన పనిని రహస్యంగా చేసేవాడు. గ్రామంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటూ రైతుకూలీ సంఘానికి అండగా నిలబడి సూచనలు చేసేవాడు. 1995వ సం॥లో పోలీసులు అరెస్టుచేసి క్రూరంగా హింసించి నప్పటికీ పార్టీ రహస్యాలను బయట పెట్టకపోగా, 1996 మేలో మళ్ళీ అరెస్టుచేసి ఎన్‌కౌంటర్‌లో చంపడానికి ప్రయత్నిస్తుంటే పోలీస్‌స్టేషన్ గోడదూకి పారిపోయివచ్చి పార్టీలో పూర్తికాలం కార్యకర్తగా చేరాడు. అప్పటినుండీ ఏటూరు నాగారం రాడికల్ విద్యార్థిసంఘం బాధ్యునిగా వుంటూ ఉద్యమాన్ని నిర్మించేందుకు పట్టుదలతో ఏరియాలోని ప్రతి పాఠశాలకూ వెళ్ళి విద్యార్థులను కలిసేవాడు. 1996 నవంబర్‌లో ఉత్తర తెలంగాణా రాడికల్ విద్యార్థి సంఘం కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించి డివిజన్ విద్యార్థి ఉద్యమ నిర్మాణానికి కృషిసల్పాడు. శత్రు నిర్బంధాన్ని త్రిప్పికొట్టడం కోసం ఏరియాలోని యూత్‌తో నిర్మించిన యాక్షన్‌టీంలో సభ్యునిగా వుంటూ పార్టీ నిర్ణయించిన యాక్షన్లలో చురుకుగా పాల్గొన్నాడు. ప్రజాకంఠకుడైన పోలీసు హెడ్ కానిస్టేబుల్ భీంసింగ్‌ను తాడ్వాయి పోలీస్ స్టేషన్ సమీపంలోనే ఎంతో చురుకుగా పాల్గొని మట్టుబెట్టాడు. నార్లాపూర్ పాఠశాల భవనంపైనవున్న పోలీసులపై ఒత్తి బాంబులతో దాడిచేసి, గోవిందారావుపేట సమీపంలో మందుపాతర పేల్చి శత్రుగుండెల్లో గుబులు రేపాడు. ఏటూరు నాగారం ఏరియాలోని విద్యార్థులను కలిసి యూనిట్స్ నిర్మాణం చేసేందుకు రాత్రనకా, పగలనకా తిరుగుతున్న క్రమంలో 1996 జూన్‌లో ఏటూరు నాగారం సమీప అడవిలో జంతువులకోసం పెట్టిన కరెంట్ తీగలు రాత్రిపూట కాళ్ళకు తగిలి రెండుకాళ్ళూ తీవ్రమైన గాయాలై చావుబతుకుల్లో వుండికూడా తనతోటి కామ్రేడ్స్ గందరగోళంలో పడకుండా ధైర్యం చెపుతూ కొంతదూరం నడిచివెళ్ళి చికిత్స చేయించుకున్నాడు. గాయాలు పూర్తిగా ఆరకముందే మళ్లీ కార్యక్రమాల్లో పాల్గొంటూ నూతన పోరాట రూపాలకోసం తపించేవాడు. దళాలతో కలిసి వున్నపుడు దళాల్లోని చదువురాని కామ్రేడ్స్‌కు ఎంతో ఓపికగా, వారికి అర్థమయ్యేలా చదువు చెప్పేవాడు. ఎల్లప్పుడూ నవ్వుతూ, అందరినీ నవ్విస్తూ వుండే కా॥ పున్నం నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను వెలిబుచ్చడం, సూటిగా విమర్శించడం, ఎల్లప్పుడూ ఉద్యమ నిర్మాణ సమస్యలు, జరుగుతున్న లోపాలను అధిగమించేందుకు నూతనమైన

ప్రతిపాదనలు ముందుకు తీసుకురావడం వంటివి కా॥ పున్నం నుండీ మనం నేర్చుకోవలసిన అంశాలు. శత్రు చేతజిక్కి తుదిశ్వాస విడిచేవరకూ పార్టీరహస్యాలు కాపాడుతూ తను నమ్మిన ఆశయాలకోసం ప్రాణత్యాగం చేసిన కా॥బడె మురళి(పున్నం చందర్)కి జోహార్లర్పిద్దాం.

**కా॥ మాధవి (లక్ష్మి, జ్యోతి):** యన్.టి.యఫ్ .డి లోని కిన్నెర దళసభ్యురాలు కా॥లక్ష్మి(పి.యమ్) 1997 మే 10న అశ్వాపురం మండలం వెంకటాపురం గ్రామంలో తునికాకు కళ్ళం దగ్గర తునికాకు కూలీలపై మాట్లాడుతున్న కిన్నెర దళంపై పెట్రోలింగ్‌కు వచ్చిన పోలీసులు జరిపిన దాడిలో వీరోచితంగా పోరాడి అమరురాలైంది. కా॥జ్యోతి వరంగల్ జిల్లా భూపాలపెల్లి మండలం, భువనగిరి గ్రామంలో నిరుపేద మేదరి కుటుంబంలో జన్మించింది. తల్లిదండ్రులకు ఇద్దరూ ఆడపిల్లలే అయినప్పటికీ, పెద్ద కూతురైన కా॥జ్యోతిని 5వ తరగతి వరకూ చదివించారు. కుటుంబం గడవడమే కష్టంగా వుండటంతో పరిస్థితినర్థం చేసుకుని కూలీనాలీ చేస్తూ తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా నిలిచింది. 15సం॥ల వయసులోనే తనకు ఇష్టంలేని పెండ్లి తంతు జరిపించగా అత్తవారింట్లో భర్త శాడిస్టు వేదింపులు మరోవైపు అత్తమామల కట్టుబాట్లకు బందీకాలేక పుట్టింటికి చేరింది. ప్రగతిశీల భావాలు కల్గిన కా॥ జ్యోతి 1992వ సం॥లో పార్టీ రాజకీయాలకు ఆకర్షితురాలైంది. మహదేవ్‌పూర్ దళం సంబంధాల్లో వుంటూ గ్రామంలో మహిళాసంఘం లేనప్పటికీ గ్రామ ఆర్.సి.యస్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంది. గ్రామంలో పార్టీ అప్పగించిన పనులైన మహిళలను కూడగట్టడం, రాత్రిబడి చదువురానివారికి చదువు నేర్పడం వంటి వాటిని బాద్యతగా నిర్వర్తించింది. 1992 సం॥లో విప్లవరాజకీయాల ప్రచారం, తునికాకు రేట్ల పెంపుదల కోసం ఏర్పరచిన ప్రచారదళం సభ్యురాలిగావుండి క్రమశిక్షణగా చురుకుగా శత్రుదాడులమధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తనవంతు కర్తవ్యాన్ని నెరవేర్చింది. 92 నిర్బంధంలో ప్రజలు స్పెల్టర్ ఇచ్చేందుకు బయపడుతుంటే ఒంటరిగి అడవిలో పడుకుంటూ ప్రజలకు విప్లవరాజకీయాలు చెపుతూ ప్రజలనంటి పెట్టుకునివుండి, 1993లో పార్టీ పిలుపునందుకుని తనపేరును జ్యోతిగా మార్చుకుని పూర్తికాలం కార్యకర్తగా మహదేవ్‌పూర్‌దళంలో చేరింది. దళంలో సమయాన్ని వృధా చేయకుండా రాజకీయాలు నేర్చుకుంటూ, ప్రజల సమస్యలపై అవగాహన పెంచుకుంటూ 1993 చివరలో తన భావాలను అర్థం చేసుకున్న తోటి దళ సభ్యున్ని పార్టీ పద్ధతుల్లో పెళ్ళి చేసుకుంది. 1994 సం॥లో పార్టీ సభ్యురాలై తీవ్రంగా అనారోగ్యంగా వున్నప్పటికీ దళం పంక్షనింగ్‌కు ఎలాంటి ఆటంకం కలుగకుండా అధిగమించేది. పాముకాటుకు గురై శరీరం నిండా మచ్చలై కాలు ఎప్పటికీ గాయంతో వున్నప్పటికీ 1996 లో మిలట్రీ క్యాంపులో పాల్గొంది. 1996 మేలో ప్రత్యేక మహిళా రాజకీయ తరగతుల్లో పాల్గొని చర్చలల్లో చురుకుగా పాల్గొని మహిళా ఉద్యమ నిర్మాణ ఆవశ్యకతను నొక్కి చెప్పింది. 1996 సెప్టెంబర్‌లో ఉద్యమ అవసరాలరీత్యా కిన్నెరదళంలో చేరి కా॥ మాధవిగా మారి అనతికాలంలోనే ఏరియా ప్రజలకు తలలోనాలుకయ్యింది. 1997 మే 10న వెంకటాపురంలో తునికాకు కళ్ళెం దగ్గర మాట్లాడుతున్న దళంపై జరిగిన రాఫిడ్ ఫైరింగ్‌లో కా॥జ్యోతికి గుండెలో తూటా తగిలినాకూడా గందరగోళపడకుండా విషయాన్ని తోటి సభ్యులకు చెప్పి అమరురాలైంది.

1997 జూన్ 17న వరంగల్‌జిల్లా చిట్యాల లోకల్ గెరిల్లాదళ కమాండర్ కా॥ చిన్నన్న (రాజసమ్మయ్య, కొండన్న), చిట్యాల సెంట్రల్ గెరిల్లా దళ సభ్యురాలు కా॥ విజయ (వసంత)లు అనారోగ్యరీత్యా ఆసుపత్రికి పోయివస్తుండగా యస్.యస్.యఫ్ పోలీసులు అరెస్టుచేసి ఒకరోజంతా చిత్రహింసలుపెట్టి కాల్చిచంపారు.

**కా॥ రాజసమ్మయ్య(కొండన్న):** వరంగల్‌జిల్లా భూపాలపల్లి మండలం శెగ్గెంపల్లి గ్రామంలో నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించాడు. జంగేడు హాస్టల్‌లో 8వ తరగతి చదువుతూ పార్టీ సంబంధాల్లోకి వచ్చిన కా॥ రాజసమ్మయ్య అదే గ్రామానికి చెందిన వట్టెల లక్ష్మణ్(సుధాకర్) (అమరుడు)తో స్నేహం చేస్తూ 1990 సం॥లో విద్యార్థి ఉద్యమంలో చేరాడు. 1992 సం॥లో రాజకీయ తరగతులకు హాజరయి అతిచిన్నవయసులో(16సం॥ల లోపు) పూర్తికాల కార్యకర్తగా పార్టీలోకి వచ్చాడు. 1993లో చిట్యాల ఏరియాలో ఏర్పాటుచేసిన సాయుధటీంలో సభ్యునిగా వుంటూ అదే సం॥ ఏప్రిల్‌లో పోలీసులు దళంపై జరిపిన కాల్పుల్లో తోటి సభ్యుడు అమరుడైనా గందరగోళపడకుండా ప్రజల్ని కలుస్తుండేవాడు. రైతాంగ సమస్యలపై ఏరియా రైతాంగాన్ని కదిలించి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించాడు. 1993 జూన్‌లో కా॥ కొండన్న చిట్యాల ఏరియాదళంలో చేరి చురుకుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ దళం ఆదరాభిమానాలు, ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. శత్రు నిర్బంధానికి జడిసి కొంతమంది దిగజారిపోయినా విప్లవ నిర్మాణ ఆవశ్యకతను అర్థం చేసకుని 1994 లో శాక్ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టి ఏరియా ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి కృషిసల్పాడు. 1996 సం॥లో డిప్యూటీ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టి, ఎల్.జి.యస్ కమాండర్ కా॥ లతక్క శత్రుదాడిలో 1996లో అమరురాలు కాగా యల్.జి.యస్ కమాండర్‌గా పార్టీ పిలుపుతో బాధ్యతలు చేపట్టాడు. 1996 డిసెంబర్‌లో నిర్వహించిన డిసెంట్రలైజ్‌డ్ మిల్ట్రీ క్యాంపులో పాల్గొని పట్టుదలతో శిక్షణపొంది అంతిమపోటీలో ప్రథమ బహుమతి పొంది అందరినీ ఉత్సాహపరిచాడు. 1996 డిసెంబర్‌లోనే కా॥వసంతను పార్టీ పద్ధతుల్లో పెళ్ళి చేసుకున్నాడు. కా॥ కొండన్న పార్టీ పాలసీని అమలుచేయడంలో, తప్పులను సూటిగా ఎత్తిచూపడంలో, ఆత్మవిమర్శను నిజాయితీగా చేసుకోవడంలో ముందుండేవాడు. పీడిత ప్రజల అభిమానం చూరగొన్న కామ్రేడ్ కొండన్న అమరత్వ చిట్యాల ఉద్యమానికి తీరనిలోటు ఈ కామ్రేడ్ పట్టుదల, క్రమశిక్షణ మనకందరికీ ఆదర్శం.

**కా॥విజయ (వసంత):** వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం ఊరుగొండ గ్రామంలో ధనికరైతు కుటుంబంలో కా॥ విజయ జన్మించింది. సొంత వూర్లో 10వ తరగతి వరకు చదివి, వరంగల్‌లో ఇంటర్‌మీడియట్ పూర్తి చేసింది. కా॥విజయ కుటుంబం 1991 నుండీ పార్టీ సానుభూతిపరులుగా వుండటంతో సహజంగానే కా॥ విజయ విప్లవ రాజకీయాలకు ఆకర్షితురాలైంది. కా॥ విజయ పార్టీ పనిచేయటం ఇష్టంలేని కుటుంబం ఎన్నో ఆటంకాలు కల్పించి కట్టుబాట్లు పెట్టినప్పటికీ ప్రతిఘటించి, 1995 ఫిబ్రవరిలో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలో చేరింది. ఈమె కుటుంబం రెడ్డి కులం

ఫీలింగుతో ఒకసారి దళం వద్దకు వచ్చి కొట్టి తీసుకుపోయి బలవంతంగా పెండ్లి చేయటానికి ప్రయత్నిస్తున్నపుడు కుటుంబాన్ని వ్యతిరేకించి 1995 మార్చిలో దళంలోచేరి చిట్యాల ఏరియాలో పనిచేస్తూ దళం పైలెట్ టీమ్ సభ్యురాలిగా వుంటూ క్రమంగా శాక్ స్థాయికి ఎదిగింది. 1996 డిసెంబర్‌లో కా॥ కొండన్నను పార్టీ పద్ధతులలో పెళ్ళి చేసుకుంది. ఆత్మవిమర్శ చేసుకోవడంలో, విమర్శించటంలో సూటిగా తన అభిప్రాయాలను చెప్పేది. అనారోగ్యరీత్యా హాస్పిటల్‌కు పోయివస్తున్న కా॥కొండన్న, లతక్కలను అరెస్టుచేసి క్రూరంగా హింసించినా దళ సమాచారం తెలిసినప్పటికీ చెప్పకుండా అమరులైనారు. ఈ కామ్రేడ్స్ అమరులైనారన్న వార్తతో భూపాలపల్లిలో ప్రజలు స్వచ్ఛందంగా వారం రోజులు బంద్ పాటించి తమ నిరసనను తెలియజేశారు.

**కా॥కుప్పశంకర్:** నిజామాబాద్ జిల్లా ఖానాపుం గ్రామంలో జూన్ 27, 1997న కా॥ కుప్ప శంకర్‌ను బూటకపు ఎన్‌కౌంటర్‌లో యస్.యస్.యఫ్ పోలీసులు హత్య చేశారు. కరీంనగర్ జిల్లా జగిత్యాల ఏరియాలో కా॥ ముదారం రమేష్ (లచ్చం)ను బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్యచేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెళ్ళి ఏరియా ప్రచారదళ సభ్యుడు కా॥తారాసింగ్‌ను మే 17, 1997న ఇంటివద్దనే యస్.యస్.యఫ్ పోలీసులు అరెస్టుచేసి బూటకపు ఎన్‌కౌంటర్లో కాల్చిచంపి, తర్వాత ఉపదళనాయకుడిగా ప్రచారం చేశారు. (ఈ ముగ్గురు కామ్రేడ్స్ యొక్క జీవిత వివరాలు అందలేదు)

**కా॥చింతనూరి సురేష్ (శ్రీకాంత్):** జూన్ 28, 1997 న పార్టీ అవసరాలరీత్యా కా॥సురేష్ ఖానాపురం మండలం భుదరావుపేట గ్రామంనుండి గూడూర్ మండలం భూపతిపేటకు వస్తుండగా మార్గమధ్యంలో పోలీసులు అరెస్టుచేసి రెండురోజులు తీవ్రంగా హింసించి జూలై 1న రెడ్లవాడ (నెక్కొండ మండలం) గ్రామందగ్గర చంపివేసి ఎప్పటిలాగే ఎన్‌కౌంటర్ కట్టుకథలల్లారు. వరంగల్ జిల్లా కేశసముద్రం మండలం కల్వల గ్రామంలో మధ్యతరగతి గౌడ కుటుంబానికి చెందిన కా॥సురేష్ 10వ తరగతివరకు కేస సముద్రంలో, ఇంటర్‌మీడియట్ మహబూబాబాద్ పట్టణంలో, బి.ఎ ఖమ్మంలో చదివాడు. చిన్నప్పటినుండీ విప్లవభావాలుగల కా॥సురేష్ తన గ్రామంలోని భూస్వాముల, పెత్తందార్ల దోపిడీ, అణచివేతలను వ్యతిరేకించినాడు. 1994 నుండీ గ్రామంలోని యువకులను సంఘటితంచేసి యువజన సంఘాన్ని స్థాపించి వారికి విప్లవ రాజకీయాలు భోదిస్తుండేవాడు. కేస సముద్రంలో ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తూ, ఏరియా రాడికల్ యువజన సంఘం అధ్యక్షునిగా చాలా చాకచక్యంగా కార్యక్రమాలు నిర్వహించేవాడు. స్వంత గ్రామానికి చెందిన కా॥ గాలి శ్రీనివాస్ (దేవన్న) అమరుడు కావడంవల్ల తను లీగల్‌గా వుండి కార్యక్రమాలు నిర్వహించటం సాధ్యంకాక 1996 మధ్య భాగంలో తనపేరును శ్రీకాంత్‌గా మార్చుకుని పార్టీ పిలుపుతో పూర్తికాలం కార్యకర్తగా వచ్చాడు. ఏరియాలో పార్టీ పేరుతో చెలామణి అవుతూ డబ్బులు వసూలుచేసిన యాకయ్య (ఉప్పరపెల్లి)ను ప్రజల్లో పెట్టి శిక్షించి ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. దళంలో వున్నప్పుడు ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ వుండే కా॥ సురేష్ 1996 డిసెంబర్‌లో జరిగిన మిల్ట్రీ క్యాంపులో పాల్గొని కొత్త అయినా పట్టుదలగా ప్రతి ఎక్సర్‌సైజును నేర్చుకున్నాడు. సమిష్టి పనులను తనమీద వేసుకుని బాధ్యతాయుతంగా నెరవేర్చుస్తూ, దళంలో చదువురాని సభ్యులకు చాలా ఓపికగా చదువు చెప్పేవాడు. దళం విషయాలు,కాంటాక్ట్ తెలిసినప్పటికీ, ఎన్నిచిత్రహింసలు పెట్టినా చెప్పకుండా దళాన్ని కాపాడి అమరుడైన కా॥శ్రీకాంత్ త్యాగం మనందరికీ ఆదర్శం.

ఆదిలాబాద్ జిల్లా బోథ్ ఏరియా దళంపై మే 8, 1997 ఉదయం 5-30 గంటల సమయాన యస్.యస్.యఫ్ పోలీసులు జరిపిన దాడిలో దళ కమాండర్ కామ్రేడ్ అర్జున్, దళ సభ్యురాలు కామ్రేడ్ గీతక్కలు అమరులయ్యారు.

**కా॥వేర్మ్గ గజ్జెరాం (అర్జున్):** ధనిక రైతు కుటుంబానికి చెందిన కా॥అర్జున్ 1983లో ఇంటర్ మీడియట్ వరకు బోథ్ పట్టణం (స్వగ్రామం)లోనే చదివాడు. చిన్నప్పటినుండీ అన్యాయాలు సహించని కా॥అర్జున్ సహజంగానే రాడికల్ విద్యార్థి సంఘంతో సంబంధాలు పెంచకుని, 1983లో బోథ్ కళాశాల, పాఠశాలలో విద్యార్థుల సమస్యలపై జరిగిన ప్రతిపోరాటంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. నిర్మాణపరంగా ఆర్.యస్.యులో లేకపోయినప్పటికీ, సాధారణ సభ్యునిగా విప్లవ విద్యార్థి ఉద్యమ నిర్మాణానికి పాటుపడ్డాడు. నిర్బంధం కారణంగా విద్యార్థి ఉద్యమం తాత్కాలికంగా దెబ్బతినటంతో ఏరియా దళంతో సంబంధాలు ఏర్పర్చుకొని రైతాంగ సమస్యలపై స్పందించాడు. 1989 సం॥లో కా॥గజ్జెరాం తనపేరును కా॥అర్జున్‌గా మార్చుకుని, 1993 వరకు దళసభ్యునిగా పనిచేసి అంచెలంచెలుగా ఎదుగుతూ 1995లో బోథ్ దళకమాండర్‌గా బాధ్యతలు చేపట్టాడు.1993లో ఉద్యమ విస్తీర్ణంలో భాగంగా దండకారణ్య ప్రాంతంలో సర్వేచేసి వచ్చి అనంతరం పిప్పల్, వాంకిరి ఏరియాలకు టీం బాధ్యునిగా సమర్థవంతంగా పనిచేసి, ఎన్నో ప్రజా ప్రతిఘటన చర్యల్లో పాల్గొని శత్రువుని బెంబేలెత్తించి విప్లవశక్తుల్లో నూతనోత్తేజాన్ని కల్గించాడు. 1996లో సిర్పూర్ (యు) పోలీసుస్టేషన్‌పై దాడిచేసి శత్రువుని మట్టికరిపించి ఆయుధాలు తేవడంలో ప్రధాన భూమిక కా॥ అర్జున్‌దే. ఈ దాడి సమయంలో క్రాస్ ఫైరింగ్ వల్ల తూటా దెబ్బ తగిలినప్పటికీ ఏ మాత్రం చలించకుండా చురుకుగా పాల్గొని తోటి కామ్రేడ్స్‌కు ఆదర్శప్రాయుడయ్యాడు. కామ్రేడ్ అర్జున్ మిల్ట్రీరంగంపై ఎక్కువ మక్కువకల్గివుండి, నూతన మిల్ట్రీ ఎత్తుగడలు, రూపాల అన్వేషణకై పరితపించేవాడు. కామ్రేడ్ తన అభిప్రాయాలను, విమర్శ, ఆత్మవిమర్శలను సూటిగా, స్పష్టంగా చెపుతూ తన సభ్యుల మార్పుకై ఎంతో ఓపికతో సహకరించి, తనను మార్చుకునేందుకు తీవ్రంగా కృషిచేసేవాడు. కా॥ అర్జున్‌ను కోల్పోవడం ఆదిలాబాద్ ఉద్యమానికి తీరనిలోటు.

**కా॥గజ్జెల అన్నపూర్ణ (గీతక్క):** కామ్రేడ్ అన్నపూర్ణ మందమర్రి పట్టణానికి చెందిన పేద నేత నేసే కుటుంబానికి చెందినది. తన కుటుంబం మొదటినుండీ విప్లవ పార్టీతో సంబంధాలు కల్గివుండటమే కాకుండా తన కుటుంబంలోని ఒకరు పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్నాడు. కా॥ అన్నపూర్ణ 5వ తరగతివరకు చదువుకుని ఆర్థిక కారణాలవల్ల చదువుమానేసింది. తనకు వచ్చిన కొద్దిమేరకు చదువు ఆధారంతో విప్లవ సాహిత్యాన్ని చదువుతూ సమాజాన్ని చైతన్యవంతంగా అవగాహన చేసుకునేందుకు ప్రయత్నించేది. వివాహానంతరం కూడా పార్టీ రాజకీయాల కోసం తపించేది. భర్త ఎలాంటి పనిచేయకుండా త్రాగుతూ, జులాయిగా తిరగడాన్ని

వ్యతిరేకించి సక్రమ మార్గంలో పెట్టేందుకు ఎన్నో మార్లు ఓపికగా ప్రయత్నించి ఫ లితంగా శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురికావడమేకాక, పూటగడవని పరిస్థితుల్లో వస్తులుండేది. ఈ క్రమంలో ఒక బాబుకు జన్మనిచ్చింది. క్రమక్రమంగా భర్త వేధింపులు ఎక్కువ కావడంతో తట్టుకోలేక పుట్టింటికి వచ్చి, 1993 సం॥లో పార్టీలో పనిచేయాలనే తన బలమైన అభిప్రాయాన్ని తన అన్నముందు పెట్టడం, అన్న సహకారం, ప్రోత్సాహంతో పార్టీ సంబంధాల్లోకి వచ్చింది. కొన్నాళ్ళపాటు అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేసి, పార్టీ నిర్ణయానికి కట్టుబడి క్రమశిక్షణగా ఒక సంవత్సరం కాలం బెల్లంపల్లి పట్టణంలోవుండింది. 1994 సం॥లో తన పేరును గీతక్కగా మార్చుకుని రైతాంగ వుద్యమ నిర్మాణానికై, కన్నకొడుకును, తల్లిదండ్రులను వదలి, గిరిజన ప్రజల్లో కలిసింది. క్రమంగా విప్లవ రాజకీయాలను అవగాహన చేసుకుంటూ 1996 డిసెంబర్‌లో పార్టీ సభ్యత్వం పొందింది. దళంలో దళ డాక్టర్‌గా తన బాధ్యతను ఎంతో ఓపికగా నెరవేర్చేది. 1996 సెంట్రల్ మిల్ట్రీ క్యాంపులో సహాయ డాక్టర్‌గా వుండి గెరిల్లాల అభిమానాన్ని చూరగొంది. మహిళలపట్ల ఎలాంటి వివక్షనైనా సహించక, మహిళావుద్యమ ఆవశ్యకతను సమావేశాలలో నొక్కిచెప్పేది. అతి తొందరలోనే నాయకత్వంలోకి వచ్చే లక్షణాలు కల్గిన గీతక్కను కోల్పోవడం మహిళా ఉద్యమానికి తీరనిలోటు. మహిళా వుద్యమంపట్ల కా॥ గీతక్క ఆరాటం, పని పద్ధతుల్లో వున్నటువంటి ఓపిక మనందరికీ ఆదర్శం.

ఉత్తర తెలంగాణా విప్లవ రైతుకూలీ సంఘం రాష్ట్రస్థాయి ఉపాధ్యక్షుడు కా॥ దుగెట శంకర్ (ప్రసాద్)ను మే 12, 1997న యస్.యస్.యఫ్ పోలీసులు స్వగ్రామంలోనే అరెస్టుచేసి తీవ్రంగా హింసించి ప్రజలముందే చంపి ఎన్‌కౌంటర్ కట్టుకథలల్లారు. కా॥ దుగెట శంకర్ ఆదిలాబాద్ జిల్లా నెన్నెల మండలం కోనంపేట గ్రామంలోని నేతగాని కుటుంబంలో పుట్టాడు. బి.ఏ హైద్రాబాద్ నగరంలో చదివాడు. కుటుంబ అవసరాల రీత్యా కొన్నాళ్ళు హోంగార్డుగా పనిచేసి, దాని వర్గ స్వభావాన్ని తొందరలోనే గుర్తించి 1989లో పార్టీ సంబంధాల్లోకి వచ్చాడు. చిన్నప్పటినుండీ భూస్వాముల దోపిడీ, దౌర్జన్యాలను సహించేవాడుకాదు. స్వగ్రామంలోని భూస్వామి పొన్నం మురళి భూమిని ఆక్రమించుకున్న పోరాటానికి నాయకత్వం వహించి, ఏరియాలోని భూఆక్రమణ పోరాటాలకు నాయకత్వం వహించాడు. దీనితో భూస్వాములకు కంట్లో నలుసుగా కనపడటంతో ఎన్నోసార్లు పోలీసులతో దాడులు చేయించారు. గ్రామంపై పోలీసులు పాశవికంగా నిర్బంధాన్ని అమలుచేయటంతో గ్రామస్థుల వత్తిడితో 1992లో లొంగిపోయాడు. కోర్టుల చుట్టూ తిరుగుతూనే మళ్ళీ విప్లవోద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆదిలాబాద్ డివిజన్ రైతుకూలీసంఘం కార్యదర్శిగా, ఉత్తర తెలంగాణా విప్లవ రైతుకూలీసంఘం ఉపాధ్యక్షునిగా అంచెలంచెలుగా ఎదిగాడు. స్వగ్రామంలో బహిర్భూమికి పోయివస్తున్న కా॥ ప్రసాద్‌ను మఫ్టీలో వచ్చిన పోలీసులు ప్రజలముందే అరెస్టుచేసి చంపివేసి ఒక తుపాకి పక్కన పెట్టి ఎన్‌కౌంటర్ కట్టుకథలల్లారు. కా॥ ప్రసాద్‌ను కోల్పోవడం ఉత్తర తెలంగాణా రైతాంగ ఉద్యమానికి తీరనిలోటు.

**కా॥కొల్లూరి రాజు:** వరంగల్ జిల్లా జాఫర్ ఘడ్ మండలం, వడ్డెగూడెం గ్రామ నివాసి అయిన కా॥కొల్లూరి రాజు(కిరణ్) నిరుపేద ఉప్పరి కుటుంబంలో జన్మించాడు. కా॥ రాజు నలుగురు అన్నదమ్ముల అందరిలో చిన్నవాడు. 1990లో పార్టీ సంబంధంలో ఉంటూ 1992లో ఏడవ తరగతి చదువుతున్న క్రమంలో పార్టీకి సుపరిచితుడై జాఫర్ ఘడ్ హైస్కూల్ విద్యార్థి సంఘ అధ్యక్షుడిగా ఎదిగాడు. స్కూల్ పేరంట్స్ కమిటీ, హెచ్.యమ్, పి.ఇ.టి టీచర్స్ కలిసి రాజకీయ నాయకులతో కుమ్మక్కై అధిక ఫీజులు వసూలు చేస్తూ స్కూల్‌కు వచ్చిన నిధులను వీరే ఉపయోగించుకోవడంతో వారి లంచగొండు తనాన్ని ప్రజలముందు బహిరంగ పరిచాడు. అదే క్రమంలో గ్రామానికి చెందిన మాజీ మిలిటెంట్ మెరుగు బిక్షపతిని పోలీసులు అరెస్టుచేసి తీవ్ర చిత్రహింసలు పెట్టడంతో చావు బ్రతుకులలో ఉన్న బిక్షపతిని విడుదల చేయాలంటూ విద్యార్థులను దాదాపు 100 మంది గ్రామ ప్రజలతోపాటు ధర్నాలో నినాదాలు చేస్తూ ముందుపీఠిన నిలిచి రాస్తారోకో చేశారు. స్కూల్‌లో చదువుతున్న క్రమంలోనే తోటి కామ్రేడ్స్‌ను బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్యచేస్తే, వర్గకసితో స్కూల్‌ను బాయ్‌కాట్ చేశాడు. 1993లో గ్రామ సంఘంలో చేరి గ్రామంలో పోలీస్ స్టేషన్ వున్నప్పటికీ సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ దళం అప్పజెప్పిన పనులను చురుకుగా చేసేవాడు. 1993లో భూస్వాముల భూములు అమ్మినందుకు దేహశుద్ధి చేయడంలో, వారి ఆస్తులను ధ్వంసం చేయడంలో, తోటి సహచరులను ఎన్‌కౌంటర్‌లో హత్యచేస్తే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడంలో కా॥ రాజు చురుకుగా పాల్గొన్నాడు. 1995లో కా॥ రాజును అరెస్టు చేసి అక్రమకేసులు పెట్టి, ఇంటివద్ద వుంటున్న క్రమంలో పోలీసుల ఒత్తిడి పెరగడంతో హైదరాబాద్‌కు వెళ్ళిపోయి 5 నెలల తర్వాత తిరిగి గ్రామానికి వచ్చి పార్టీ సంబంధాలలో వుంటూ పూర్తికాలం కార్యకర్తగా పనిచేయడానికి సిద్ధపడి ఏరియా ఆర్.వై.యల్ సభ్యునితో పాటు కా॥ రాజు తిరుగుతున్న క్రమంలో పార్టీ కాంటాక్ట్ తెగిపోయి రెండు నెలలు అయినా శత్రువుకు దొరకకుండా జాఫర్ ఘడ్ చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతున్న క్రమంలో దళం కాంటాక్ట్ చేసి దళంతో వుంటున్న సమయంలో 1997 ఫిబ్రవరిలో దళం సమాచారం శతృవుకు ఒక ద్రోహి అందివ్వడంతో దళాన్ని చుట్టుముట్టిన క్రమంలో దళం సురక్షితంగా తప్పుకోగా, భోజన వసతులకోసం మకాం సమీప బావులవద్ద రైతులతో మాట్లాడుతున్న కా॥రాజును అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టి సమాచారం రాబట్టలేని పోలీసులు గొడ్డలితో భుజంపై నరికి, గడ్డపారతో కడుపులో పొడిచి కా॥ రాజును హత్య చేశారు. పార్టీపట్ల, ప్రజలపట్ల విశ్వాసం వుంచి అంకిత భావంతో పనిచేస్తూ చివరివరకూ తన నమ్మిన ఆశయానికి ప్రాణాలర్పించిన కా॥ రాజు మనకందరికీ ఆదర్శం. శతృవుపై మరింతకసిని పెంచుకుని అమరుల బాటల్లో నడుస్తామని శపథం చేస్తూ ఈ అమరునికి జోహార్లప్పిద్దాం.

**కా॥ మేకల రాజు:** వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం మీదికొండ గ్రామానికి చెందిన మేకల రాజు 10వ తరగతి వరకు చదివి ఆ తర్వాత వ్యవసాయం చేసుకుంటూ ఇంటివద్దనే వుండేవాడు. ఇతనికి తల్లిదండ్రులు, చెల్లెలు, భార్య కొడుకు వున్నారు. కా॥ రాజు పేదవర్గానికి చెందినవాడు. తన గ్రామంలోని జరిగే పార్టీ కార్యక్రమాలను చూసి విప్లవ రాజకీయాలవైపు ఆకర్షితుడై 1995 ఫిబ్రవరి నుండీ ఆర్.వై.యల్ సభ్యునిగా సంఘంలో చేరి, ఆనాటి

నుండీ చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ, గ్రామ ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యపైనా స్పందించి వాటి పరిష్కారం కోసం పార్టీ ముందుపెట్టి చర్చించేవాడు. పోస్టర్స్ వేయడం, కరపత్రాలు పంచడం, వాయిస్‌లు వేయడం, జెండాలను ఎగురవేయడం, బ్యానర్లు కట్టడం తదితర పనుల్లో తన గ్రామంలోనే కాకుండా, చుట్టుపక్కల గ్రామాల్లో కూడా తన తోటి కామ్రేడ్స్‌తో కలిసి పాల్గొనేవాడు. 1996 ప్రారంభంలో వచ్చిన నిర్బంధం ఫలితంగా ఇంటిపై దాడి జరిగినప్పటికీ సరెండర్ కాకుండా వరంగల్‌లో తమ బంధువుల ఇంట్లో రహస్య జీవితం గడిపాడు. తిరిగీ గ్రామం చేరుకుని సంఘ కార్యకలాపాల్లో పాల్గొంటున్న సమయంలో ఆగస్టు మొదటి వారంలో దళం కదలికలు ఎక్స్‌పోజ్ కాగా, పోలసులు తీవ్రంగా కూంబింగ్ నిర్వహించినప్పటికీ దళం కనపడక పోవడంతో మరో సంఘనాయకుని అన్న ద్వారా కా॥మేకల రాజు వివరాలు తెలుసుకుని అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టారు. ఎంత హింసించినా కా॥ రాజు రహస్యాలు చెప్పకపోవడంతో ఘన్‌పూర్ మండలం చిల్పూర్ గుట్టలలో కాల్చిచంపి ఎదురుకాల్పుల కథలల్లారు. తాము నమ్మిన ఆశయాల కోసం, పార్టీ కోసం, ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరులందరికీ జోహార్లర్పిద్దాం.

## మహిళా పోరాటాలు

ఈ రోజు మహిళలు తమకు జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను నిరసిస్తూ, వీటికి కారకులైన సామ్రాజ్యవాదపు బంట్లయిన దళారీ పాలక వర్గాలపై, సామ్రాజ్యవాదులపై పోరాటం సాగిస్తూ, మహిళా విముక్తి సంఘం, విప్లవరైతు కూలీ సంఘం, ఐక్యకార్యాచరణ కమిటీ వంటి సంఘాల ద్వారా ఏకమై కదులు తున్నారు. ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా, సామాజికంగా పతనానికి కారణమవుతున్న సారాపై మహిళలు పోరాడి మద్యనిషేధాన్ని సాధించుకోగా కపట నాటకంతో మద్య నిషేధాన్ని పాక్షికంగా సడలించక తప్పదంటూ చంద్రబాబు, గవర్నర్ కృష్ణకాంత్‌లు తమ బూటకత్వాన్ని నిరూపించుకున్నారు. దీనికి నిరసనగా మహిళలు పై కమిటీలలో సంఘటితమై ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహించి బంద్‌లను విజయవంతంగా నిర్వహించారు. ముందే పసిగట్టిన పోలీసులు లాఠీచార్జీ చేసినప్పటికీ ప్రజలు సంఘటితంగా ప్రతిఘటిస్తున్నారు.

నిజామాబాద్ జిల్లాలో 1997 ఏప్రిల్ 10, 14 తేదీలలో మద్య నిషేద సడలింపుకు నిరసనగా, విద్యుత్‌కోత, తాగునీరు కోసం డిమాండ్స్ చేస్తూ కామారెడ్డి మండల కేంద్రంలో 200 మంది స్త్రీ, పురుషులు 60 ఎడ్ల బండ్లలో ర్యాలీ తీసి ధర్నా జరిపారు. మాచారెడ్డి మండలంలో ఆరెపల్లి, సింగరాయిపల్లి, రెడ్డిపేట, పోలూరం, ఇసాయిపేట, భవానీపేట గ్రామాలలోని 500 మంది స్త్రీ, పురుషులు, సింకొండ మండలంలోని అన్ని గ్రామాల 1000 మంది స్త్రీ, పురుషులు 144 సెక్షన్ ఉన్నప్పటికీ ప్రతిఘటించి రాస్తారోకో నిర్వహించగా పోలీసులు అరెస్టు చేసి స్వంత పూచికత్తుపై వదలివేయగా తరువాత ప్రజలు యం.ఆర్.ఓకు మద్యనిషేధాన్ని అమలు జరపాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాలు సమర్పించారు. ఇదే తేదీన మోర్తాడ్ లో 300 మంది, కమ్మర్ పల్లిలో 200, బాన్స్‌వాడలో 250 మంది, డిచ్‌పల్లిలో 16వ నంబర్ జాతీయ రహదారిపై 350 మంది, భీంగల్‌లో 15 గ్రామాలలో 1000 మంది, ధర్పల్లిలో 700 మంది, నిజామాబాద్‌లో 9 గ్రామాలలో 1000 మంది స్త్రీ, పురుషులు సంపూర్ణ మద్యనిషేధాన్ని కొనసాగించాలని, విద్యుత్‌కోతను ఎత్తి వేయాలని, త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించి ధర్నా, రాస్తారోకో జరుపుతుండగా పోలీసులు అరెస్టు చేసి స్వంత పూచికత్తుపై వదిలిపెట్టిన అనంతరం పైడిమాండ్‌లతో యం.ఆర్.ఓకు వినతి పత్రాలు సమర్పించారు. ఇదే నెలలో 22 వ తేదీన మాచారెడ్డి మండల కేంద్రంలో అన్ని గ్రామాల మహిళలు, విద్యార్థులు, పురుషులు మరియు ప్రజా ప్రతినిధులు 20,000 మంది అఖిలపక్ష ఐక్యకార్యాచరణ సమతి నాయకత్వాన ర్యాలీ తీసి ధర్నా నిర్వహించారు. చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసి 'సారావద్దు నారాబాబు', 'మానారుకు నీరుకావాలి', 'చంద్రబాబు డౌన్‌డౌన్', 'సారా కాంట్రాక్టరుల్లారా ఖబడ్దార్' 'ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు నశించాలి' అని నినాదాలు చేస్తూ ర్యాలీ తీస్తున్న ప్రజలు మాచారెడ్డి రోడ్డువద్దకు చేరుకోగానే పోలీసులు లాఠీచార్జీ చేశారు. ఇందులో ఒక దినపత్రికా విలేఖరిని కర్రలు, తుపాకీ మడమలతో విపరీతంగా కొట్టి సి.ఆర్.పి.ఎఫ్ జవాన్లు 'ఎన్‌కౌంటర్ మే ఖతం కరో' అని బూతులు తిట్టారు. ప్రజలు లాఠీచార్జీ చేసి కొట్టిన కానిస్టేబుల్‌ను అప్పగించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయటంతో రాకపోకలు స్తంభించాయి. దీంతో స్థానిక ఎ.యస్.ఐ అక్బర్ హుసేన్ ప్రజలకు క్షమాపణలు చెప్పక తప్పలేదు. అనంతరం ప్రజలు ఊరేగింపుగా వెళ్ళి యం.ఆర్.ఓకు వినతి పత్రాలు సమర్పించారు. పోలీసులు విలేఖరిని కొట్టినందుకు 23 తేదీన మండల బంద్‌కు పిలుపిచ్చి విజయవంతం చేశారు.

కరీంనగర్ జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రజలు విప్లవ రైతుకూలీ సంఘం నాయకత్వాన గ్రామంలో సంపూర్ణ మద్య నిషేధాన్ని పాటించాలని, కాపుసారాను గ్రామంలో తయారు చేయకూడదని, త్రాగకూడదని ప్రచారం చేసిన అనంతరం సారాను కాస్తున్న వారి ఇండ్లలోని బెల్లం, పట్టిక, ఇప్పపువ్వులను ధ్వంసం చేసి, కిరాణా దుకాణా దార్లకు బెల్లం తేవద్దని చెప్పారు. ఈ నిర్ణయాన్ని ఎవరు దిక్కరించినా సాంఘిక బహిష్కరణ చేయాలని చెప్పి ఆ గ్రామ ప్రజలు అమలు జరుపుతున్నారు. సారాయితో పాటు గుట్కాలను కూడా నిషేదించాలని ప్రచారం చేస్తూండటంతో ప్రక్క గ్రామంలోని ప్రజలు కూడా అదే నిర్ణయం తీసుకొని సంపూర్ణ మద్యనిషేధాన్ని అమలు జరుపుతున్నారు.

వరంగల్ జిల్లా చిట్యాల ఏరియా రేగొండ, మొగుళ్ళపల్లి మండల కేంద్రాలలో మద్యనిషేధ సడలింపుకు నిరసనగా మే 23, 1997 తేదీన ర్యాలీ తీశారు. రేగొండలో 250 మంది, మొగుళ్ళపల్లిలో 200 మంది మహిళలు సారానిషేదాన్ని కొనసాగించాలని, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, గ్రామాలపై పోలీసుల దాడులను ఆపాలని, మాట తప్పిన చంద్రబాబు గద్దె దిగాలని డిమాండ్స్ చేస్తూ పోలీసులు లాఠీచార్జీ జరిపినాకూడా ప్రతిఘటించి ర్యాలీని విజయవంతంగా ముగించారు. చిట్యాల ఏరియాలోని రేగొండ, మొగుళ్ళపల్లి, చిట్యాల, భూపాల పల్లి మండల కేంద్రాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 న మహిళలు పెద్ద ఎత్తున ప్రదర్శనలు తీసి యం.ఆర్.ఓలకు మెమోరాండంలు సమర్పించినారు. సమాజంలో సగభాగమైన స్త్రీలు పాలకవర్గాల దోపిడీ పీడనలపై, పురుషాధిపత్యంపై వ్యతిరేకంగా పోరాడాల్సిందిగా పిలుపునిస్తూ

నినాదాలు చేస్తూ, ఎర్ర బ్యానర్లతో ప్రదర్శనలు తీశారు. రేగొండలో 800 మంది మహిళలు, చిట్యాలలో 200మంది, మొగుళ్ళపల్లిలో 200మంది మహిళలు ప్రదర్శనతీసి అందాలపోటీలతో స్త్రీలను సరుకులుగా మారుస్తున్న సామ్రాజ్యవాద సంస్కృతికి నిరసనగా యం.ఆర్.ఓలకు వినతి పత్రాలు సమర్పించారు. భూపాలపల్లి మండల కేంద్రంలో 500 మంది మహిళలు ఖాసీంపల్లినుండి భూపాల పల్లి వరకు 5 కిలోమీటర్ల దూరం ప్రదర్శన తీసి యం.ఆర్.ఓకు మెమోరాండం సమర్పించారు.

ఫారెస్ట్ డివిజన్‌లోని కిన్నెర ఏరియాలోని రఘునాథ పాలెం గ్రామంపై, కరకగూడెం పరాభవంతో రెచ్చిపోయిన పోలీసు అధికార్లూ, పోలీసులూ 60-70 మంది దాడిచేసి పూర్తికాల కార్యకర్తల ఇండ్లపై దాడిచేసి వంటసామాగ్రి, ఇతర సామానులను ధ్వంసం చేస్తున్నారని తెలిసిన మహిళలు 70 మంది ప్రతిఘటించేందుక వెళ్ళగా పోలీసులు పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు పారిపోవడం చూసిన మహిళలు వారిని వెంబడించి మట్టిపెడ్డలు, పేడను విసరగానే బూతులుతిడుతూనే పోలీసులు పారిపోతుండగా సుమారు 300 వందల గజాల దూరం మహిళలు వెంబడించారు. దీంతో గ్రామంపై కక్ష్య పెంచుకున్న పోలీసులు గ్రామంపై అర్ధరాత్రి 1 గంట ప్రాంతంలో దాడిచేసి పార్టీ సానుభూతిపరుడైన కామ్రేడ్ నారాయణను అరెస్టుచేసి ఎన్‌కౌంటర్ పేర చంపేందుకు అడవిలోకి తీసుకుపోవటంతో100 మంది మహిళలు అడవిలోకి పోయి పోలీసులను ప్రతిఘటించి నారాయణను విడిపించుకున్నారు.

ఖమ్మం జిల్లా అనంతారం భూస్వామి కొమ్ము వెంకయ్య ఇల్లును పేల్చివేసిన తర్వాత కొత్తగూడెం గ్రామంపై పోలీసులు దాడిచేసి పార్టీతో సంబంధం లేని రైతులను అరెస్టు తీసుకెళుతుండగా 150 మంది స్త్రీ, పురుషులు సంఘటితంగా ప్రతిఘటిస్తూ వారిని విడిచిపెట్టాలని రోడ్డుపై పోలీసులకు అడ్డంగా నిల్చున్నారు. మేం విచారించి వదలిపెడతాం అని పోలీసులు నమ్మింపజూడగా మాముందే విచారించండి లేదా మమ్ముల్నందరినీ అరెస్టు చేయండని డిమాండ్ చేయగా పోలీసులు అరెస్టు చేసిన రైతును విడిచిపెట్టారు.

## బూటకపు పార్లమెంట్, మండల పరిషత్, గ్రామపంచాయితీ ఎన్నికల బహిష్కరణ

దళారీ నిరంకుశ పాలక వర్గాలు వాటి అంగాలను రక్షించుకునేందుకు పాషవికమైన నిర్భంధాన్ని అమలు జరుపుతూ ఎన్నికలను జరుపుకునేందుకు పూనుకోగా ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు. ఉత్తర తెలంగాణా ప్రజానీకం రాడికల్ యువజన సంఘం, విప్లవ రైతుకూలీ సంఘాల నాయకత్వాన ప్రచార దళాలు క్యాంపెయిన్‌లు నిర్వహించాయి.

నిజామాబాద్ జిల్లాలో రైతుకూలీ సంఘం నాయకత్వాన 4 ప్రచార దళాలు 1996 ఏప్రిల్ - మే పార్లమెంట్ ఎన్నికలను నిర్భంధంలో సైతం గ్రామగ్రామానికి వెళ్లి బూటకపు ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్ నిర్వహించాయి. కరపత్రాలు పంచడం, వాల్ రైటింగ్, గోడ పోస్టర్లు వేయడం ప్రతి గ్రామంలోనూ గ్రూపు మీటింగ్ మరియు ప్రజలందరితో మీటింగ్ పెట్టి ప్రచారం చేశారు. కరీంనగర్ జిల్లాలో 12 మందితో కూడిన ఒక సాయుధ ప్రచార దళం రాడికల్ యువజన సంఘం నాయకత్వాన కదలాపూర్ మండలం, గంభీర్‌పూర్, తాండ్యాల్, ఇప్పపల్లి, పోతారం, పెగ్డెర్ల, కోనాపూర్, మెడిపల్లి మండలం ఈదుల లింగంపేట, మన్నెగూడెం, తక్కళ్లపెల్లి మెట్‌పల్లి మండలం కొండ్రికల్ల, కోరుట్లమండలం సర్పరాజ్ పల్లి, ఇబ్రహీం పట్నం, గోదూర్ గ్రామాలలో బ్యానర్లు కట్టి గ్రూపు మీటింగులు పెట్టారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి ఏరియాలో కన్నాపూర్, గూడెం, సింగ్రాయ పల్లి, మద్దికుంట, ఇస్సాయిపేట, భీంగల్ ఏరియాలో మెండోరా, భీంనగర్, మానాల, చీమన్‌పల్లి గ్రామాలలో ప్రజలు 1997 పిభ్రవరి 14న రెండవసారి జరిగిన సర్పంచ్, యం.పి.టి.సి ఎన్నికలను బహిష్కరించారు. తాడ్వాయి మండలం కొండాపూర్ యం.పి.టి.సి ఎన్నికలకు బ్యాలట్ బాక్సులతో వచ్చిన జీబును ఫిబ్రవరి 13న ఆర్.వై.యల్ కార్యకర్తలు తగులబెట్టి బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని నినాదాలు చేశారు. గ్రామ గ్రామాన ప్రజలు గ్రామరాజ్యకమిటీలను నిర్మించుకుని వాటి నాయకత్వాన తమ సమస్యలు పరిష్కరించుకుంటూ రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు పురోగమిస్తున్నారు.

## మే–డే

కార్మికుల పనిగంటలు తగ్గించాలని, శ్రమకు తగ్గ ప్రతిఫలం ఇవ్వాలని పోరాడి అమరులైన వీరుల స్మృతిగా నిప్పులు చెరిగే నిర్బంధంలో సైతం ప్రజలు ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించి మేడేను ఘనంగా జరుపుకున్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి ఏరియాలో ఆర్.సి.యస్, ఆర్.వై.యల్ ల నాయకత్వాన సోమరిపేట్, అక్కాపూర్, మద్దికుంట, ఇసాయిపేట, మోషంపూర్, గిద్ద, రంగంపేట్ గ్రామాలలోని స్త్రీ,పురుషులంతా ఎర్రజెండాలు పట్టుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఊరేగింపులు తీసి బహిరంగ సభలు జరుపుకున్నారు. సంఘసభ్యులు తమ ఉపన్యాసాలలో సమసమాజ స్థాపనకోసం దీర్ఘకాలిక సాయుధ పోరాటమార్గాన పోరాడాల్సిందిగా పిలుపిచ్చారు. అనంతరం గ్రామాలలో ఎర్రజెండాలు ఎగురవేశారు. వరంగల్ జిల్లా చిట్యాల ఏరియాలోని పలు గ్రామాలలో మేడేను జరుపుకోవాల్సిందిగా పిలుపునిస్తూ ఆర్.వై.యల్ కార్యకర్తలు గోడ పోస్టర్లు అతికించారు. చల్లగరిగె గ్రామంలో గ్రామ రక్షకదళం నాయకత్వాన 100మంది ప్రజలు పోలీసులు ఉన్నప్పటికినీ ఎర్రని బ్యానర్లతో నినాదాలు చేస్తూ మేడేను జరుపుకున్నారు.

## సంస్మరణసభలు

చిట్యాల ఏరియాలోని మోరంచవాగు దగ్గర మార్చి 6, 1996న పోలీసుల చేతుల్లో అమరురాలైన చిట్యాల లోకల్ గెరిల్లాదళం నాయకురాలు కా॥లతక్క సంస్మరణసభను మార్చి6, 1997న గ్రామ రక్షకదళం నాయకత్వంలో రేగొండ మండలం కనపర్తి గ్రామ ప్రజలు 500మంది ఎర్రని బ్యానర్లు, జెండాలు, కాగడాలు పట్టుకుని నినాదాలు చేస్తూ ఊరేగింపుతీశారు. అనంతరం జి.ఆర్.డి సభ్యులు అమరుల త్యాగాలు గురించి ఉపన్యసించారు.

## అల్లూరి స్థూపావిష్కరణ

దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీషువారితో పోరాడి అమరుడైన

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్మారక స్థూపాన్ని ఆర్.సి.యస్ నాయకత్వంలో ప్రజలు 1997, ఏప్రిల్ 23న నిజామాబాద్ జిల్లా సదాశివనగర్ మండలం మొడెగాం గ్రామంలో ఆవిష్కరించుకున్నారు. నిర్బంధం, పోలీసుదాడుల మధ్యన ప్రజలు స్వచ్ఛంధంగా అల్లూరి స్మారక స్థూపాన్ని నిర్మించుకుని, గ్రామాన్ని మొత్తంగా ఎర్రటి తోరణాలను అలంకరించి గ్రామంలోని ప్రజలంతా కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు. స్థూపాన్ని ఆ గ్రామానికి చెందిన అమరుడు కామ్రేడ్ గౌడెల్లి నర్సింహులు తల్లి ఆవిష్కరించి నా కొడుకు రూపాన్ని మీ అందరిలో చూసు కుంటున్నానని పేదల రాజ్యంకోసం, భూస్వాముల తొత్తులైన పోలీసులను కూల్చాలని ఆమె పిలుపిచ్చింది. తరువాత రెండు నిముషాలు అమరులకు మౌనం పాటించి కామారెడ్డి ఆర్.సి.యస్ అధ్యక్షుడు కా॥ హజీమ్ నాయకత్వం వహించి ప్రసగించాడు. అనంతరం పెద్ద ఎత్తున ప్రజలు నినాదాలు చేస్తూ గ్రామ ప్రధాన వీధులలో ఊరేగింపుతీశారు.

## పార్టీ నేతృత్వంలో సంక్షేమ కార్యక్రమాలు

వరంగల్ జిల్లా నెక్కొండ ఏరియాలోని గూడూరు మండలం ఊర్లు గ్రామంలో 1996 సెప్టెంబర్ నెలలో నెక్కొండ ఏరియా రైతాంగ గెరిల్లాదళం మెడికల్ క్యాంపు నిర్వహించి 500మంది ప్రజలకు వైద్యసేవ చేసింది. ఈ గ్రామంలో గిరిజన ప్రజలు (ఆదివాసులు, లంబాడీలు) ఎక్కువగా వుండి అడవిపై ఆధారపడి జీవించేవారు. ఆగస్టులో కురిసిన వర్షాలవల్ల గుంటల్లో, బొందలలో నిలువ వుండిన మురికినీటిలో వుండిన దోమలవల్ల మెజారిటీ గ్రామ ప్రజలు మలేరియా బారిన పడ్డారు. సెప్టెంబరు నెలలో దళం గ్రామంలోకి వెళ్ళి దళం దగ్గర వున్న సుమారు 2,000 రూ॥ల విలువచేసే మాత్రలు, సూదులు ఇచ్చి దళంలోని డాక్టర్లతోపాటు, గ్రామ ఆర్.యం.పి డాక్టర్ కూడా వైద్యం చేశారు. అనంతరం వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఇదే ఏరియాలోని నెక్కొండ మండలం, కోర్పోలు తండాలో 1996 మే మాసంలో అగ్ని ప్రమాదం వల్ల 7 లంబాడీ ఇండ్లు, ఇంటిలోని సామాన్లు, కట్టుకునే బట్టలతోసహా కాలిపోయాయి. ఆర్.వై.యల్ నాయకత్వంలో కేస సముద్రం రైసు మిల్లు యజమానులతో మాట్లాడి బియ్యం, పప్పులు, నూనె లాంటి ఆహార వస్తువులను సమీకరించి లంబాడీల ఆర్థిక పరిస్థితిని బట్టి కొందరికి 75 కిలోలు, కొందరికి 50 కిలోల బియ్యం, 5 కిలోల నూనె, పప్పులు పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లా గాంధారి మండలం నాగులూర్ తండాకు చెందిన 39 లంబాడీ గిరిజనుల ఇండ్లు, మాచారెడ్డి మండలం రెడ్డిపేటలో 7మంది దళితుల ఇండ్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. పార్టీ ఆగ్రామాలలో మరియు ఏరియాలోని ట్రేడింగ్ రైస్ మిల్లర్ల నుండి చందాలు వసూలుచేసి బాధితులకు సహాయం చేయగా జిల్లా ఎస్.పి ఆనంద్ పై గిరిజనులను పార్టీ చేసిన సహాయాన్ని తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని బెదిరించగా గిరిజనులు సంఘటితంగా నిలదీసి పార్టీ చేసిన ఆర్థిక సహాయాన్ని తీసుకున్నారు. పై గిరిజనులకు గాంధారి మండలంలోని రైస్ మిల్లర్స్ వద్దనుండీ దళం 80,000 రూ॥ల చందాలు వసూలుచేసి ఒక్కొక్క కుటుంబానికి 1 క్వింటాలు బియ్యం, 20 కేజీల పప్పుదినుసులు, 5 కిలోల మంచినూనె, 1000 రూ॥ల చొప్పున నగదు, 1 ధోవతి, 1 టవల్ లను పంపిణీ చేశారు. అలాగే 7దళిత కుటుంబాలకు వారి ఆర్థిక పరిస్థితిబట్టి ఒక్కొక్క కుటుంబానికి రూ॥ 2000, 1000, 500ల చొప్పున దళం సహాయం చేసింది. గాంధారి మండలం గ్రామ పంచాయితీ పరిధిలోని జమిని, బీర్మల్, సోమారం, లంక తండాల లంబాడీ ప్రజలు అనేక సం॥లనుండీ త్రాగునీరులేక ఎండకాలం వ్యవసాయ బావులవద్దకు కిలోమీటర్ల దూరంనుండీ చాలా ఇబ్బందులతో తెచ్చుకుంటున్నారు. దళం చుట్టూ వున్న భూస్వాముల నుండీ 2,00,000 రూ॥ల చందాలు వసూలుచేసి గ్రామంలో బావిత్రవ్వి మోటారు వేసి పై తండాలకు పైప్‌లైన్ వేసి నల్లాల ద్వారా నీటి సౌకర్యం కల్పించారు. దీంతో మిగతా గ్రామాల ప్రజలు సంఘటితపడి తమ సమస్యలు పరిష్కరించు కునేందుకు సిద్ధపడుతున్నారు.

వరంగల్ జిల్లా చిట్యాల ఏరియాలో వేసవికాలంలో త్రాగునీరుకోసం ప్రయాణీకులు ఇబ్బంది పడుతుండగా చల్లిగరిగె, జూకల్లు, రేపాక, వెంకట్రావుపల్లి, నైనపాక, గణపురం క్రాసులలో చలివేంద్రాలను చిట్యాల ఏరియా అమరవీరుల స్మారకార్థంగా ఏర్పాటుచేయగా, నైనపాక, గణపురం క్రాసు తప్ప మిగతా గ్రామాలలోని చలివేంద్రాలను పోలీసులు ధ్వంసం చేసి ప్రజల అసహ్యానికి గురయ్యారు. చిట్యాల మండలం ఒడితల గ్రామంలో కర్ర స్మగ్లర్లనుండి రికవరి చేసిన కర్రను గ్రామంలో వేలంపాటలో అమ్మి వచ్చిన 1000రూ॥లను ఆర్.వై.యల్ నాయకత్వంలో 100 మంది ప్రజలు కలిసి 8 గజాల పొడవు, 5 గజాల వెడల్పుతో గుడిసెను పాఠశాల కొరకు నిర్మించారు. అనంతరం ఎన్నికల ప్రచారంచేస్తూ డబ్బులు పంచుతున్న బూర్జువా పార్టీల నాయకులనుండి డబ్బును రికవరీ చేసుకుని గ్రామ గౌడసంఘ సహకారంతో 60 మంది ప్రజలు పాఠశాల గుడిసెను పునర్మించారు. 96 సం॥లో గ్రామ రక్షకదళం నాయకత్వంలో కర్రస్మగ్లర్లనుండి రికవరీ చేసిన కర్రద్వారా వచ్చిన 20,500 రూ॥లతో 12 గజాల పొడవు, 9 గజాల వెడల్పుతో ఇటుక, సిమెంట్‌తో ఇంకొక గదిని పాఠశాల కోసం నిర్మించారు. 7 కోలల లోతువున్న పాత బావి పాఠశాల ప్రాంగణంలో వుండి విద్యార్థులకు అసౌకర్యంగా వుండటంతో జి.ఆర్.డి నాయకత్వాన మూడు ట్రాక్టర్లు ఉచితంగా మాట్లాడి 80 మంది ప్రజలు సమిష్టిగా శ్రమచేసి బావిని పూడ్చారు. తాగునీరు, గ్రామాభివృద్ధికై పార్టీ కేటాయించిన 10,000రూ॥లతో 300 అడుగుల లోతుతో ఒక బోర్‌వెల్‌ను వేసుకుని కరెంట్ మోటార్‌ను ప్రజలు అమర్చారు. అనంతరం గ్రామ ప్రజలు చందాలు వేసుకుని వాడవాడనా పైపులైన్‌ను నిర్మించేందుకు పూనుకున్నారు. రాయపల్లి గ్రామంలో ఆర్.వై.యల్ నాయకత్వాన కర్రస్మగ్లర్ల నుండి రికవరీ చేసిన 15,000 రూ॥లు, ఎన్నికల సందర్భంగా బూర్జువాపార్టీల నాయకులు పంచుతుండగా లాక్కొన్న డబ్బు 8,000 రూ॥లు, కాంట్రాక్టర్‌నుండి ఉచితంగా సిమెంట్ బస్తాలు, గ్రామంలో చందాల ద్వారా కొంత డబ్బును వసూలుచేసి మొత్తం 35,000రూ॥లతో 8గజాల పొడవు, 5 గజాల వెడల్పుతో పాఠశాల బిల్డింగ్‌ను నిర్మించుకున్నారు. చిట్యాల మండలం వెలిశాల గ్రామంలో సంఘనాయకత్వాన 10,000రూ॥లను గ్రామంలో చందాలు వసూలుచేసి శిథిలావస్థలోవున్న పాఠశాల పునర్నిర్మాణానికి పూనుకోగా, ప్రభుత్వం 22,000 రూ॥లు మంజూరు చేసింది. మొత్తం డబ్బుతో 60 మంది యువకులు సమిష్టి పాల్గొని రిపేరింగ్ చేశారు.

చల్లగరిగె గ్రామ భూస్వామి ఇంటిని స్వాధీనపర్చుకుని వ్యాపారస్థుడికి, ప్రైవేట్ పాఠశాలకు అద్దెకివ్వగా వచ్చిన డబ్బు 12,500రూ॥లు, ఎన్నికల డబ్బులు 5,000రూ॥లు కలిపి అమరవీరుల స్మారకార్థం బస్టాండ్‌ను నిర్మించారు. రేపాక గ్రామంలో కర్రస్మగ్లర్ల నుండి వచ్చిన డబ్బుతో స్కూల్‌గదిని నిర్మించి విద్యార్థులకు 25 బల్లలు చేయించారు. కోటంచ గ్రామంలో పాఠశాల విద్యార్థుల కోసం 10 బల్లలు, 2 కుర్చీలు, 2 టేబుల్లు చేయించారు. లింగాల గ్రామంలో ప్రజల హెచ్చరిక ఖాతరు చేయకుండా సాగుచేసిన భూస్వామి రుద్రయ్య పంటని ప్రజలు సంఘటితంగా స్వాధీనపర్చుకుని అమ్మగా వచ్చిన డబ్బు 2,500 రూ॥లు, విద్యార్థుల దగ్గర కొంత డబ్బును చందాలు వసూలు చేసి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించుకున్నారు. కాల్వపెల్లి గ్రామంలో ఆర్.వై.యల్ నాయకత్వాన ప్రజలు సమిష్టిగా గ్రామంలో మూడు రోడ్లను బాగుచేసుకున్నారు. భూపాలపల్లి మండలం వేశాలపల్లి గ్రామంనుండి జంగేడు పోయే రోడ్డు 1 కి.మీ పొడవును 60 మంది యువకులు ఆర్.వై.యల్ నాయకత్వాన రోడ్డుపై మొరం పోశారు. 30 మంది రైతులు నాల్గురోజులు అడవికి పోయి పొరక కొట్టుకువచ్చి గ్రామంలో ఇంటికి ఒక్కటి చొప్పున వాసాలను వసూలుచేసి పాఠశాలగదిని నిర్మించారు. దీనికి ఖర్చును బూర్జువా నాయకుల నుండి వసూలుచేశారు. గ్రామ భూస్వామినుండి 5 గుంటల స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఆటస్థలంగా మలుచుకున్నారు. ఏరియాలో బూర్జువా రాజకీయ నాయకులనుండి వసూలుచేసిన ఎన్నికల డబ్బులు జడల్ పేటలో 7,500రూ॥లతో ఇద్దరు టీచర్లను, నైనపాకలో ఇద్దర్ని, చల్లగరిగెలో 9,000 లతో ఇద్దరు టీచర్లను, వెలిశాలలో ఇద్దరు టీచర్లను నియమించి 1,000 రూ॥లతో క్రికెట్ కిట్ కొనిచ్చారు. పెద్దాపూర్ పాఠశాలలో 20 బెంచీలను, చెల్పూర్‌లో 5,000లతో పాఠశాలలో బెంచీలను అమరవీరుల స్మారకార్థం చేయించారు. రామక్రిష్ణాపూర్ పాఠశాలలో ఇద్దరు టీచర్లను నియమించుకున్నారు.

## దక్షిణ తెలంగాణా

### భూపోరాటాలు

ఆలేరు స్క్వాడ్ ఏరియాలోని పోచంపల్లి మండలం పెద్దరావుల పల్లి గ్రామానికి చెందిన మలిపెద్ది శ్రీనివాసరెడ్డి అనే భూస్వామి తనకున్న 60 ఎకరాల భూమికి తోడుగా గ్రామంలోని 40 ఎకరాల పొరంబోకు భూమిని ఆక్రమించుకుని మొత్తం భూమిని కౌలుకు ఇచ్చి రైతులను దోచుకోవడమే కాకుండా కాంగ్రెస్ రాజకీయాలతో గ్రామ పెత్తందారుగా వ్యవహరించేవాడు. దీంతో గ్రామంలోని పేద రైతులందరూ సంఘనాయకత్వంలో సంఘటితమై స్వచ్ఛందంగా ముందుకువచ్చి భూపోరాట కమిటీని ఏర్పరుచుకున్నారు. ఈ భూపోరాట కమిటీ దళ నాయకత్వంలో ఆగస్టు 2, 1997న అమరవీరుల సంస్మరణ సభ సందర్భంగా ఎర్ర జెండాలతో గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగింపుచేసి 3 గంటలపాటు 300మందితో బహిరంగసభ జరిగిన తరువాత చిన్నాపెద్దా అందరూ కలిసి ఊరికి రెండుకిలోమీటర్ల దూరంలోనున్న శ్రీనివాసరెడ్డి భూమిలో ఎర్ర జెండాలు పాతి భూమిని ఆక్రమించుకున్నారు.

## వివిధ సమస్యలపై ఉద్యమించిన రైతాంగం

### ఇసుక లారీలను పేల్చివేసి భూగర్భ జలాలను కాపాడుకున్న ప్రజలు

నల్గొండ జిల్లా, కనగల్ మండలంలోని వాగు, జిల్లాలోని అతి పెద్ద వాగులలో రెండవది. ఈ వాగు నుండీ గత 5 సం॥లుగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. దీనిని ప్రభుత్వం మొదట్లో వేలంపాటల ద్వారా కాంట్రాక్టర్లకు లీజుకు ఇచ్చి, ఇలా కొన్ని రోజుల తర్వాత మళ్లీ అన్ ఎంప్లాయ్ మెంట్ స్కీమ్ కింద మండలంలోని నిరుద్యోగులకు తమ గ్రామాల క్వారీలను అప్పజెప్పారు. ఎటువంటి పెట్టుబడి లేకుండా లక్షలాది రూ॥లు ఆర్జిస్తున్న కాంట్రాక్టర్లు మళ్ళీ క్వారీలను సబ్ కాంట్రాక్టర్ పద్ధతి ద్వారా లీజుకు తీసుకొని అక్రమంగా ఇసుకను తరలిస్తుండేవారు. ఈ ఇసుక రవాణాని ప్రజలు అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో క్వారీలను లేబర్ సొసైటీలకే అప్పజెప్పుతాం అని ప్రభుత్వం నమ్మించింది. పాలకవర్గాల సేవే ధర్మంగా భావించిన సి.పి.ఐ (యం), ఎం.ఎల్.ఎ. అయిన నంద్యాల నర్సింహారెడ్డి తన పలుకుబడితో లేబర్ సొసైటీని 15 వందల మంది ఇసుక కార్మికులతో ఏర్పరిచి ఆ సొసైటీని మళ్ళీ కాంట్రాక్టర్ల చేతుల్లోకి పోయేటట్లు చేసినాడు. అంతేకాకుండా అసెంబ్లీలో తన పలుకుబడితో వాగును యాక్షన్ (లీజు పద్ధతి) పద్ధతికి కాకుండా సొసైటీకే చెందేటట్లుగా చేసి కార్మికుల విశ్వాసాన్ని చూరగొనాలని చూసి మళ్ళీ సొసైటీలను కాంట్రాక్టర్లపరం చేశాడు. 15 వందల మందిగల సొసైటీకి 40%, 8 మంది బడా కాంట్రాక్టర్లకు 50%, ఇతర రాజకీయ నాయకులకు, పోలీసులకు 10% లెక్కన కార్మికులతోటి ఒప్పందం కుదిర్చి సం॥నికి 3 లక్షల రూ॥లను తన వాటాకింద కార్మికులకు తెలియకుండా కాంట్రాక్టర్ల మరియు లేబర్ సొసైటీ అధ్యక్షుడైన ఇరుగంటి సైదులు ద్వారా రహస్యంగా పొందుతున్నాడు. ప్రజలకు రావాల్సిన డబ్బులను కాంట్రాక్టర్లు దిగమింగడంతో వాస్తవాన్ని గ్రహించిన కార్మికులు లేబర్ సొసైటీ అధ్యక్షున్ని, కాంట్రాక్టర్లను నిలదీసి, దొంగ లెక్కలు చూపే సొసైటీ వద్దని, కాంట్రాక్టర్ల, యం.యల్.ఎ.ల జోక్యం ఉండకూడదని డిమాండ్ చేశారు. కార్మికుల ఐక్యతను చూసిన లేబర్ సొసైటీ అధ్యక్షుడు కొంతమంది గుంపు మేస్త్రీలను డబ్బుఆశ చూపి తనవైపు తిప్పుకుని యం.యల్.ఎ., కాంట్రాక్టర్లు లేకుంటే పని జరపలేమని ప్రచారం చేయించాడు. మైనింగ్ డిపార్టుమెంటు సూచించిన నిబంధనలను కాంట్రాక్టర్లు పెడచెవిన పెట్టడంతో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. దీంతో మనపార్టీ నాయకత్వంలోని ప్రజాసంఘాలు పోస్టర్లు వేసి సీరియస్‌గా కాంట్రాక్టర్లను, ఎం.యల్.ఎ. ను హెచ్చరించినా కూడా ఇసుక రవాణా ఆగక పోయేసరికి రైతుకూలీ సంఘాల నాయకత్వంలో ప్రజలు రెండు లారీలను పేల్చివేసి, కాంట్రాక్టర్లను పిలిపించి హెచ్చరించారు.

### జీతాల సాధనకై పోరాడిన స్వీపర్లు

నల్గొండ జిల్లా, గుర్రంపాడు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే స్వీపర్లకు గత 3 సం॥ల నుండీ జీతాలు రాకపోవడంతో అర్ధాకలితో బ్రతుకుతున్నారు. అంతేకాకుండా ఉదయం 9గంటల నుండీ సాయంత్రం 4 గంటల వరకు స్కూల్లోనే ఉండాలని హెడ్ మాస్టర్లు ఒత్తిడి చేయడమేకాకుండా తమ ఇండ్లల్లో వెట్టిచాకిరీ

చేయించుకునేవారు. స్వీపర్లు ఎన్ని సార్లు ధర్నాలు, మెమోరాండంలు సమర్పించినా అధికారులు విని ఊరుకున్నారేకానీ వాళ్ళకు జీతాలు వచ్చే ఏర్పాట్లు చేయలేదు. మండలానికి వచ్చే జనరల్ ఫండ్ నుండి జీతాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు దులుపుకోగా, ఆ డబ్బును వేరే పనులకు మళ్ళించి ఆపనులను కాంట్రాక్ట్ తీసుకొని లాభాలు గడిస్తున్నారు అధికార్లు. ఈ విషయం తెలుసుకున్న ఉద్యోగస్తులు అధికార్లను అడిగినా తమకు న్యాయం జరగదని మన దళానికి రిపోర్టు చేశారు. ఈ సమస్యను దళం మండల ప్రజా పరిషత్ అధికార్లతో మాట్లాడి వారికి రావలసిన జీతాలు ఇప్పించారు

## అటవీశాఖపై తిరగబడ్డ గిరిజనులు

రంగారెడ్డి జిల్లాలోని కలెక్టర్, అటవీశాఖ అధికార్లు కలిసి గుట్టలను సర్వేచేసి గుట్టలలో మొక్కలు నాటాలని 4 లక్షల రూ॥లతో ఒక ప్రాజెక్టును తయారుచేసి చుట్టూ వున్న గ్రామాలలోని 13 మందితో కమిటీని ఏర్పరచి దానికి గ్రామ సర్పంచ్‌ను అధ్యక్షుడిగా వుంచి ప్రతి గ్రామానికి 4 గురు వాచర్లను పెట్టారు. వారు అడవిలోకి పశువులను రానీకుండా, కట్టెలు కొట్టకుండా ప్రజలను ఇబ్బంది పెడుతూ, మేకలు, పశువులు వస్తే 50 రూ॥ల జరిమానాను విధించేవారు. ఈ సమస్యను ప్రజలు దళం ముందుకు తీసుకురాగా దళం వారితో మాట్లాడిన తర్వాత కొన్ని రోజులు జరిమానా వేయడం ఆపివేశారు. మళ్ళీ జరిమానాలను వసూలుచేయడంతో రెండు గ్రామాల ప్రజలముందు 4గురు వాచర్లను రెండుసార్లు హెచ్చరించినా కూడా వినకపోవటంతో ప్రజలే తిరగబడి వారిని హెచ్చరించారు. దీంతో వాచర్లు కొంత భయపడినా మళ్ళీ యథాప్రకారంగా జరిమానాలను వసూలు చేయడంతో దళం ఆ నలుగురినీ సీరియస్‌గా హెచ్చరించింది.

## చెరుకు రైతుల పోరాటం

మెదక్ జిల్లా నర్సాపూర్ స్క్వాడ్ ఏరియా పరిధిలో సీజనల్ పోరాటాల్లో భాగంగానే రైతులు చెరుకు పోరాటాన్ని చేపట్టారు. చెరుకు క్రషింగ్ సీజన్ మొదలు కాగానే దళం కొంత ఆలస్యంగా ప్రచారం మొదలు పెట్టింది. ఫ్యాక్టరీలు మొదలయిన నెల రోజుల వరకు 'పర్మిట్'లపై రేటును వేయలేదు. ఎందుకంటే గతంలో పార్టీ నాయకత్వంలో జరిగిన పోరాటం, ఆతరువాత టన్ను రేటును పెంచడం వంటివి యజమానులు దృష్టిలో వుంచుకుని రేట్లు ప్రకటించలేదు, వారిలో వారు ఒక అవగాహనకు కూడా రాలేదు. ఆర్.వై.యల్ తదితర సంఘాలు ఈ సంఘటనపై పోస్టర్లు వేసి ప్రచారం కొనసాగించారు. ఈ క్రమంలోనే చెరుకు రైతు పోరాట కమిటీలు (సమన్వయ కమిటీలు) కూడా టన్ను మద్దతు ధరను 700 రూ॥లుగా ప్రకటించాలని పత్రికా ప్రకటనలను మండలాల వారిగా ఇచ్చారు. నర్సాపూర్ ఏరియా పరిధిలోని శివ్వంపేట, నర్సాపూర్, వెల్దుర్తి, కౌడిపల్లి, చిన్న శంకరంపేట మండలాల్లో రెండో పంట చెరుకు కాబట్టి దళ కేంద్రీకరణ ఈ మండలాల్లోనే ఎక్కువగా వుండి గతంలోని కమిటీలపైనే ఆధారపడ్డారు. తరువాత కొన్ని రోజులకే ఫ్యాక్టరీ యాజమాన్యాలు నిర్ణయించుకుని గతంలో వున్న రేటు 544 రూ॥లను నామ మాత్రంగా 550 రూ॥లకు పెంచడంతో రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. అప్పటికే 10-15% పంట క్రషింగ్ జరిగిపోయింది. కమిటీలోని వ్యక్తుల మధ్య సమాచార సమన్వయం లేక ఎవరికివారు నిర్ణయం తీసుకుని ధర్నాలు, ఊరేగింపులు, యం.ఆర్.ఓ లకు మెమోరాండలు సమర్పించడం వంటి ఆందోళనా కార్యక్రమాలకు దిగారు. గతంలోలాగానే చెరుకు ఫ్యాక్టరీలకు బంద్ పెట్టాలని కమిటీ సమిష్టి నిర్ణయంతో ఆర్.వై.యల్ సంఘాలు ప్రచారం చేసి జనవరి 14 తేదీ నుండి క్రషింగ్ ఆపవలసిందిగా పిలుపునిచ్చారు. జనవరి 14 నుండి 18 వరకు శివ్వంపేట, చిన్న శంకరంపేట ఫ్యాక్టరీలు పూర్తిగా బంద్ అయినాయి. యాజమాన్యంతో జరిగిన చర్చలు విఫలమవగా యాజమాన్యం మొండి వైఖరినవలంబించింది. శివ్వంపేట మండలంలోని గుండ్లపల్లి, కొంతానేపల్లి, దంతానేపల్లి, ఉసిరికపల్లి మొదలైన గ్రామాలు, చిన్న శంకరం పేటలో కూడా దాదాపు 8 రోజులపాటు గ్రామం నుండి పూర్తిగా చెరుకు తరలింపును ఆపివేశారు. మిగతా మండలాల్లోని ఫ్యాక్టరీలు పాక్షికంగా మూసివేశారు. చివరికి ఎలాంటి చర్చలు, సంప్రదింపులు లేకుండానే ఆ పోరాటం ఆగిపోయింది. స్థానికంగా వున్న రైతులు చెరుకును ఫ్యాక్టరీలకు తరలించడం ఆపినపుడు యాజమాన్యాలు వేరే ప్రాంతాల్లో పర్మిట్లు జారీ చేసి ప్రక్క జిల్లాలో టన్నుకు 600 రూ॥లను ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారు. ఎలాగూ ఇక్కడి రైతులు 5లేక 6 రోజులు కంటే ఎక్కువ రోజులు బందు పెట్టరు అనే ఉద్దేశంతో టన్ను రేటును పెంచారు. ఒకవైపు టన్ను ధర పెరిగే వరకు చెరుకు తరలింపును ఆపివేయాలని ప్రచారం చేస్తుండగా మరోవైపు డి.యస్.పి ఆదేశంతో పోలీసులు చెరుకు సరఫ రాను ఆపకూడదని పోలీసులు జీపుల్లో ప్రచారం చేశారు. డి.యస్.పి తూప్రాన్ సబ్‌డివిజన్ పరిధిలోని ఖండసారి చక్కెర యాజమాన్యాలను పిలచి ధర నిర్ణయం కోసం చర్చలు నిర్వహించాడు. దాంట్లో రైతులకు గానీ, చెరుకు పోరాటకమిటీ ప్రతినిధులకు గానీ ఎలాంటి ప్రాతినిధ్యం కల్పించలేదని పోరాట కమిటీ నాయకులు తీవ్రంగా ఖండించటంతో పోరాట కమిటీ నాయకుడు, వృత్తిరీత్యా లాయర్ అయిన శ్రీనివాస్ గౌడ్ ఇంటిపై డి.యస్.పి దాడి చేశాడు. చివరిగా చెరుకు తరలింపును ఆపేందుకు రైతులు సిద్ధంగా లేరుగనుక మండల కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు చేపట్టడానికి పోరాటకమిటీ నిర్ణయం తీసుకొంది. అయినా ఈ కార్యక్రమం అనుకున్నంతగా జరగలేదు. ఒక చిన్న శంకరం పేట మండలంలో రిలే నిరాహార దీక్షలు, 300 మందితో ఊరేగింపు, బహిరంగ సభలు జరిగాయి. ఫ్యాక్టరీలోకి వెళ్తున్న యజమాని కారును మూడు గంటలపాటు నిలిపివేశారు. ప్రభుత్వం కనీస మద్దతుధర కూడా ప్రకటించకుండడంతో రెండవసారి నిరాహార దీక్షలు చేపట్టారు. అలాగే చెరుకు పోరాట కమిటీ నాయకత్వంలో శివంపేట మండలం దాంతి చక్కెర ఫ్యాక్టరీలో చనిపోయిన ఫ్యాక్టరీ కార్మికుని కుటుంబానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని రైతులు, కార్మికులు డిమాండ్ చేయడంతో యాజమాన్యం మొండికేయగా ప్రజలు పట్టుపట్టి విజయం సాధించారు.

## మహిళా పోరాటాలు

ఇపుడిపుడే సంఘ నిర్మాణాలలోకి వస్తున్న మహిళలు పోరాటాలకు సిద్ధమవుతూ ఉద్యమాలలో పాలు పంచుకుంటున్నారు. పోలీసు నిర్బంధానికి, ప్రభుత్వ దోపిడీ పాలనలకు వ్యతిరేకంగా భూపోరాటాలు, కూలీపోరాటాలు వంటి అనేకమైన పోరాటాలలో

నిర్బంధం మధ్యనే ముందుకు సాగుతూ తమ పాత్రను నిర్వహిస్తున్నారు.

రాచకొండ ఏరియాలోని చౌటుప్పల్ మండలంలోని ధర్మాజి గూడెం గ్రామంలో జూలై నెలలో చంద్రబాబు మూడవ విడత జన్మభూమి పేరిట గ్రామంలోకి కొంతమంది అధికారులు వచ్చి మొక్కలు నాటడానికి ప్రయత్నించగా గ్రామ మహిళాసంఘం జన్మభూమిని వ్యతిరేకిస్తూ, మాకు కావలసింది రోడ్లు ఊడవటం, చెట్లునాటడం , సున్నాలు వేయడం కాదు మాగ్రామానికి మంచినీళ్ళు కావాలి, ఈ నీళ్ళుతాగి కీళ్లవ్యాదులు వస్తునాయి. మంచినీటి సమస్య తీర్చందే గ్రామంలోకి అడుగుపెట్టరాదంటూ నిలదీశారు. అలాగే విద్యుత్ ప్రైవేటీకరణను, చార్జీల పెంపును వ్యతిరేకించారు. ఇదే మండలంలో పీపల్ పహాడ్ గ్రామంలో జూలై నెలలో అమరవీరుల సంస్మరణ సభను గ్రామం నడిబొడ్డున జరిపి అక్కడి భూస్వామికి చెందిన భూమిలో, కొంత దేవుని మాన్యం భూమిలో ఎర్రజెండాలు నాటి భూమిని ఆక్రమించుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లాపురం మహిళా సంఘం కూడా పాల్గొన్నది. మరుసటి రోజు పోలీసులువచ్చి గ్రామంలో, భూమిలో వుండే జెండాలను గ్రామంలోకి తీసుకొచ్చి ఆ గ్రామస్తుడిని, ఒక మహిళను జండాలు కాల్చమంటూ బూతులు తిడుతుంటే ఆ మహిళ మీకు దమ్మంటే రాత్రే వచ్చి వాళ్లను పట్టుకోవాల్సింది ఇపుడు వచ్చి మాపై ఎగురుడేంది అని తిడుతుండగా మిగతా అక్కలు మహిళాసంఘం వాళ్లు అందరూ కలిసి పోలీసులపై తిట్లవర్షం కురిపించగా ఏమీ తోచని పోలీసులు జన్మభూమి అధి కారులు పారిపోయారు. ఇదే మండలంలోని అల్లాపురం గ్రామంలో అమరవీరుల సంస్మరణదినం అక్కడి రైతుకూలీసంఘం, మహిళాసంఘం ఆధ్వర్యంలో 1000 మంది గ్రామస్థులతో డప్పుల చప్పుళ్ళతో అమరవీరుల గీతాలతో ఊరేగింపుతీసి అమరులకు 2 నిముషాల మౌనం పాటించి నినాదాలు చేశారు. అలాగే జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన అధి కారులను ఊళ్లో వున్న సమస్యలను, విద్యుత్ సమస్యలను పరిష్కరించకుండా గ్రామంలోకి అడుగుపెట్టరాదంటూ వెనక్కి పంపించారు. అలాగే అల్లాపురం గ్రామంలో సంఘసభ్యురాలిని ఒకడు దూషించగా అడగడానికి వెళ్ళిన మహిళాసంఘంతో అతని భార్య నాభర్త తిట్టినతిట్లు సరియైనవే అని సమర్థించడంతో కోపోద్రిక్తులైన మహిళా సంఘసభ్యులు ఆమెకు దేహశుద్ధి చేశారు.

మంచాల మండలం తిరుట్ల గ్రామంలో సారాకు వ్యతిరేకంగా గ్రామ మహిళాసంఘం మహిళలను కదిలించారు. చుట్టుపక్కల తండాల నుండీ సారా తీసుకొస్తున్న వారిపై దాడిచేసి సారాను స్వాధీనం చేసుకుని గ్రామపంచాయితీ ఆఫీసులో పెట్టి మరో తండానుండి వస్తున్న సారాను పట్టుకోవడానికి వెళ్ళగా ఎవరో పోలీసులకు ఫోన్ చేయటంతో వాళ్లు వచ్చి సారాను స్వాధీ నం చేసుకుని తండా వాళ్లను అరెస్టుచేసి వెంటనే విడిచి పెట్టారు. దీంతో మహిళాసంఘం పోలీసులను మీరు లంచం తీసుకుని వదిలేసారంటూ నిలదీశారు. అలాగే జన్మభూమి అధి కారులను కూడా వెనక్కి పంపించారు. ఇదే గ్రామంలో ఒక మహిళా సంఘ సభ్యురాలుకు భర్తచనిపోగా ఒక కూతురు వుంది. ఆమె అత్త 7 ఎకరాల భూమి ఒక ఇల్లువున్నా కూడా ఇంట్లోగానీ, పొలంలోగానీ వాటా ఇవ్వనని ఆమెను వెళ్లగొట్టింది. ఈ విషయంలో గ్రామపెద్దలు చెప్పినాకూడా ఆమె అత్త మొండికేయడంతో మహిళాసంఘం ఈ విషయమై మాట్లాడాలని అనుకుంటుండగా ఆమె అత్త, మామలు మహిళాసంఘ నాయకురాలి ఇంటికి వెళ్లి భూమి అంతా ఆమెనే తీసుకోమనండి మాకు ఇంత తిండి పెడితే చాలని వేడుకున్నారు.

రంగారెడ్డి జిల్లా ముక్కునూరు గ్రామంలో పొదుపు సంఘాల ద్వారా నెలకు 30 నుండి 60 రూ॥లు వరకు బ్యాంకులలో జమ చేస్తే 4, 5 నెలలకే చిన్న వ్యాపారాలు పెట్టుకోవడానికీ, కుట్టుమిషనులు కొనడానికీ, గేదెలు కొనడానికి ఉపయోగపడేలా లోన్‌లు ఇస్తామని పొదుపు గ్రూపుల పేరిట నెలకు కొన్ని లక్షల రూ॥లు పొదుపుచేస్తూ అదే డబ్బును ఇతరులకు అప్పులిస్తూ బ్యాంకులు వడ్డీలార్జిస్తున్నాయి. ఇదేవిధంగా ముక్కునూరు గ్రామంలోని పొదుపు చేస్తున్న మహిళలకు 18 నెలలు కావస్తున్నా లోన్‌లు ఇవ్వలేదు. ఈ సమస్యపై మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు సంఘటితమై బ్యాంకుముందు ధర్నా చేయగా వెంటనే ప్రతి మహిళకు 4000 రూ॥ల చొప్పున లోన్ ఇచ్చారు.

## జన్మభూమి బహిష్కరణ

చౌటుప్పల్ మండలం అల్లాపురం, నాగారం పీపల్ పహాడ్ గ్రామంలో జన్మభూమి అధికారులు చెట్లు నాటడానికి రావటంతో ప్రజలు నిలదీసి తిప్పిపంపగా, తిరిగీ అధికారులు పోలీసులను వెంటబెట్టుకెళ్లగా ప్రజలు రైతుకూలీ, మహిళా, బాలల సంఘాల నాయకత్వంలో గ్రామ చివరినుండే తిప్పికొట్టారు. అధి కారులు పోయిన వెంటనే అల్లాపురం, పీపల్ పహాడ్, నాగారం, కొయ్యలగూడెం ప్రజల ట్రాక్టర్లలో తూప్రాన్ పేట జంక్షన్‌కు వెళ్లి అక్కడ కరెంటు రైతులకు కాకుండా పరిశ్రమలకు ఇస్తున్నారని రైతులు ఆగ్రహంతో జంక్షన్‌లో పనిచేస్తున్న వారి కాళ్ళు,చేతులు కట్టి ట్రాక్టర్‌లో వేసుకొని సబ్‌స్టేషన్‌ను చుట్టుముట్టారు. అక్కడ అసిస్టెంట్ ఇంజనీరును ఆఫీ లోనుండి లాగి కొట్టి, అక్కడి అధికారులను వెంటబెట్టుకుని నాగారం నుండి అల్లాపురం పీపల్‌పహడ్ గ్రామాలకు కరెంట్ స్థంబాలు సరిగాలేవని మూడు స్థంబాలను నాటించారు. ఆ సమయంలో ఫ్యాక్టరీ యజమాని, హోటల్ యజమానులు కరెంట్ స్థంబాలకోసం రావటంతో మాకరెంట్ అంతా మీరే వాడుకుంటున్నారని రైతులు వారిని కూడా కొట్టారు. అలాగే చౌటుప్పల్ మండలం ధర్మోజీగూడెం, దండు మల్కాపురం లలోని మహిళా సంఘాలు, రైతుకూలీ సంఘం జన్మభూమి అధికారులను మంచినీటి సమస్యపై నిలదీశారు. నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలో, షేద్ గూడెంలో స్త్రీ, పురుషులు జన్మభూమి అధి కారులను కరెంట్, సబ్సిడీ బియ్యం, మంచినీటి వసతులు, ఎరువుల ధరలపెంపు, అధి క పన్నులకు వ్యతిరేకంగా నిలదీశారు. జనగాంలో స్త్రీలు పెద్ద ఎత్తున ఖాళీ కుండలతో నిరసనను తెలిపారు. మన సంఘాలు లేని చోట్ల కూడా ప్రజలు పెద్ద ఎత్తున నిలదీశారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీం పట్నం, మంచాల మండలాల్లో కూడా ప్రజలు జన్మభూమి అధికారులను నిలదీశారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో మహిళాసంఘం, రైతుకూలీ సంఘాలు విద్యుత్, ఎరువులధర, సారా, బ్రాందీ వంటి వాటిపై వ్యతిరేకంగా అధికారులను నిలదీసి గ్రామంనుండి తరిమికొట్టారు.

## లెనిన్ జయంతిని జరుపుకున్న ప్రజలు

నల్గొండ జిల్లా కనగల్ ఏరియాలో ఏప్రిల్ 22వ తేదీన లెనిన్ జయంతిని, పార్టీ 22వ వార్షికోత్సవాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) పీపుల్స్‌వార్ వర్థిల్లాలి అని వ్రాసిన 90 బ్యానర్లని వందల సంఖ్యలో ఎర్ర జెండాలను గ్రామగ్రామాన ఎగుర వేసి ప్రజలు, సంఘాలు ఉత్సాహంగా జరుపుకున్నారు.

## అమరవీరుల సంస్మరణ సభలు

ఆలేరు దళం ఏరియాలోని వలిగొండలో 10-15 మంది మిలిటెంట్స్ గ్రామంలోకి రాత్రి 8-30 లకు వెళ్లి ఎర్రజెండాలు పట్టుకుని పాటలు పాడుతూ గ్రామమంతా తిరుగుతూ గ్రామ చావిడి వద్దకు చేరుకుని అమరులకు జోహార్లర్పిస్తూ 2 నిముషాలు మౌనం పాటించారు. పాటలతో, అమరుల త్యాగాలు, ఆశయాలకు సంబంధించిన ప్రసంగాలతో రాత్రి 10గం॥ల 30 నిముషాలకు మీటింగ్ ముగిసింది. ఇదే మండలంలోని నాతాల్లగూడెం, దాసిరెడ్డి గూడెం, రేపాక, అర్రూర్, మొగిలిపాక, కెర్సపల్లి గ్రామాలలో క్యాంపెయిన్ చేయగా ప్రతిగ్రామంలో వందలాది మంది మీటింగుకు హాజరైనారు. అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయ నిధి కింద 200 రూ॥లను ప్రజలనుండి క్యాంపెయిన్ బ్యాచ్ సేకరించింది. ఆలేరు మండలంలో 15 మందితో కూడిన క్యాంపెయిన్ దళం తూర్పుగూడెం, గొలనుకొండ, అమ్మబోలు, మాటూరు, శల్బనాపురం, మందనపల్లి, టంగుటూరు, కొల్లూరు గ్రామాలలో క్యాంపెయిన్ నిర్వహించారు. అలాగే అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయనిధికై 200 రూ॥లను ప్రజలనుండి సేకరించారు. వలిగొండ, పోచంపల్లి, ఆత్మకూర్, ఆలేరు మండలాల్లో అనేక గ్రామాలలో పోస్టర్లు, ఎర్రజెండాలు ఎగురవేశారు. ఆగస్టు 5 వతేదీన ఆలేరు, వలిగొండ, మండలాలకు చెందిన ఆర్.వై.యల్, ఆర్.సి.యస్ కార్యకర్తలు 30 మంది సమావేశమై అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకున్నారు.

జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు జరిగే అమరవీరుల సంస్మరణవారం రాచకొండ ఏరియావ్యాప్తంగా సంఘనాయక్వంలో పెద్ద ఎత్తున జరిగాయి. చౌటుప్పల్ మండలం అల్లాపురంలో 1000 మంది ప్రజలు సంఘనాయకత్వంలో గ్రామంలో ఊరేగింపు జరిపి జెండానెగురవేసి రెండునిముషాలు మౌనం పాటించి అమరుల ఆశయాలను కొనసాగిస్తామంటూ శపథం చేసారు. ఇందులో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. పీపల్ పహాడ్ గ్రామంలో దళనాయకత్వంలో 1500 మంది ప్రజలు 4 గంటలపాటు అమరుల సంస్మరణ సభను జరుపుకున్నారు. చుట్టుపక్కల గ్రామాలనుండి కూడా ఎక్కువ మంది ప్రజలు పాల్గొన్నారు. మహిళా కామ్రేడ్ అమరుల స్థూపాన్ని ఆవిష్కరించగా ప్రభుత్వ దోపిడీ, జన్మభూమి, నిర్బంధం తదితర విషయాలపై వక్తలు ప్రసంగించారు. తరువాత ప్రజలు పెద్ద ఎత్తున కదిలి ఎర్రజెండాలు పట్టుకుని భూస్వాముల, దేవునిమాన్యం భూములను ఆక్రమించుకున్నారు. నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో సంఘనాయకత్వంలో పెద్ద ఎత్తున సంస్మరణసభను జరుపుకుని అనంతరం ఎర్రజెండాలు పట్టుకుని భూస్వాముల భూములను ఆక్రమించుకున్నారు. లింగమోని గూడెం గ్రామంలో అమరుడు కా॥ కిష్టన్న స్థూపంపై జెండానెగురేసి జోహార్లర్పించారు. ఇదే మండలం కాద్రేవు గ్రామంలో కా॥ తోకల వెంకన్న స్థూపంపై జెండానెగురేసి గ్రామ ప్రజలు ప్రదర్శన జరిపి అమరులపై నినాదాలు చేశారు. వందలాదిమంది ప్రజలు పాల్గొన్న ఈ సభ సంఘనాయకత్వంలో జరిగింది. మనుగోడు, చిట్యాల తదితర మండలాల్లో మన సంఘాలున్న ప్రతిచోటా జూలై 28 ని ప్రజలు జరుపుకున్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్ల, మకునూర్, తిప్పాయిగూడెం, తాళ్ళగూడెం తదితర గ్రామాలలో సంఘాల నాయకత్వంలో నిర్బంధం మధ్యనే ప్రజలు అమరవీరుల సంస్మరణ సభలను జరుపుకున్నారు. పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామంలో దళం అమరవీరుల సంస్మరణ సభను 300 మంది ప్రజలు కలిసి జరుపుకున్నారు. తరువాత భూపోరాటకమిటీ నాయకత్వంలో భూస్వామి అయిన మలిపెద్ది శ్రీనివాసరెడ్డికిచెందిన 100 ఎకరాల భూమిలో జెండాలు పాతి ప్రజలు ఆక్రమించుకున్నారు.

## ఆగస్టు 15 ను బ్లాక్ డే గా పాటించిన ప్రజలు

దోపిడీ పాలక వర్గాలు బూటకపు 50 స॥ల స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలను ఆగస్టు 15 ను బూటకత్వాన్ని నిరసిస్తూ ఆలేరు దళ ఏరియాలోని ఆలేరు, ఆత్మకూర్, వలిగొండ, పోచంపల్లి మండలాల్లోని దాదాపు 30 గ్రామాలలో పోస్టర్లు, నల్ల జెండాలు ఎగురవేసి ప్రజలు తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా వలిగొండ మండల సెంటర్లో పోస్టర్లు అంటిస్తున్న ఆర్.వై.యల్ కార్యకర్తలపై పోలీసులు జరిపిన ఆరురౌండ్ల కాల్పులలో గాయపడిన ఒక కార్యకర్తను అరెస్టుచేసి, అనేక చిత్రహింసలకు గురిచేసి 5 రోజుల తర్వాత కోర్టుకు హాజరుపరిచారు.

## జూన్ 4, 5 తేదీల బంద్ విజయవంతం

జూన్ 4, 5 తేదీల బంద్ సందర్భంగా కనగల్ ఏరియాలోని తెలుగుదేశం నాయకుడైన నర్సింహారెడ్డి ఇంటిని, మునుగోడు మండలం కల్వకుంట్లలో సింగిల్ విండో భవనాన్ని, చుండూర్ మండలం నర్మెట్ట గ్రామంలో మార్‌ఫోన్‌ను మన సంఘాల నాయకత్వంలో ప్రజలు పేల్చివేశారు.

# ప్రతిఘటనా చర్యలు

## బూటకపు ఎన్‌కౌంటర్లకు నిరసనగా

జూన్ 6వ తేదీన న నల్గొండ జిల్లాకమిటీ సభ్యుడు నిడ్మనూర్ మండలం వల్లభపురం గ్రామానికి పనిమీద వెళ్లగా ఈ విషయాన్ని ముందుగా తెలుసుకున్న ఎస్.ఎస్.యఫ్ పోలీసులు మాటుగాసి స్కూటర్‌పై వెళుతున్న జిల్లాకమిటీ సభ్యున్ని, వల్లభపురం గ్రామ నివాసి, సానుభూతిపరుడైన కా॥ వెంకయ్యను రాత్రి 9 గంటలకు ముకుందాపురం గ్రామ శివార్లలో పట్టుకుని కండ్లు, కాళ్ళు కట్టివేసి పెద్దపూర్ మండలంలోని నెల్లికల్ క్రాస్ రోడ్డు (సాగర్ గుట్టల సమీపంలో) వద్ద 11 గంటలకు కాల్చివేశారు. ఈ కాల్పుల్లో గాయపడి ప్రాణాపాయ స్థితిలోనున్న జిల్లాకమిటీ సభ్యుడు చాకచక్యంగా పోలీసుల కళ్ళుగప్పి తప్పించుకున్నాడు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా జూలై 10న కనగల్ మండల కేంద్రంలోని టెలీఫోన్ ఎక్సేంజీని, మరియు ఖాళీ చేసిన పోలీస్‌స్టేషన్ ను పేల్చివేశారు. నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కారప్పోల్ గ్రామ పంచాయితీ పరిధిలోని లక్ష్మీదేవి గూడెంలో ఆగస్టు 28 సాయంత్రం 5 గంటలకు బుర్రి రాంరెడ్డి అనే ఇన్ఫార్మర్ చేత

సమాచారం అందుకున్న పోలీసులు రాత్రి 3 గంటలకు పార్టీ పనిమీద బయటకు వెళ్లి వస్తున్న సభ్యులపై పోలీసులు మాటుగాసి దాడిచేశారు. నిడ్మనూర్ మండలం ఉట్కూర్ గ్రామ రైతుకూలీ సంఘనాయకుడైన కా॥ బొనగి వెంకన్న గాయపడగా పోలీసులు పట్టుకుని కాల్చి చంపారు. అలాగే సెప్టెంబర్ 1న చింతకుంట్ల గ్రామంలో కృష్ణపట్టీ దళంపై దాడిచేసి ఇద్దరు కామ్రేడ్స్‌ను, అక్టోబర్ 5న చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో కా॥జనార్ధన్‌ని పట్టుకుని కాల్చిచంపారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్లకు నిరసనగా నల్గొండ జిల్లాకమిటీ అక్టోబర్ 15న బంద్‌కు పిలుపివ్వడంతో పోలీసు ఇన్ఫార్మర్ బుర్రి జానకి రాంరెడ్డి ఇంటిని పేల్చివేసి ఏరియా బంద్‌ను ప్రజలు విజయవంతం చేశారు. ఆలేరు ఏరియాలోని వలిగొండలో ఆగస్టు 15న బ్లాక్‌డే పోస్టర్లు వేస్తున్న ఆర్.వై.యల్ కార్యకర్తలపై పోలీసులు ఆరురౌండ్లు కాల్పులు జరిపి గాయాలతోవున్న మోటె.సిద్ధులు అనే మిలిటెంట్‌ను అరెస్టు చేసి నాలుగురోజులవుతున్నా పోలీసులు తాము అరెస్టు చేయలేదని వలిగొండలో అసలు కాల్పులే జరగలేదంటూ వలిగొండ పోలీసులు, ఎస్.ఐ కూడా బుకాయించారు. దీంతో అతన్ని మాయం చేయడమో, బూటకపు ఎన్‌కౌంటర్ చేసే ప్రమాదాన్ని గ్రహించిన ప్రజలు కా॥సిద్ధులును కోర్టులో హాజరుపర్చాలని, ఎలాంటి హాని తలపెట్టినా పోలీసు అధికార్లు, టి.డి.పి నాయకులే బాధ్యత వహించాలని హెచ్చరిస్తూ వలిగొండమండలంలోని నాగారం గ్రామ సహకార బ్యాంక్‌ను ఆగస్టు 17, 1997 రాత్రి పేల్చి వేశారు. దీంతో పోలసులు ప్రభుత్వం కా॥సిద్ధులును ఆగస్ట్ 18న కోర్టుకు హాజరుపరిచారు. ఇదే ఏరియాలో ఆగస్టు 25 మధ్యాహ్నం 2 గంటలకు కెర్సెపల్లివద్ద కా॥అంజనాచారి (లచ్చన్న), కా॥ నారి సిద్ధులు (ఆనంద్) లను పోలీసులు అరెస్టు చేశారు. సమీపంలో ఉన్న దళానికి ఈ విషయం అర్ధమై ఎన్‌కౌంటర్ చేసే ప్రమాదాన్ని గ్రహించి వారిని వెంటనే కోర్టులో హాజరపర్చాలనే డిమాండ్‌తో వలిగొండ మండలం, అర్రూర్ గామంలోని కెనరా బ్యాంకులోగల మార్‌ఫోన్‌ను దగ్ధం చేశారు. అయినా శత్రువు వారిద్దరినీ సంగెం సమీపంలో అదేరోజు రాత్రే కాల్చి చంపాడు.

## పోలీసుదాడులకు నిరసనగా

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మంథన్‌గౌరల్లి గ్రామం, ఆ చుట్టు పక్కల గ్రామాలపై పోలీసు దాడిచేస్తూ, అన్నలజాడ చెప్పమని రాత్రి, పగలు తేడా లేకుండా కనిపించిన ప్రతివారినీ చితకబాదుతూ చిత్రహింసలకు గురిచేస్తున్నారు. దీనికి నిరసనగా మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు కదిలి మంచారం పోలీస్ స్టేషన్‌ముందు ధర్నా నిర్వహించారు. సెప్టెంబర్ 9న జరిగిన ఈ ధర్నాలో 4 వందల మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ సంఘటన చుట్టుప్రక్కల గ్రామాలపై మంచి ప్రభావాన్ని చూపింది. రాచకొండ ఏరియా మర్రిగూడెం మండలంలో పలు గ్రామాలలో పోలీసులు దాడులు చేస్తున్నందుకు గిరిజన తండాలు, ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తూ మన సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న యం.ఆర్.ఓ కార్యాలయం ముందు 2 వందలమందితో ధర్నా నిర్వహించారు. మెదక్ జిల్లా ఉదండాపూర్ గ్రామంలో పోలీసులు ఒక సానుభూతిపరుని ఇంట్లో దాడిచేసినపుడు ఆవూరిలోని ప్రజలంతా తిరగబడి సోదాచేయకుడా ఆపారు. తర్వాత ఊరి ప్రజలంతా ట్రాక్టర్లలో పోలీస్‌స్టేషన్‌కు ఊరేగింపుగా వెళ్లి స్టేషన్‌ముందు ధర్నాచేయటంతో స్థానిక యస్.ఐ వారికి క్షమాపణ చెప్పి, ఇకపై ఎప్పుడూ గ్రామానికి రామని హామీ ఇచ్చాడు. అలాగే సూరారం గ్రామంలో దళం కొంత మంది ఇన్ఫార్మర్లపై దాడిచేసి వెళ్లిన అనంతరం పోలీసులు రెండువ్యాన్లనిండా వస్తే గ్రామస్థులు గ్రామం బయటే అడ్డుకుని తరిమివేశారు.

## నిర్భంధం

మెదక్ జిల్లా నర్సాపూర్ ఏరియాలో (జూలై 96నుండి) అమరవీరుల సంస్మరణ వారం సభల్లో భాగంగా నాలుగు గ్రామాల్లో సభలు నిర్వహించగా అప్పటికే సాకుకోసం చూస్తున్న పోలీసులు పై గ్రామాలపై దాడులు చేసి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. కౌడిపల్లి మండలం వెల్మకన్నె గ్రామంపై సభ జరిగిన మరుసటిరోజే 40 మంది పోలీసులు దాడిచేసి, సమాచారం ఇవ్వనందుకు వి.ఇ.ఓ, సర్పంచుతోపాటు పదిమంది ప్రజలను పట్టుకెళ్ళి కేసులుపెట్టారు. ఇప్పటికీ వాళ్ళు కేసులకు తిరుగుతూనే వున్నారు. శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో దాడిచేసి 15 మందిని అరెస్ట్‌చేసి 3రోజులపాటు స్టేషన్లో వుంచుకుని పార్టీకి ఏ సహాయం చేయకూడదని సంతకాలు చేయించుకుని వదిలిపెట్టారు. అలాగే చిన్నశంకరంపేట మండలం, సూరారం గ్రామంపై ఆగస్ట్ 3 సభ జరిగిన అనంతరం పెద్ద ఎత్తున దాడిచేసి ఉదయం 7 గంటలకే కనపడినవారినల్లా కొడుతూ, బూతులు తిడుతూ సమాచారం ఇవ్వరంటరా అని వ్యానుల్లోకి తోసి మొత్తం 50 మందిని అరెస్టుచేసి 2 రోజులుంచుకుని ఎప్పుడూ గ్రామంలోకి అన్నలను రానీయమనే పూచీకత్తుపైన వదలి పెట్టారు. మళ్ళీ మూడు రోజులకు 40 మందిని పట్టుకెళ్ళి ఒకరోజు వుంచుకొని డి.యస్.పి బాల సుబ్రమణ్యం ముందు అన్నలను రానీయమంటూ ప్రతిజ్ఞ చేయించుకుని వదిలిపెట్టారు. శివంపేట మండలం పాంబండ గ్రామంలో ఒక పంచాయితీ విషయంలో దళం చేయిచేసుకున్నపుడు ఒక వ్యక్తికి బి.పి ఎక్కువై చనిపోగా దీన్నే సాకుగా తీసుకున్న పోలీసులు పోతులబోగూడా, ఉసిరికపల్లి, గుండ్లేపల్లి, కొంతాన్‌పల్లి గ్రామాలలో బ్యానర్లతో జీపుల్లో ఊరేగిపులు చేశారు. శవయాత్రకు కూడా ఆజీపులే ముందునడిచాయి. పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అన్నలను రానీయద్దని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తూఫ్రాన్ డి.యస్.పి, సి.ఐ, నలుగురు యస్.ఐలు 50 మంది పోలీసులు పాల్గొన్నారు. ఈ గ్రామాలలో ఏరోజు ఏ గ్రామంలో దాడిచేస్తారో, ఏ ఇంటిమీద దాడిజరుగుతుందో, ఎవరిని అన్నల పేరుతో పట్టుకెళుతారో అని ప్రజలు భయపడుతున్నారు. మండలాల వారిగా ఒక గ్రామంతర్వాత మరొక్కటి అన్నట్లుగా పోలీసులు తిరుగుతూ ఒకేసారి 150-200 మంది ఊళ్ళను చుట్టుముడుతూ, ఏ ఇంటిని కేంద్రం చేసుకుని గాలిస్తున్నారో తెలియకుండా ఊరినంతా స్వాధీనం చేస్తున్నారు. 12-15 మంది ఒక టీంగా తిరుగుతూ అర్థరాత్రి గ్రామాల్లో ఎవరైనా కనపడితే కొడుతుండటంతో ప్రజలెవరూ బయటపడుకోవటంలేదు. జిల్లాలో యస్.పి వి.కె సింగ్ ఎ.యస్.పి, ఎ.పి.యస్.పి, యస్.యస్.యఫ్ తదితర బలగాలను క్రమం తప్పకుండా తిప్పుతూ దళం ఆచూకీకై బావులవద్ద, పిల్లబాటలు, బండ్లబాటలు, గ్రామంలోకి ప్రవేశించే దారులవద్ద మాటుల్లు వేస్తున్నారు. కొందరు దళ వేషధారణలోనే వచ్చి అన్నలమంటూ పిల్లుట్ల, అల్లీపూర్, సూరారం, పాంబండ, గోపాలకృష్ణాపురం వంటి గ్రామాలలో రెగ్యులర్‌గా గాలిస్తున్నారు. గోపాలకృష్ణాపురం గ్రామంలో డి.యస్.పి నాయకత్వంలో

200మంది ఫోర్స్‌తో దళం ఉందనే సమాచారంతో దాడిచేసి 25 ఇండ్లను సోదాచేసి నానా హంగామా సృష్టించాడు. 12మందిగా తిరిగే టీంల వద్ద ఆయుధాలు 2లేదా 3 ఏ.కెలు, 3లేదా నాలుగు 303లు, మిగతావన్నీ ఎస్.ఎల్.ఆర్‌లు ఉంటున్నాయి. సూరారం గ్రామంలో ఒక ఆర్.వై.ఎల్ నాయకుని ఇంటిపై 5 సార్లు దాడిచేసి ఉమ్మడిగా నడుస్తున్న ఆకుంటుంబాన్ని విడిపోవల్సిందిగా పోలీసులు ఒత్తిడి చేస్తున్నారు. అలాగే కొత్తపేటలో ఒక సానుభూతిపరున్ని 10 సార్లు దాడిచేసి పోలీసులు పట్టుకెళ్ళారు. జనవరి 26, 1997న ఏరియాలోని పలు గ్రామాల్లో నిరసనదినంగా నల్లజెండాలను ఎగురవేయగా రెచ్చిపోయిన పోలీసులు ఆయా గ్రామాల్లో ఎవర్రా ఇక్కడ సంఘపోళ్ళు అంటూ బెదిరించారు. ఏరియాలో ఎక్కడ మనపార్టీ కదలికలు, ఉనికి కనపడ్డా అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంటోంది.

ఆలేరు స్క్వాడ్ ఏరియా కమిటి భువనగిరి డివిజన్‌లో మన ప్రతికార్యక్రమాన్నీ సవాలు తీసుకుంటూ దళాన్ని, మిలిటెంట్లను సంపూర్ణంగా తుడిచిపెట్టాలనే నెపంతో ఏరియాలోని ప్రతి పోలీస్‌స్టేషన్‌కు 30 నుండి 50 మంది వరకు యస్.యస్.యఫ్, సి.ఆర్.పి.యఫ్ , ఏ.పి.యస్.పి, గ్రేహౌండ్స్ దళాలను దించి కూంబింగ్ ఆపరేషన్‌లు మొదలుపెట్టారు. ఒక్కొక్క పోలీసుస్టేషన్ పరిధిలో 12నుండి 15 మందితో కూడుకున్న పోలీసు పార్టీలు అదునాతన ఆయుధాలను పట్టుకుని, 2 బ్యాచ్‌లుగా విడిపోయి గ్రామాలలో ప్రతిఇంటినీ సోదాచేయడం, తాళంవేసివుంటే తాళాలు పగులకొట్టి మరీ చూస్తున్నారు. ఇదే బ్యాచీలు బావులు, కంచెలు ఏవీ వదలిపెట్టకుండా దళం కోసం రాత్రివేళల్లో ఊరిబయట, ఊళ్లోని ఇండ్ల నీడలల్లో మాటుగాస్తూ ప్రజలకు తెలియకుండా తెల్లవారకముందే వెళ్లిపోతున్నారు. గ్రామాలలోకి వస్తున్న దారుల్లో ఎదురైన వారినల్లా సోదాచేస్తూ, అనుమానంవస్తే అరెస్టుచేయటం, మెయిన్ రోడ్డుపై కూడా స్కూటర్‌లను, సైకిల్లను ఆపి సోదాచేస్తున్నారు. ఒక్కోసారి 40 నుండి 60 మంది పోలీసులు ప్యారలల్‌గా నడుచుకుంటూ, చెలుకలు, బావులు, బయటి ప్రాంతాలలో కూంబింగ్ చేస్తుండటంతో రైతులు రాత్రిపూట పొలాలకు వెళ్లాలంటే , కొన్ని గ్రామాలలో అయితే రాత్రిపూట మూత్ర విసర్జనకు వెళ్లాలన్నా భయపడుతున్నారు. మిలిటెంట్ల పేర్లు పేపర్లలో ప్రకటించి లొంగిపోవాలని, లేకుంటే ఎన్‌కౌంటర్ చేస్తామని బెదిరిస్తున్నారు. ఎక్కడ ఏ సంఘటన జరిగినా ఆ ప్రాంత మిలిటెంట్లను బాధ్యులుగా చేస్తూ బెదరిస్తూ, ఇండ్లపై దాడులుచేస్తూ, ఇన్‌ఫార్మర్‌గా వుండమని లేదా దళాలోకే వెళ్ళండిరా అక్కడే చూసుకుంటాం అంటూ బెదిరిస్తున్నారు. దీంతో అనేకమంది యువకులు పట్టణాలకు వలస వెళుతున్నారు. కూంబింగ్ లోనే భాగంగా ఒక్క వలిగొండ మండలంలోనే 4 సందర్భాలలో మిలిటెంట్స్‌పై ఎలాంటి ముందు హెచ్చరికలు లేకుండానే అనుమానంతో కాల్పులు జరపగా ఇద్దరు అమరులుకాగా, ఒకరు పోలీసులకు గాయాలతో చిక్కినారు. మరో ఇద్దరు గాయాలతో తప్పించుకున్నారు.

పోచంపల్లి మండలంలోని చీమనపల్లి, కనుముక్కల, దోలి గూడెం, జుబ్‌లక్ పల్లి, శివారెడ్డి గూడెం, ఇంద్రియాల, పెద్దరావులపల్లి గ్రామాలలో 4 సార్లు ప్రతి ఇంటినీ సోదాచేసి తాళం వేసుంటే పగులగొట్టిమరీ చూశారు. ఒక్కనెలలోనే 10-15 సార్లు పై గ్రామాలపై దాడిచేసి పెద్దరావులపల్లిలో ముగ్గురు యువకులను అరెస్టుచేసి చిత్రహింలుపెట్టి వదిలారు. వలిగొండ మండలంలోని నాతాళ్లగూడెం, ప్రొద్దుటూరు, మదుల్లగూడెం, దాసిరెడ్డిగూడెం, పహిల్మాన్‌పురం, రెడ్లరేపాక, శుంకిశాల, కెర్స్‌పల్లి, వెల్లుర్తి, తుర్కపల్లి, అప్పిరెడ్డిపల్లి గ్రామాలలో దళంకోసం 40-60 మంది పోలీసులు 4 బ్యాచ్‌లుగా విడిపోయి రేయింబవళ్లు దళం మిలిటెంట్ల కోసం కూంబింగ్ చేశారు. మొగిలిపాక మండలంలో అమరవీరుల సంస్మరణ సభలను నిర్వహిస్తున్న క్యాంపెయిన్ దళం ను మట్టుబెట్టాలనే నెపంతో దళం ఊరిబయటకు వెళ్ళిన తర్వాత గ్రామంలోకి వచ్చిన పోలీసులు ప్రజలను భయాందోళనలకు గురిచేయడం కోసం గాలిలోకి ఒకరౌండుకాల్పులను జరిపారు. వలిగొండ సెంటర్‌లో ఆగస్టు 15ను బ్లాక్‌డే గా పాటించాలని పోస్టర్లు వేస్తున్న యువకులపై మఫ్టీలోవున్న పోలీసులు హెచ్చరిక చేయకుండా ఆరురౌండ్లు కాల్పులు జరపగా మోటె సిద్ధులు అనే మిలిటెంట్ గాయాలతో పోలీసులకు చిక్కగా మరో మిలిటెంట్ తప్పించుకున్నాడు. అరెస్టయిన సిద్ధులను అయిదురోజులవరకు కోర్టులో హాజరుపర్చలేదు. దీనికి నిరసనగా సిద్ధులను వెంటనే కోర్టుకు హాజరుపర్చాలంటూ వలిగొండ మండలం నాగారం సహకార బ్యాంకును పేల్చివేసిన తర్వాత పోలీసులు అతన్ని కోర్టుకు హాజరుపరిచారు. ఆగస్టు 25న పార్టీ కాంటాక్టు వెళ్తున్న కా॥నారి సిద్ధులు, అంజనాచారిలను పోలీసులు అరెస్టుచేసి విపరీతంగాకొట్టి చంపి, వలిగొండమండలంలోని సంగెం సమీపంలో పడవేసి బూటకపు ఎన్‌కౌంటర్‌ని సృష్టించారు. ఇదే మండలంలోని మాందపురం గ్రామసమీపంలో జనరల్ కూంబింగ్ చేస్తున్న పోలీసులకు పార్టీపనిమీద సివిల్‌లో వెళ్తున్న ఆలేరుదళ యస్.ఏ.సి మెంబర్, మిలిటెంట్‌లను గమనించిన పోలీసులు వెంటపడగా వారు పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు కాల్పులు జరిపారు. అయినా స్వల్పగాయాలతో మన కామ్రేడ్స్ తప్పించుకున్నారు. ఆత్మకూర్ మండలంలోని చాడ, ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో, ఆలేరు మండలంలోని టంగుటూరు, షారాజీపేట, కొల్లూరు, తూర్పు గూడెం, మందనపల్లి, అమ్మనబోలు గ్రామాలలో పై గ్రామాలలోలాగే దళంకోసం, మిలిటెంట్లకోసం పోలీసులు వెతుకుతూ తమ నిర్భందాన్ని కొనసాగించారు.

ఆలేరు స్క్వాడ్ ఏరియాలో అవలంభించిన అన్ని పద్ధతులనూ రాచకొండ ఏరియా, రంగారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలలో కూడా శత్రువు అలాగే చేశాడు. రాచకొండ ఏరియాలో అమరవీరుల సంస్మరణవారం సందర్భంగా పోలీసులు పలు గ్రామాలలో క్యాంపుపెట్టి ఒకేసారి నాలుగు, ఐదు బ్యాచ్‌లుగా విడిపోయి సర్వేల్, కాత్రేవు, అణమొని గూడెం, మల్లారెడ్డిగూడెం, గుజ్జ, కోతులారం, పలివెల, ఇప్పర్తి, వంటి గ్రామాలపై దాడులు చేశారు. చౌటుప్పల్ మండలం పీపల్‌పహడ్ గ్రామంలో అమరవీరుల సంస్మరణసభ జరిగిన మరుసటిరోజు ఆగ్రామంపై దాడిచేసి నలుగురిని చితకబాదటం చూసిన మహిళలు పెద్ద ఎత్తున తిరగబడటంతో మహిళాపోలీసులను తెచ్చి మీ పనిపడ్తాం అంటూ తోకముడిచారు. నాగారం, ధర్మాజీగూడెం గ్రామాలపై రోజూ దాడులు జరుగుతున్నాయి. అల్లాపురం గ్రామంపై 25 మందిగల పోలీసు బ్యాచ్ దాడిచేసి పార్ట్‌టైమ్‌గా వచ్చిన కామ్రేడ్ ఇంటిపై, అలాగే సంఘకార్యకర్త ఇంటిపై పడి అదేరాత్రి ఆ వూరిలోని

పాఠశాలలో 4గురు కలిసి ఒక గుంపుచొప్పున వారిచుట్టూ బడిపిల్లలను పడుకోబెట్టుకుని ఆ ఉదయాన్నే వెళ్ళిపోయారు. దళ దుస్తుల్లోనే తిరుగుతుండటమే గాక ఒక్క తెలుగుదేశం నాయకున్ని చంపితే ఇద్దరు నక్సలైట్లను హతమార్చుతాం అంటూ భువనగిరి డి.యస్.పి బహిరంగ ప్రకటనలు చేస్తున్నాడు. ఏరియాలోని ఇన్‌ఫార్మర్ పి.సి లక్ష్మయ్యను చంపటం, వేల సంఖ్యలో ప్రజలు కదిలి అమరవీరుల సంస్మరణసభలను జరుపుకోవటం, భూ ఆక్రమణ పోరాటంలో ప్రజలు ముందుండటంతో బెంబేలెత్తిన హోంమంత్రి పెద్ద ఎత్తున యస్.యస్.ఆర్, గ్రేహౌండ్స్, యంటీ నక్సల్స్ ఫోర్స్‌ను ఏరియాలోకి దించాడు. రాచకొండ గుట్టల్లో 100 మందితో క్యాంపుపెట్టారు. వీరేకాక బయటినుండి అదనపు బ్యాచ్‌లు రావటం తో విస్తృతంగా కూంబింగ్ చేస్తున్నాడు ఇదికూడా ప్రధానంగా రాత్రిపూటే తిరుగుతున్నాడు. అలాగే రంగారెడ్డి జిల్లా సరిహద్దు గ్రామాలైన బండతాయూారు, ఆరుట్ల, బిర్తాపురం, ఆళ్ళపల్లి గూడెం, ముకునూరు, మైలారం, పటేల్ చెరుతండా, కదేలబాయి తండా లపై ఏక కాలంలో దాడులు చేస్తూండగా అప్పాయి గూడెం సరిహద్దు గుట్టల్లో వీరిని చూసిన ఫారెస్ట్ వాచర్ పరిగెత్తగా పట్టుకుని చితకబాదారు. అలాగే ముకునూరు గ్రామంలో ఒక మహిళను, పశువుల కాపుకు వెళ్లిన చిత్తాపురం మహిళలను చెప్పరాని బూతులు తిడుతూ బెదిరించారు. ఇదే జిల్లా శివారు గ్రామాలచుట్టూ, నల్గొండ జిల్లా రాచకొండ గుట్టల అంచుల్లో వున్న మల్కాపురం, నాగారం, పీపల్‌పహడ్, అల్లాపురం, పనగండి తండా వంటి గామాలపై, చౌటుప్పల్, నారాయణ పురం మండలాల్లో రాత్రిపూట మాట్లువేస్తూ దాడులు చేస్తున్నారు. ఇదే జిల్లాలోని యాచారం మండలం, మంథని గౌరెల్లి గ్రామంపై అనేకమార్లు దాడిచేసి ఆగస్టు 16న 15 మందిని అరెస్టుచేసి చిత్రహింలకు గురిచేసి వదలిపెట్టారు. దీని సరిహద్దు మండలమైన మర్రిగూడెం (నల్గొండ) కుదాబక్షిపల్లి, ఎల్లపల్లి, శివన్నగూడెం, అంతంపేట, లోతుపల్లి, బిల్లాపురం, వీటితో పాటు అనేక లంబాడీ తండాలలో విస్తృతంగా గాలింపుచర్యలుచేపట్టి, కుదాబక్షిపల్లిలో 15 మందిని అరెస్టు చేశారు. కూంబింగ్ కోసం హైద్రాబాదునుండి కొంతమంది అధికార్లను పిలిపించి రాచకొండగుట్టల్లో ఫోకస్ లైట్లమధ్య క్యాంపు ఏర్పాటుచేశారు. శత్రువు ఉద్యమాన్ని అడ్డుకోవడానికి ఎంతప్రయత్నించినా ప్రజలు దళాలను, పార్టీని తమ గుండెల్లో దాచుకుని రక్షిస్తున్నారు.

## దేహశుద్ధులు - విద్రోహులకు మరణదండన

ఆలేరుదళ ఏరియాలోని ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో దూసరి లక్ష్మీ నర్సయ్యగౌడ్ అనే పోలీస్ ఇన్‌ఫార్మర్ గ్రామ సంఘాన్ని అరెస్టుచేయించాడు. అలాగే సంఘాన్ని ప్రజలందరిముందు తిట్టడం, పోలీసుల వెంట తిరగడం, తమ ఇంటికి పోలీసులను తీసుకురావటం, పోలీస్ స్టేషన్‌కువెళ్లి సమాచారం అందించటం వంటివి చేసేవాడు. తన పద్ధతిని మార్చుకోమని ఎన్ని సార్లు హెచ్చరించినా అలాగే కొనసాగుతుండటంతో ఆగస్ట్ 11, 97న గ్రామ ప్రజల సమక్షంలో తన తప్పులను ఒప్పించి, దేహశుద్ధి చేసి ఇకనుంచైనా మంచిగా వుండాలనీ లేకుంటే కఠినచర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే మండలం కొల్లూరు గ్రామంలో నీలం బిక్షపతి అనే అతను నిరంతరం పేకాట ఆడుకుంటూ, గ్రామంలోని సంఘం మరియు పార్టీ కదలికలను సేకరించి పోలీసులకు సమాచారం అందిస్తుండటంతో తన పద్ధతి మార్చుకోవాలని కుటుంబసభ్యుల ముందు నచ్చచెప్పారు. అయినాకూడా తనపద్ధతి మార్చుకోకపోవటంతో ఆగస్టు 22, 1997న రాత్రి 9 గంటలకు మీటింగ్ ఏర్పాటుచేసి ప్రజల సమక్షంలో తన ఇన్‌పార్మర్‌గిరి వదులుకోవాలంటూ హెచ్చరిస్తూ దళం దేహశుద్ధి చేసింది. అలాగే గ్రామంలో పేకాట ఆడుతున్న కొంతమందిని ఆడకూడదని హెచ్చరించారు.

రాచకొండ ఏరియా చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామంలో ఘాట్ కంచె భూమి సమస్యకు సంబందించి కాంగ్రెసు పార్టీకి చెందిన మనుకుంట్ల రంగయ్య స్టే ఆర్డర్‌ను తీసుకురావడానికి తీవ్రమైన ప్రయత్నంచేశాడు. గ్రామంలో వున్న భూస్వామి కంచర్ల బుచ్చిరెడ్డి తో రంగయ్య కలిసి ప్రజలు భూమిదున్నడానికి వెళితే అడ్డుకుంటూ మీరు దున్నితే పోలీసులకు చెబుతామంటూ బెదిరిస్తూ పోలీసులకు సమాచారాన్ని చేరవేశాడు. పోలీసులు వచ్చిన తరువాత భూమి దున్నడానికి వెళ్లిన అందరిపేర్లను పోలీసులకు చెప్పటమేగాక, డి.యస్.పి, సి.ఐల ప్రోత్సాహంతో ఒక కమిటీ ఏర్పాటు చేసి, భూమి సమస్య కోసం అన్నలువస్తే పోలీసులకు సమాచారం ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. ఒకరోజు గ్రామానికి దళం రావటం చూసి పోలీసులకు సమాచారాన్ని అతడు అందించగా తృటిలో ఎన్‌కౌంటర్ తప్పింది. ఎన్ని సార్లు వీణ్ణి హెచ్చరించినా ఫలితంలేక ప్రజాకోర్టులో వీడికి దళం దేహశుద్ధి చేసింది. ఈడుదల వెంకటస్వామి అనే అతడు సహకార సంఘం అధ్యక్షుడిగా వుంటూ ఈసమస్యను పరిష్కరించకుండా లక్షల రూపాయలను గడించాడు. అతడిని గతంలో 50,000 రూపాయలను గ్రామపంచాయితీకి కట్టమని హెచ్చరించినా వినక ప్రజావ్యతి రేక కార్యకలాపాలకు పాల్పడటంతో వీడికి కూడా దేహశుద్ధి చేశారు. అలాగే సి.పి.యమ్ పార్టీకి చెందిన మంగయ్య, సి.పి.యమ్ పార్టీనాయకుల ప్రోత్సాహంతో ఘాట్ సమస్యకు సంబంధించి మునుకుంట్ల రంగయ్యకు సహకరిస్తుండటంతో దేహశుద్ధి చేశారు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం సర్పంచి గడ్డం నర్సింహ గ్రామంలో ప్రజావ్యతిరేక కార్యక్రమాలుచేస్తూ, సానుభూతిపరుల పేర్లను పోలీసులకు చేరవేసి పీపుల్స్‌వార్ పార్టీ, లక్షల రూపాయలను కొట్టి, బెదిరించి వసూలు చేస్తుందంటూ హోంమంత్రితో చెప్పి గ్రామాలపై దాడులు చేయించాడు. గ్రామంలో వీనితో కొంతమంది కలిసి దళం, సానుభూతిపరుల సమాచారం పోలీసులకు ఇవ్వడం కోసం ప్రయత్నించుతుండటంతో వాడిని దేహశుద్ధి చేశారు. యాచారం మండలం మంథని గౌరెల్లిలో శీలం కిషన్‌రెడ్డి, మధూకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డిల భూములను సంఘనాయకత్వంలో ప్రజలు ఆక్రమించుకుని దున్నుకోవడంతో ప్రజలపై వీరుకేసులు పెట్టారు. వీరికి గ్రామంలో కల్లుసారాలకు ఆశపడిన లంబాడీ జనంలోని కొందరు, మిగతా కులాలనుండి కొందరుతోడై గ్రామాన్ని భయభ్రాంతులకు గురిచేశారు. సంఘ, సానుభూతిపరుల ఇండ్లను చూపిస్తూ, వారిని అరెస్టు చేయించడంలో పోలీసులకు సహాయంగా నిలబడ్డారు. ఇందులో బద్దు, రామోచు లక్ష్మణ్, బేక్‌నా, జంగయ్య, బుచ్చయ్య లు కీలకపాత్ర వహించారు. వీరు పై పనులే కాకుండా గ్రామంలో బహిరంగంగా పార్టీని దూషించటం, పార్టీని లేకుండా చేస్తామని రకరకాలుగా ప్రచారం చేస్తుండటంతో ఎన్నిసార్లు చెప్పినా వినకపోగా ప్రజలు దేహశుద్ధి చేశారు. భూస్వాములు ప్రజలపై పెట్టిన కేసులు ఎత్తివేసుకుని, నష్టపరిహారం చెల్లించాలని లేదా

పరిస్థితి చాలా సీరియస్‌గా వుంటుందని హెచ్చరించారు. నల్గొండ జిల్లా మర్రిగూడెం గ్రామం కుదాబక్షిపల్లి గ్రామంలో మద్ది విఠల్‌రెడ్డి అనే భూస్వామి 30-40 సం॥లుగా ఆ చుట్టుప్రక్కల గ్రామాలపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. మనపార్టీ ఆ గ్రామంలో అడుగుపెట్టినప్పటినుంచీ అన్ని విధాలుగా పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవాలని ప్రయత్నించేస్తూ, సంఘ, సానభూతి పరులను అనేకమార్లు అరెస్టు చేయించి వారిమీద అక్రమ కేసులు బనాయించాడు. గ్రామంలో ఎవరైనా వీడికి అడ్డుతగిలితే నక్సలైటు అని ముద్రవేసి, కులాలమధ్య చిచ్చులేపేవాడు. అలాగే మంథెన్ గౌరెల్లి గ్రామాలలో మనసంఘం, ప్రజలు భూస్వాముల భూములను ఆక్రమించుకోగా ఊరువదలిపెట్టి వెళ్లినవారిని, భూస్వాములను, ఆర్గనైజుచేసి మళ్ళీ గ్రామాలలోకి వచ్చి వ్యవసాయం చేసేటట్లుగా చేసి, అక్కడ ప్రజల్లో వర్గాలు ఏర్పడేట్లుగా చేయటమేగాక అక్కడి ప్రజలపై కేసులుపెట్టించి నానా రకాలుగా హింసించాడు. దీంతో వీడి ఇంటిని పేల్చివేసి దేహశుద్ధి చేశారు. అలాగే వీడి కుడిఎడమ భుజాలైన పాశం సుధాకర్‌రెడ్డి, లింగారెడ్డిలను కూడా దేహశుద్ధి చేశారు. వలిగొండ మండలం వెల్దుర్తి గ్రామంలో గత సం॥ మే లో బొడ్డు జనార్ధన్‌రెడ్డి అనే భూస్వామిని ఇన్‌ఫార్మర్‌గా ఉంటున్నాడనే కారణంతో దళం దేహశుద్ధి చేయగా మరణించాడు.

మెదక్ జిల్లా , నర్సాపూర్ మండలం, అహ్మద్‌నగర్ గ్రామంలో పట్వారీ మాధవరెడ్డి, వాడి తొత్తు నర్సింహారెడ్డిలు ఊరిపై పెత్తనం చెలాయిస్తూండేవారు. గ్రామంలోకి దళం రాకపోకలు నామమాత్రంగా ఉండేవి. ఒకరోజు దళం గ్రామ దళితుల సమస్య విషయంలో సమావేశమవగా పోలీసులకు సమాచారమిచ్చి పోలీసులను గ్రామంపైకి ఉసిగొల్పాడు. దళం ప్రాణనష్టం లేకుండా బయటపడింది. సమాచారం వీడే అందించాడనేది స్పష్టమయిన తర్వాత వాడు దళానికి రెండులక్షలు ఇస్తానని చెప్పడం మొదలుపెట్టడమే కాకుండా గ్రామంలో తనకు ప్రత్యర్థులుగా వున్నవారిపై టాడా, నక్సల్స్‌తో సంబంధాలు అని కేసులు బనాయించి కోర్టుల చుట్టూ తిప్పుతున్నాడు. వీడి తొత్తు నర్సింహారెడ్డి నిరంతరం పోలీసుల సంబంధాల్లోవుంటూ, దళ కదలికలను పోలీసులకు అందజేసేవాడు. మన దళసభ్యుడు అరెస్టయినపుడు రహస్యాలు చెప్పమని లేకుంటే మరిన్ని చిత్రహింసలు పెట్టిస్తానని హెచ్చరించాడు. ఇలాంటి పనులు చేస్తున్న మాధవరెడ్డిని, వాడి తొత్తు అయిన నర్సింహారెడ్డిని ప్రజలు ఖతం చేసి తమ పీడను వదిలించుకున్నారు. ఆలేరు దళ ఏరియాలో దళం తిరుగుతున్న ఆలేరు, వలిగొండ, ఆత్మకూర్, భువనగిరి, యాదగిరిగుట్ట, గుండాల మండలాల్లో మన పార్టీని నిర్మూలించడం కోసం ఎ.ఎస్.ఐ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ ముందుకువచ్చి పోలీసు బ్యాచ్‌లను వెంటేసుకుని అనేక గ్రామాలలో వందలాది యువకులను, రైతులను అన్నలకు సహకరిస్తున్నారనే నెపంతో అరెస్టుచేసి అతికిరాతకంగా చిత్రహింసలకు గురిచేసి వాడి పేరువింటేనే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడింది. వీడు అనేక ఎన్‌కౌంటర్లలో చాలా చురుగ్గా పనిచేయడమేగాక, ఏరియాలో ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌ను బలంగా తయారుచేసుకున్నాడు. ఎన్నిసార్లు తన పద్ధతి మార్చుకోమని హెచ్చరించినా ఫలితం లేకపోవటంతో జిల్లాకమిటీ తీర్మానంతో ఆగస్టు 6న ఆలేరు టౌన్‌లో రాత్రి 9 గంటలకు ఆలేరు దళం కాల్చిచంపింది. రాచకొండ ఏరియాలోని నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్ గోలి లక్ష్మయ్య స్పెషల్ బ్యాచ్‌లను గ్రామాలలో తిప్పుతూ పైలెట్‌గా వ్యవహరిస్తూ, ఒంటరిగా గ్రామాలు తిరుగుతూ రాత్రిపూట దాడులు చేసేవాడు. సంఘనాయకుల సమాచారం సేకరించి అరెస్టుచేయడంలో కీలక పాత్ర వహించి అరెస్టయిన వారిదగ్గరనుండే గాక, గ్రామ ప్రజల వద్దనుండి కూడా పెద్ద ఎత్తున డబ్బు గుంజుతూ లక్షల రూపాయలను గడించాడు. చివరకు ప్రజల చేతిలో ఆగస్టు 7, 1997న ఖతమయ్యాడు.

## అమరవీరుల జీవిత చరిత్రలు

నల్గొండ జిల్లా, ఆలేరు మండలం షారాజీపేట గ్రామానికి చెందిన కా॥అంజనాచారి, కా॥సిద్ధులను ఆగస్టు 25న వలిగొండ మండలం, శుంకిశాలవద్ద పోలీసులు అరెస్టుచేసి అదేరోజు రాత్రి సంగెం సమీపంలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చిచంపారు.

కా॥ అంజనాచారి వరంగల్ జిల్లా, లింగాల ఘనపురం మండలం, గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన నిరుపేద వడ్లకమ్మరి కుటుంబంలో 23 సం॥ల క్రితం జన్మించాడు. కా॥అంజనాచారి తన అమ్మమ్మ ఇల్లయిన ఆలేరు మండలం షారాజీపేటలో వుంటూ ఇంటర్‌వరకు చదివాడు. తను మంచి ఆర్టిస్టుకూడా. చిన్నతనంనుండీ పార్టీ సంబంధాల్లో వుంటూ 1995 చివరలో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలో పనిచేయాలనే ఆలోచనతో షారాజీపేట ఆర్.వై.యల్ లోచేరి సంగంలో చురుకైన పాత్ర నిర్వహిస్తున్న క్రమంలో శత్రువుకు ఎక్స్‌పోజ్ అయ్యాడు. అప్పటినుండి తన కుటుంబ సంబంధాలను, తన ఆర్టిస్టు వృత్తిని వదులుకుని మండలంలోని షారాజీపేట, కొల్లూరు, మందనపల్లి, తూర్పుగూడెం గ్రామాలను రక్షణగా చేసుకుని ఫుల్‌టైమర్‌గా తిరుగుతున్న క్రమంలోనే అనేక క్యాంపెయిన్‌లకు, ప్రజాసంఘాల నిర్మాణాలకు, ప్రజలను పార్టీ సంబంధాల్లోకి తీసుకురావటంలో,సీరియస్ నిర్బంధంలో సైతం ప్రజలను వదలకుండా పార్టీ ఇచ్చిన అనేక బాధ్యతలను నిజాయితీగా అమలుపర్చి, చాలామంది యువకార్యకర్తలను తయారుచేయడం వంటి అనేక కార్యక్రమాలలో ముందున్నాడు. ప్రజలకు లచ్చన్నగా పరిచయం అయి మరచిపోలేని ప్రజానాయకుడిగా అందరి అభిమానం చూరగొన్నాడు. 1997 జనవరిలో పార్టీ అవసరాల రీత్యా కనగల్ దళ సభ్యునిగా పార్టీ రిక్రూట్‌చేసుకోగా ఎటువంటి తటపటాయింపులు లేకుండా వెళ్లాడు. దళంలో పార్టీ, దళ పద్ధతులకు కట్టుబడి ఆదర్శంగా పనిచేస్తున్న క్రమంలో కనగల్‌దళం కాంటాక్టుకు వెళ్ళి కాంటాక్టు మిస్ కావడంతో ఆలేరు దళాన్ని కలవడం కోసం షారాజీపేటకు వచ్చి కా॥ నారి సిద్ధులు ద్వారా ఆగస్టు 25న దళం కాంటాక్టుకు వస్తుండగా మధ్యాహ్నం రెండుగంటలకు కిశాలవద్ద అరెస్టయ్యాడు. పోలీసులు ఎన్ని చిత్రహింసలు పెట్టినా, పక్కనేవున్న ఆలేరు దళ విషయం తెలిసినా కూడా ఒక్క రహస్యాన్ని కూడా బయటపెట్టక పోవడంతో అదేరోజు రాత్రి కాల్చిచంపి సంగెం ప్రాంతంలో పడవేసి ఎప్పటిలాగే ఎన్‌కౌంటర్ కట్టుకథ నల్లారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడివుండి ఎంతటి కష్టానికైనా వెనకడుగేయక ఎల్లవేళలా నవ్వుతూ, నవ్విస్తూ పార్టీ కార్యకర్తలకు ఎంతో ఆదర్శంగా మిగిలిన కా॥ లచ్చన్న మరణం జిల్లాకమిటీ ఉద్యమానికి తీరని నష్టం. సీరియస్ నిర్బంధంలో సైతం కా॥లచ్చన్న శవయాత్రలో ఆలేరుమండలంలోని అన్ని గ్రామాలనుండి ప్రజలు ట్రాక్టర్ల మీద తన స్వంత ఊరు గుమ్మడివెల్లిలో ఆరువేలమంది ప్రజలు శవంపై ఎర్రజెండాకప్పి నినాదాలు, పాటలు, డప్పుల చప్పుళ్ళతో పెద్ద

ఎత్తున ఊరేగింపు జరిపి కా॥ లచ్చన్న ఆశయాలను ముందుకు తీసుకుపోదాం అంటూ నినాదాలుచేస్తూ శత్రువుపై మరింత కసి పెంచుకుని తమ నాయకుడికి అంతిమ వీడ్కోలు పలికారు.

రాచకొండ దళసభ్యుడైన కా॥ లింగారెడ్డి అక్టోబర్ 4న అనారోగ్యంతో హాస్పిటల్‌వెళ్ళి వచ్చి, పంతాంగి గ్రామంలో ఒక షెల్టరులో వుండగా సి.పి.ఐ(యమ్) పార్టీ ద్రోహులు అందించిన సమాచారంతో సి.ఐ జగన్మోహన్‌రెడ్డి, యస్.ఐ రామచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో స్పెషల్ బ్యాచ్ కా॥లింగారెడ్డిని అరెస్టుచేశారు. చిత్రహింసలు పెడుతున్నపుడే ప్రాణం పోయిన కా॥ లింగారెడ్డిని మల్కాపురం ఘాట్ కంచెవద్దనున్న శేషమ్మకుంటవద్ద పడేసి శవంపై కాల్పులు జరిపి ఎన్‌కౌంటర్ కట్టుకథను అల్లారు. కా॥ లింగారెడ్డి నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామంలో 20 సం॥ల క్రితం ఒక మామూలు మధ్యతరగతి కుటుంబంలో పెద్దకొడుకుగా జన్మించాడు. లింగారెడ్డి 7వ తరగతి వరకు చదివి అర్థాంతరంగా చదువునాపి లారీ క్లీనర్‌గా చేరి కొద్ది నెలలోనే మంచి డ్రైవరయినాడు. 1995లో పార్టీ సంబంధాల్లోకి వచ్చి అనతికాలంలో పార్టీసభ్యునిగా, సెల్ సభ్యునిగా పనిచేశాడు. ఇదే సమయంలో గ్రామ రక్షణ దళంలో కూడా పనిచేశాడు. 1997లో రైతుకూలీ సంఘం కార్యదర్శిగా పనిచేసి వెంటనే దళంలోకి రిక్రూట్ అయ్యాడు. కా॥ జనార్ధన్ (లింగారెడ్డి) ఒక్క అల్లాపురం గ్రామ ప్రజలకేకాక చౌటుప్పల్ గ్రామ ప్రజలకు కూడా సుపరిచితుడు. గ్రామంలో సంఘనాయకునిగా వుంటూ అనేక గ్రామ సమస్యలను పరిష్కరించాడు. సంఘంలో ముఠాలు ఏర్పడి సంఘాన్ని రద్దుపరిస్తే తిరిగీ మంచి సంఘసభ్యులను కూడగట్టి సంఘాన్ని తిరిగీ నిర్మించి సంఘబాధ్యతలను తనపై వేసుకున్నాడు. మల్కాపురం ఘాట్ కంచె పోరాటంలో ప్రజలకు ధైర్యం చెబుతూ సంఘాన్ని కూడగట్టడంలో,నాగారం భూ ఆక్రమణ పోరాటంలో తనవంతు కృషిని నిర్వహించాడు. 1995 లో కా॥జనార్ధన్‌ను పోలీసులు అరెస్టుచేసి సి.ఐ రవీందర్‌రెడ్డి (ప్రస్తుత డి.యస్.పి) ఎన్ని చిత్రహింసలు పెట్టినా పార్టీ రహస్యాలను చెప్పకుండా కాపాడాడు. పార్టీచెప్పిన ఎటువంటి పనైనా ఎలాంటి శషబిషలు లేకుండా ఆపనిని సమర్థవంతంగా చేసుకొచ్చేవాడు. అల్లాపురం గ్రామానికి మంచి ప్రజానాయకుడిగా, పార్టీ కార్యకర్తగా, ప్రజల విశ్వాసం చూరగొన్న నాయకుడిగా ఎదిగాడు. ఆ చిన్న గ్రామంలో ఎన్నిసార్లు పోలీసు దాడులు జరిగినా ప్రజలు తమ గ్రామనాయకుడిని కాపాడు కున్నారు. రాచకొండ ఏరియాలో జరిగిన అనేక మిలటరీ దాడుల్లో కా॥జనార్ధన్ చాలా చురుకుగా పాల్గొన్నాడు. రైతాంగంతో కలిసిపోవడంలో వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించడంలో కా॥లింగన్న మంచి నేర్పరి. ఏరియా ఉద్యమాన్ని ముందుకు నడిపించటంలో తనవంతు కృషిని అందించాడు. నిరంతరం రాజకీయ అధ్యయనానికి తపనపడే కా॥లింగారెడ్డి ఆశయాల సాధనకు పూనుకుంటూ, మునుముందుకే సాగిపోదాం.

నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం కొప్పోలి గ్రామ పంచాయితీ పరిధిలోని లక్ష్మీదేవి గూడెంకు కనగల్ రైతాంగ గెరిల్లాదళం ఆగస్టు 27న రాత్రి రెండుగంటలకు చేరుకుంది. గ్రామ భూస్వాములకు పేదరైతులకు మధ్య ఉన్న సమస్యను పరిష్కరించాలని అనుకుని అవసరం అయితే, దేహశుద్ధి చేయాలని నిర్ణయించుకున్నారు. అదే సాయంత్రం పనిమీద బయటకు వచ్చిన కామ్రేడ్స్ లేటుగా రావటంతో మీటింగ్ పోస్ట్‌పోన్ చేసుకుని ఆగస్టు 29 రాత్రికి మీటింగ్ పెట్టాలని అనుకుని, 28 రాత్రి 12-1గంటలకు వేరే గ్రామంలో పనివుండటంతో దళంలోని ముగ్గురు సభ్యులకు తుపాకులిచ్చి పంపించి తిరిగీ అదే రోజు కలవాలని కాంటాక్ట్ పెట్టుకున్నారు. దళం 28 రాత్రే మీటింగ్ పెడుతుందన్న సమాచారాన్ని ఒక ద్రోహి అందివ్వడంతో 28 రాత్రి 8-9 గంటలకే పోలీసులు గ్రామంచుట్టూ కాపలాకాశారు. మీటింగ్ పెట్టకపోయేసరికి పోలీసులు గ్రామంలో సోదా చేయడం మొదలుపెట్టడంతో విషయం తెలుసుకున్న దళం వెంటనే పక్కకు తప్పుకోగా, రాత్రి 3 గం॥లకు దళాన్ని కలవడానికి వస్తున్న దళసభ్యులను గ్రామం చివర్లో మాటుగాసి కాల్పులు జరపగా ఒకరు చనిపోగా, మిగతా కామ్రేడ్స్ తప్పించుకున్నారు. చనిపోయిన కామ్రేడ్ పేరు వెంకన్న (నాగన్న). కా॥ వెంకన్న నిడ్మనూర్ గ్రామం, ఉల్కూర్ గ్రామంలో మధ్యతరగతి కుటుంబంలో చిన్నకొడుకు. కా॥ నాగన్న 10వ తరగతివరకు చదువుకున్నాడు. చదువు ఆపిన తరువాత తన అన్నలు నడుపుతున్న మెడికల్ షాప్‌లో పనిచేస్తూ, తన స్వంత గ్రామంలో సంఘనాయకత్వంలో కరడుగట్టిన భూస్వామి మేరెడ్డి వెంకట నరసింహారెడ్డికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాన్ని చూసి, అట్లాగే భూస్వాముల నిలయమైన నిడ్మనూర్ మండలంలో జరుగుతున్న భూఆక్రమణ పోరాటాలను జూసి ఉత్తేజితుడై తన మకాంను తన సొంత గ్రామానికి మార్చాడు. ఆనాటినుండే సంఘ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అందరి ఆదరాభిమానాలను చూరగొన్నాడు. పార్టీ ఇచ్చిన పనులను ప్రజలలో అమలుపరిడంలో భాగంగా అనేకమార్లు పోలీసుల బారినుండి తప్పించుకుంటూ, కుటుంబం నుండి ఒత్తిడి వచ్చినా, తనకోసం పోలీసులువేటకుక్కల్లాగా తిరిగినా మొక్కవోని ధైర్యంగా సంఘాన్ని నడిపేవాడు. ఈ కామ్రేడ్ అమరత్వం గ్రామ ఉద్యమానికి ఎంతోనష్టం. కా॥ నాగన్న ఆశయసిద్ధికోసం తుదకంటా పోరాడుతామని శపథం చేస్తూ జోహార్లర్పిద్దాం.